LGTV
# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,151 | పేజీలు -12 | సోమవారం - 30 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


# కేసీఆర్, హరీశ్ లను సీబీఐ ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదు?

## కేంద్రాన్ని నిలదీసిన రేవంత్ రెడ్డి

- ★ సభలో సభ నుంచి పారిపోవడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారింది
- ★ కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులకు శిక్ష పడేలా చూసిన తర్వాత బీజేపీ నేతలు సలహాలు ఇస్తే బాగుంటుంది
- ★ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభా సంఘం (హౌస్ కమిటీ) వేయాలని బీఆర్ఎస్ డిమాండ్
- ★ "కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంగా మారిందని మేం మాత్రమే కాదు



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా.. 2లో




# రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన

- సామాన్యులపై భారం మోపవద్దనే ఉద్దేశంతో కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించింది
- రాష్ట్రాలు కూడా తమ పరిధిలోని వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలి
- విదేశాల నుంచి ఇంధన సరఫరా సకాలంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదు
- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



# అమరావతి బిల్లుపై కేంద్రం ముందడుగు..

●అమిత్ షాతో వెంకయ్య కీలక చర్చ

- ● ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతి బిల్లుకు మోక్షం కలిగించేలా ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణ చేయాలి
- ●రాజధాని విషయంలో భవిష్యత్తులో ఎలాంటి సందిగ్ధతకు తావులేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి
- ●అమరావతికి చట్టపరమైన రక్షణ కల్పించడం ద్వారానే ఇది సాధ్యమవుతుంది

## అమెరికాతో చర్చలకు సిద్ధం..
# కానీ 5 షరతులు పెట్టిన ఇరాన్




అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు

అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటన

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు..
# కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

- ●వేలాది మంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిది
- ●ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి
- ●ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనం



ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మిగతా.. 2లో

## రికార్డులు సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా టీడీపీతోనే సాధ్యం




- జెండా మోసే కార్యకర్తలే పార్టీకి నిజమైన అధినేతలు
- వారిని కాపాడుకోవడమే తన ప్రథమ కర్తవ్యం
- "ఎన్టీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలు, పాలనా సంస్కరణల గురించి చెప్పాలంటే రోజంతా పడుతుంది
- చంద్రబాబు గారికి 75 ఏళ్లు వచ్చినా, ఆయన పనితీరు 25 ఏళ్ల యువకుడి వేగంతో (స్పీడ్ 25) ఉంటుంది"

## కూటమి స్ఫూర్తిని మరింత
# బలోపేతం చేద్దాం

- టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు
- రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమం
- నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో బలంగా నిలబడటం వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉంది
- పార్టీ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో క్లిష్ట పరిస్థితులను, ఒడిదుడుకులను చంద్రబాబు తన అపారమైన రాజకీయ అనుభవంతో అధిగమించారు



ఆయన నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపింది

అమరావతి: తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మిగతా.. 2లో

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి నిన్న భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ అధికంగా ఉంది. శనివారం (మార్చి 28) ఒక్కరోజే 82,040 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.18 కోట్లుగా నమోదైంది. అలాగే, 31,606 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 26 కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతుందని అంచనా.



## రష్యా కీలక ఓడరేవుపై ఉక్రెయిన్ పంజా..
# నిలిచిన ఇంధన ఎగుమతులు




- ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది
- బాల్టిక్ సముద్ర తీరంలో ఉన్న ఈ పోర్టులోని గ్యాస్ టెర్మినల్‌పై జరిగిన దాడితో భారీగా మంటలు




## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

- ● రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చ
- ●పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు
- ●రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించింది
- ●ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశాం

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని

## ఏ ఎన్నికలు జరిగినా విజయం తెదేపాదే కావాలి

- ★ తెదేపా కోసం ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు
- ★ సామాన్యులను చట్టసభలకు పంపిన పార్టీ
- ★ విజయాలే కాదు.. సంక్షోభాలు, సవాళ్లనూ తెదేపా చూసింది
- ★ ఎన్ని కుట్రలు చేసినా పార్టీని ఎవరూ ఏమీ చేయలేకపోయారు
- ★ "సమర్థంగా పనిచేసే కార్యకర్తలకే పార్టీలో గుర్తింపు ఉంటుంది



అమరావతి: తెదేపా కోసం ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ఆస్తులు పోగొట్టుకున్నారని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. విజయాలే కాదు.. సంక్షోభాలు, సవాళ్లనూ తెదేపా చూసిందని చెప్పారు. ఎన్ని కుట్రలు చేసినా పార్టీని ఎవరూ ఏమీ మిగతా.. 2లో

# రెండు చోట్ల నుంచి బరిలోకి దిగుతున్న విజయ్

## తన కారు డ్రైవర్ కుమారుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన విజయ్

- నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ సంచలన నిర్ణయం
- ఏప్రిల్ 23న జరగనున్న ఎన్నికల్లో మొత్తం 234 నియోజకవర్గాల్లోనూ ఒంటరిగా పోటీ
- తమిళనాడును డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడం, 29 ఏళ్లలోపు నిరుద్యోగ యువతకు నెలవారీ ఆర్థిక సాయం



తమిళనాడు : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 23న జరగనున్న ఎన్నికల్లో మొత్తం 234 నియోజకవర్గాల్లోనూ మిగతా.. 2లో

## అసెంబ్లీలో గర్జించిన వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే
## పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి(లోకల్ గైడ్ న్యూస్):దొంగే దొంగ అనడం సిగ్గుచేటు అంటూ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు,బి ఆర్ ఎస్ నాయకులు 200 కోట్ల అక్రమ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపణవెంటనే సి బి సి ఐ డి, దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. తప్పైతే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అని సవాల్ చేశారు. కేటీఆర్, హరీష్ రావు రాజీనామాకు సిద్ధమా..? అంటూ ప్రశ్నించారు. హనుమకొండలో పార్క్ భూమి ఆక్రమణపై ఆరోపణలు,గత ప్రభుత్వ అవినీతిపై పూర్తి స్థాయి విచారణ కోరిన ఎమ్మెల్యే, స్పీకర్‌కు నేరుగా రాజీనామా లేఖ పంపిస్తున్నానని ప్రకటన చేశారు.దమ్ముంటే తప్పు కాదని నిరూపించండి అంటూ ప్రతిపక్షాలకు చాలెంజ్ చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 7,624 కేసుల పరిష్కారం

ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లక్ష్యం

నల్లగొండ ఉమ్మడి జిల్లా, మార్చి 29 (లోకల్ గైడ్ ప్రతినిధి):ఈ నెల 28న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో నల్లగొండ ఉమ్మడి జిల్లాలో మొత్తం 7,624 కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయి. పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ విశేష ఫలితాలు సాధ్యమయ్యాయని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.ఈ సందర్భంగా కేసుల వివరాలు ఇలా ఉన్నాయి: డి.డి కేసులు : 4,182ఈ-పెట్టి కేసులు : 2,512 ఐపిసి కేసులు : 886 ఎస్-ఎల్ఎల్ కేసులు : 44జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గుతుందని తెలిపారు.అలాగే, ఈ విధమైన లోక్ అదాలత్‌ల ద్వారా ప్రజలు దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందడంతో పాటు, సమయం మరియు ఖర్చును కూడా ఆదా చేసుకోవచ్చని చెప్పారు. భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు ఇతర శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని జిల్లా ఎస్పీ అభినందించారు.

## పేదలకు నాణ్యమైన వైద్యం అందడం అభినందనీయం.

సర్పంచ్ సంధ్య వెంకన్న.

**చిన్మయి హాస్పిటల్ డాక్టర్ చెవుల శ్వేత ఆధ్వర్యంలో 150 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 29.( లోకల్ గైడ్)కట్టంగూర్ మండలం, ముత్యాలమ్మగూడెం గ్రామంలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత చెవి-ముక్కు-గొంతు వైద్య శిబిరం నిర్వహించారు . నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రముఖ చిన్మయి హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యురాలు డా. చెవుల శ్వేత ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సుంకరబోయిన సంధ్య వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "నగరాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద ప్రజల కోసం డాక్టర్ శ్వేత తమ గ్రామంలో ఈ శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషకరమని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ముక్కు, గొంతు సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు" అని సూచించారు.ఉచిత పరీక్షలు , మందులు: శిబిరానికి వచ్చిన గ్రామస్తులు, విద్యార్థులు పంచాయతీ సిబ్బందికి డాక్టర్ శ్వేత ఆధునిక పరికరాలతో వైద్య పరీక్షలు నిర్వహించారు. బాధితులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే అలర్జీలు, వినికిడి లోపాలు , గొంతు ఇన్ఫెక్షన్ల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ శ్వేత స్వయంగా వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాయప్ప, గ్రామ పెద్దలు మేకల శంకర్, బంటు రాంబాబు, అలెగ్జాండర్, మొర్సు వెంకన్న, కృష్ణయ్య, అంగన్వాడీ టీచర్ కళమ్మ, తరాల పరమేశ్ యాదవ్, గాలి సంధ్యారాణి, నాగార్జున, చైతన్య చిన్మయి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి 44వ ఆల్బవ దినోత్సవ వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మార్చి 29. (లోకల్ గైడ్)తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలను నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ కార్యాలయంలో టిడిపి జెండా ఆవిష్కరణ చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్చేసి, హైదరాబాద్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్టీఆర్కు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎల్.వి. యాదవ్ లు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రజలే దేవుళ్ళు సమూజమే దేవాలయం అనే ఆశయంతోటి తెలుగు ప్రజల ఆత్మగౌరవం కాపాడటం కోసం ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని ఎన్టీఆర్ నుండి చంద్రబాబునాయుడు వరకు కూడా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. పార్టీ ప్రజాస్వామ్య విలువలను కాపాడింది. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. సాగు, తాగు నీరు నల్గొండకు తీసుకువచ్చిన ఎన్టీఆర్తో అన్నారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించి వారికి రాజకీయ అధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్కే దక్కిందన్నారు. అటువంటి తెలుగుదేశం పార్టీని తెలుగుప్రజలు ఎల్లప్పుడు అదరించాలని కోరారు. తెలంగాణలో 2029లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయడానికి సిద్ధమవుతుందన్నారు. తెలంగాణలో తెలుగుదేశం అధికారంలోకి తీసుకురావడానికి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా యువతకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్కుమార్, గుండు వెంకటేశ్వర్లు, తేలు రవి, బక్కతోళ్ల ఇస్తారి, ఎం.కె.ఐ.సిద్ధిక్, గంగాధర్ స్వరాజ్, భూతం వెంకటయ్య, ఆరెళ్ల కొండల్, కూరం లింగయ్య, చిందాల సంపత్, పేర్ల మంజునాథ్, పేర్ల లక్ష్మయ్య, అండెం తిరుపతయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ ఉత్సవ కమిటీ వారు జాలిగం రాకేష్ కు శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం




కుత్బుల్లాపూర్ మార్చి 29 (లోకల్ గైడ్ ప్రతినిధి)శ్రీ మణికంఠ ఉత్సవ కమిటీ జాలిగం రాకేష్ కు శ్రీ హర హర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ వారి నుండి నాకు ఆహ్వానం అందడం ఎంతో ఆనందదాయకంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారుఈ శుభ సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా జరగాలని ఆకాంక్షిస్తూ,తన వంతు సహాయంగా 11,000/- రూపాయలను కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.భగవంతుని ఆశీస్సులతో అందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని కోరుతున్నారు .జాలిగం రాకేష్ఉద్యమకారులు/బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి.కుత్బుల్లాపూర్

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

ఐక్య ఉద్యమాలను బలోపేతం చేద్దాం.ఏప్రిల్ 1న బ్లాక్ డే.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 29. (లోకల్ గైడ్) కేంద్ర ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని దేశవ్యాపిత జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఏప్రిల్ 1న అన్ని గ్రామ, యూనియన్, మండల కేంద్రాల్లో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కనగల్లు మండలం దోరేపల్లిలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీ జనరల్ బాడీ సమావేశం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల వలన కార్మిక వర్గానికి అందుతున్న కొద్దిపాటి ప్రయోజనాలను కూడా దూరం చేయడానికి కార్పొరేట్లకు ప్రయోజనాలు కలిగించేందుకు ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరున సమస్యలను తీసుకొని రావడం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని ఆరోపించారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక వర్గం గత ఐదు సంవత్సరాలుగా అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిందని అన్నారు. కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అన్ని కార్మిక సంఘాలు నిర్వహించగా 30 కోట్ల మంది కార్మికులు సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను మా రాష్ట్రాలలో అమలు చేయమని కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో అసెంబ్లీ లో తీర్మానాలు చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 22న నోటిఫికేషన్ చేసిన ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయాలని చూస్తుందని అన్నారు. ఏప్రిల్ ఒకటి బ్లాక్ డే గా పాటిస్తూ కార్మిక వర్గం అంతా నల్ల రిబెళ్ళతో,నల్ల జండాలతో అన్ని గ్రామ,యూనియన్, మండల కేంద్రాల్లో నిరసన ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు దోరేపల్లి గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్ గా మాధగోని శంకరయ్య, కో కన్వీనర్ గా దాసరి కిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు బైరగోని కాశీం సిఐటియు అనుబంధ సంఘాల గ్రామ నాయకులు వంగూరి రజిత దాసరి హేశ్వరి, చినపాక సతీష్ గాజుల నగేష్ పొదిలి శ్రీరాములు బక్క లింగయ్య, చినపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు




నారాయణపేట మార్చి 29:( లోకల్ గైడ్)ప్రతి నెల చివరి ఆదివారం భారత ప్రజలకు టెలికాస్ట్ ద్వారా తన మనసులోని మాటను తెలుపుతూ దేశం లోని, ప్రపంచంలోని సమకాలంలో జరుగుతున్న అన్ని సమస్యలను తట్టి లేపుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన 132వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు శ్రద్ధగావీక్షించారు.ఎండాకాలంలో వచ్చే పరీక్షల నుండి మొదలుకొని ప్రపంచ క్రికెట్ విజయాలను మొదలుకొని పశ్చిమాసియా దేశంలో ఇరాన్ మరియు ఇజ్రాయిల్ అమెరి కాలో యుద్ధ విషయాలు చాలా స్పష్టమైన రీతిలో భారత దృష్టి కోణంలో దేశ ప్రజలకు వివరించిన తీరు అద్భుతంగా ఉందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,అదనపు న్యాయవాది నందు నామాజీ పేర్కొన్నారు. మన్ కీ బాత్ ను వీక్షించిన వాటిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్,పాటు సీనియర్ నాయకుడు శ్యాంసుందర్ గౌడ్ ,శ్రీనివా(స)రెడ్డి,ఉమాకాంత్ ,మహేష్ ,కుమార్ ,అర్జున్, పల్లా రఘు తదితరులు ఉన్నారు.

## సి ఎం రిలీఫ్ చెక్ పంపిణీ చేసిన నందు నామాజీ



నారాయణపేట మార్చి 29:( లోకల్ గైడ్)అనారోగ్యంతో చికిత్స పొందిన వి ఎచ్ పి నాయకుడు ప్రవీణ్ కడుదాస్ కి ఆదివారం తన కార్యాల యంలో నారాయ ణపేట నియోజక వర్గానికి చెందిన ప్రవీణ్ కు సి ఎం రిలీఫ్ ఫండ్ కింద 22 వేల చెక్కును కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ అందజేశారు.ఈ సంద ర్భంగా నందు నామాజీ మాట్లాడు తూ ప్రతి వ్యక్తి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథ కాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కే.ప్రభాకర్,మహేష్,ఉమాకాంత్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం



నారాయణపేట మార్చి 29( లోకల్ గైడ్):నారాయణపేటచిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1 ఆధ్వర్యంలో ఆదివారం జాజాపూర్ గ్రామంలో వీధులను శుభ్రం చేయడం జరిగింది. వేసవి కాల ప్రత్యేక శిబిరం 5వ రోజు గ్రామంలో లో వాలంటీర్లు శ్రమదానం చేసారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, పచ్చదనం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంట్లో చెత్తను రోడ్డు పై వేయరాదని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో చెత్తను వేయాలని వాలంటీర్లు ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో అంం ప్రోగ్రామ్ అధికారి జి. శ్రీనివాస్, అధ్యాపకులు అశోక్, అనిల్, రాము, వినోద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మండలం లో 24 పరీక్ష కేంద్రాలలో ఉల్లాస్ ప్రోగ్రాంలో పరీక్షలు రాయడం జరిగింది

( లోకల్ గైడ్) కేంద్రప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వం వయోజన విద్యాశాక మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో అమ్మకు అక్షరాబ్యాసం ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. అమ్మకు అక్షరమాల పేరుతో మహిళలను అక్షరాస్యులుగా మార్చేందుకు రాష్ట ప్రభుత్వం సంకల్పించింది ఉల్లాస్ లో బాగంగా జిల్లా లోని స్వయం సయాహక సంఘాలకు చెందిన మహిళా నిర్క్షరాశ్యులకు గుర్తించారు అక్షర వికాసం పుస్తకాల సహాయంతో తెలుగు చదవడం అంకెలు గుర్తించడం సాధన చేయించారు. జిల్లాలో 526 సెంటర్లు 16331 మంది మహిళలకు పరీక్ష నిర్వహించారు అధేవిధంగా ఎల్లారెడ్డి మండలంలో 1645 నిరక్షరాస్యులను గుర్తించడం జరిగింది. మొదటి విడతగా 24 సెంటర్లలో 700 మంది మహిళలకు పరీక్ష నిర్వహించారు. జిల్లా నుండి డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఇూవీ) నూకల శ్రీనివాస్ గారు ాజూఎ రామ్ నారాయణ్ గౌడ్ జజలు,ఋూాలు , మాచాపూర్ గ్రామ సర్పంచి,శ్రీనివాస్ గౌడ్,ఉప్ప సర్పంచ్,గంగమ్మ,ఆయా గ్రామాల సుర్పంచ్ లు , ఉప సుర్పంచ్ లు హాజరయ్యారు

## మోమినాపూర్ ఘటనలో 7 గురికి రిమాండ్
## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మార్చి 29( లోకల్ గైడ్):నారాయణపేట జిల్లా మద్దూరు మండలం మోమిన పుర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో మొత్తం 7 మంది నిందితు లను పోలీసులు రిమాండ్‌కు పంపినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు ఏ 1గాచండేపల్లి స్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పెదిరపాడు గ్రామానికి చెందిన ఇతను తన అధికారాన్ని దుర్వినియోగం చేసి బాలికతో అనుచితంగా ప్రవర్తించినట్లు సీసీ కెమెరా లలో నమోదు కాగా అట్టి సీసీ కెమెరాలు ఏ 2 గుర్నాథ్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యా యుడు, ఏర్పాటుచేసి ఆ వీడియోను ఏ 3 కర్ని చెన్నకేశవులు, ప్రభుత్వ, ఉపాధ్యాయుడు దాచిపెట్టి ఇతర నిందితులు ఏ 4 గుల్ల రవికుమార్, ఏ 5 బి ఆనంద్, ఏ 6 విజయ్ కుమార్, ఏ 7 మేకల రవి, సాక్ష్యాలను దాచిపెట్టడం, వీడియోను అనధికారికంగా పంచుకోవ డం అదే గ్రామంలో డబ్బుల కు రాజీ ప్రయత్నాలు చేయ డం వంటి చర్యలకు పాల్పడి నట్లు తెలిపారు. ఈ కేసు విచారణ డీఎస్పీ నల్లపు లింగయ్య చేపట్టగా అట్టి మైనర్ బాలిక పై ప్రధాన నిందితుడు పాలు మార్లు అత్యాచారానికి పాల్పడినా డని విచారణలో వెల్లడైం దన్నారు, అతనిపై, అతనికి సహకరించిన వ్యక్తులపైపోక్సో, ఐటీ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేసి సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని మొత్తం 7 మందిని రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు.నారాయణపేట జిల్లాలో, విద్యాసంస్థల్లో విద్యార్థులు భద్రత అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నామ ని, ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా అత్యవసర సమయంలో డయల్ 100 కి లేదా 112,1098 కి తెలియ జేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమస్యలను చట్టపరంగాపరిష్కరించకుండా స్వయంగా రాజీ ప్రయ త్నాలు చేయడం లేదా నేరా లను దాచిపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే తీవ్ర మైన నేరాలుగా పరిగణించి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్పీ హెచ్చరించారు.

## ఛత్రపతి శివాజీ,అంబేద్కర్ విగ్రహావిష్కరణ భూమి పూజలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మర్చి 29:టెక్రియాల్ గ్రామం 13 వ వార్డులో జరిగిన ఛత్రపతి శివాజీ మాహారాజ్,బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్,వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామీ, స్థానిక కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు, కౌన్సిలర్లు కళ్ళే సావిత్రి సత్యం,మహేష్,సిద్దిక్,వాజీద్,మాజీద్,భూపతి,మాజీ జెడ్పిటిసి కొత్తపల్లి మల్లన్న,మాజీ కౌన్సిలర్ శంకర్ రావ్, రవి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ శివాజీ ఆశయాలను సాధిస్తూ,అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకెళ్లినప్పుడే వారికీ మనమిచ్చే ఘనమైన నివాళులు అని తెలిపారు.

## 2026-27ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ పురపాలక మండలి ఆమోదం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 29.( లోకల్ గైడ్)నల్గొండ నగర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను పురపాలక మండలి ఆమోదించింది. మొత్తం రూ. 28146.74 లక్షల అంచనా బడ్జెట్‌కు ఆమోదం లభించడం ద్వారా నగరంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం,



తాగునీరు వంటి కీలక రంగాలకు మరింత ఊతం లభించనుంది.2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఆదివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టగా, పురపాలక మండలి దానిని ఆమోదించింది.బడ్జెట్ వివరాల ప్రకారం పన్ను రాబడి ద్వారా రూ. 3024.57 లక్షలు, పన్నేతర రాబడి ద్వారా రూ. 2737.47 లక్షలు, అసైన్డ్ ఆదాయం ద్వారా రూ. 1200.00 లక్షలు, అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరపు మిగులు రూ. 932.27 లక్షలు అంచనా వేశారు.తెలంగాణ పురపాలక సంఘ చట్టం-2019 సెక్షన్ 107, 108 ప్రకారం తప్పనిసరి ఖర్చుల కింద ఉద్యోగుల జీతభత్యాలకు రూ. 2026.50 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ. 575.50 లక్షలు, విద్యుత్ బిల్లులకు రూ. 702 లక్షలు, హరితహారం కార్యక్రమాలకు రూ. 697 లక్షలు కేటాయించారు. మొత్తం తప్పనిసరి వ్యయాలకు రూ. 4001.00 లక్షలు, ఇతర నిర్వహణ ఖర్చులకు రూ. 985.60 లక్షలు కేటాయించారు.అభివృద్ధి కార్యక్రమాల కింద అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాలు, మైనారిటీలు నివసించే ప్రాంతాలు , మురికివాడలలో మౌలిక వసతుల కోసం రూ. 649 లక్షలు కేటాయించారు. పార్కులు, వైకుంఠధామాలు, ప్రజా మరుగుదొడ్లు, మార్కెట్లు, శాస్త్రీయ డంప్‌యార్డులు, వీధి వ్యాపారుల మండలాలు, జిమ్‌లు, ఎఫ్ఎస్టీపీలు, పార్కింగ్ స్థలాల అభివృద్ధికి రూ. 235 లక్షలు కేటాయించారు. వివిధ వార్డుల అభివృద్ధి పనులు మరియు మూలధన వ్యయాలకు రూ. 1845.00 లక్షలు కేటాయించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రాంట్ల రూపంలో రూ. 20301.14 లక్షలు వచ్చే అవకాశముందని అంచనా వేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జననేత 23వ వార్డు కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు

పలు సేవా అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వార్డు కౌన్సిలర్

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్

**అన్నప్రసాద వితరణ ప్రముఖులు,అభిమానులు కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు**



వనపర్తి జిల్లా (లోకల్ గైడ్) మార్చి 29:23వ వార్డు కౌన్సిలర్ పలుస.శ్రీకర్ గౌడ్ 31వ జన్మదినం సందర్భంగా బి.ఆర్.ఎస్ శ్రేణులు,శ్రీకర్ గౌడ్ అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు పెద్ద ఎత్తున పలు అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహించి. కౌన్సిలర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.వనపర్తి పట్టణం 23 వ వార్డులోని ఇలవేలుపు అయిన జమ్ములమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్



అమ్మ వారి మొక్కు ను తీర్చుకున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా వార్డు ప్రజలకు వైద్య శిబిరం పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి వందలాది మందికి షుగర్,బి.పి,కంటి చూపుతో పాటు వివిధ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.చికిత్స పొందిన వార్డు ప్రజలు, పట్టణ ప్రజలు కూడా పాల్గొన్నారు. పట్టణ ప్రజలు అందరూ మాట్లాడుతూకౌన్సిలర్ శ్రీకర్ గౌడ్ ( చింటూ ) సేవాభావం కలిగిన యువ నాయకుడని కౌన్సిలర్ కాకముందు నుంచి కూడా పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆపదలో ఉన్న తోటి వారికీ, చుట్టూ పక్కల వారికీ, కొందరి విద్యార్థులకు కూడా పీజుల విషయం లో ఆయన సహాయం చేశారు. మరెన్నో సేవా కార్యక్రమాలు ఆయన చేశారు.పలువురి మన్ననలు పొందారని వారు భగవంతుణ్ణి ఆశీస్సులతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాక్షించారు.అనంతరం అన్నప్రసాద వితరణ చేసి శ్రీకర్ గౌడ్ చేత బర్త్ డే కేక్ కట్ చేయించి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్,కాగితాల. లక్ష్మీనారాయణ , ఉంగ్లం. తిరుమల్ , మెకానిక్.శ్రీను, కొల్లాపూర్. రాము,జయరాములు,నందిమల్ల.రాములు తదితరులు పాల్గొన్నారు....

## బిజ్వార్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నారాయణపేట మార్చి 29:ఉట్కూర్ మండలంబిజ్వార్ లో పాలమూరు ఎంపీ డి కె అరుణ నిధులతో బిజ్వార్ లో బి సి కాలనీ లో సీసీ రోడ్డు పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు నేడుగం రాఘ వేంద్ర,దోరోళ్ల జయమ్మ,చెన్నా రెడ్డి, గుడిసె రాజు, వెంకటేష్ గౌడ్, ఎల్లప్ప తదితరులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే మొదట గ్రామాలు బాగుండాలి అని మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ గ్రామ జనాభా ప్రకారం కేంద్ర ప్రభుత్వ నిధు లు నేరుగా గ్రామ సర్పంచ్ ఖాతాలో జామ చేస్తున్నారని తెలిపారు. గతంలో కేంద్రం నిధులు గ్రామాలకు మంజూ రై గ్రామాలకు వచ్చే వరకు మొత్తం ఖాళీ అయ్యేవి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో గత పది సంవత్సరాల నుండి కూడా గ్రామ పంచా యితీకి అరకొర నిధుల వలన అభివృద్ధి జరగడం లేదు అని అన్నారు. కేవలం కేంద్రం నుండి వచ్చిన డబ్బు ల ద్వారానే గ్రామాలలో పనులు జరుగుతున్నా యన్నారు. గ్రామాల అభి వృద్ధి జరుగాలంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా సర్పంచు లకు ప్రత్యేక నిధులు కేటా యించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి. రాజప్ప, కృష్ణయ్య, ఆంజనేయులు గౌడ్,పత్తి ఆంజనేయులు,నగేష్ గౌడ్, హెచ్. నర్సింహా, మహేష్ గౌడ్, అశోక్ గౌడ్, నర్సింహా రెడ్డి,వెంకటప్ప,అశోక్,కుర్మప్ప,రామలింగయ్య,తులసిదాస్,ఉప్పు ఆంజనేయులు ,తిరుపతి, శివ, రాజు, జగదీశ్ నారాయణ గౌడ్, రామలింగం గౌడ్, వడెప్ప, ఉప్పు రమేష్, చిన్న నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ భవనానికి శంకుస్థాపన



నారాయణపేట మార్చి 29:( లోకల్ గైడ్) మాగనూరు మండలం వర్క్ రు నూతన గ్రామ పంచాయ తీ కార్యాలయానికి ఆదివా రం మంత్రి శ్రీహరి ఆదేశాలతో గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ,వర్కూర్ ఉపసర్పంచు ఉప్పరి బన్నమ్మ వార్డు సభ్యులు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిప్పయ , పంచాయత్ రాజ్ ఏ ఈ మారుతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగలప్ప, కృష్ణ,రాము, నరసింహ, మహదేవ్, నాయకులు. హుసేలోల.వెంకటేష్.అశోక్ ,తిప్పరెడ్డి, మరియు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాగనూర్ మండలంలో జోరుగా భూమి పూజలు



నారాయణపేట మార్చి 29( లోకల్ గైడ్)మాగనూరు మండలంలో ఆదివారం వివిధ గ్రామాల్లో పంచాయితీ,అంగన్నవాడి,మరుగుదొడ్ల కు ఆయా గ్రామాల సర్పంచులు జోరుగా భూమి పూజలు నిర్వహించారు.మండలంలో 5 అంగన్వాడి,గ్రామ పంచాయతీలకు,మరుగు దొడ్లు అడవి సత్యవర్, వర్కూర ,నేరడ్గం,పర్మన్ దొడ్డి,అంగన్వాడి కేంద్రాలకు కలెక్టర్ నిధుల నుండి మంజూరు అయిన మరుగుదొడ్ల భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మిర్యాలగూడను పార్లమెంటు నియోజకవర్గం గా ప్రకటించాలి..

బీసీ జేఏసీ నాయకులు డిమాండ్.




మిర్యాలగూడ మార్చి 29 (లోకల్ గైడ్ తెలంగాణ )బీసీ జేఏసీ జ్యోతిరావు పూలే భవనంలో మిర్యాలగూడెం బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు ఆధ్వర్యంలో జరిగిన సన్నాక సమావేశం ముఖ్య ఉద్దేశం భారత ప్రభుత్వం డిలిమిటేషన్ ఆధారంగా పార్లమెంట్ యోజకవర్గాలను అసెంబ్లీ నియోజకవర్గాలను పెంచుటకు ప్రతిపాదన చేయుచున్నది కావున గతంలోనే మిర్యాలగూడెం పార్లమెంట్ నియోజకవర్గంగా ఉన్నది కావున తిరిగి పార్లమెంటు నియోజకవర్గం గా ప్రకటించాలని మిర్యాలగూడ బీసీ సంఘం నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తున్నాం పార్లమెంటు నియోజకవర్గం గా మిర్యాలగూడ ను ప్రకటించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ నాయకులు బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం ఇట్టి కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు చేగొండి మురళి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి రవీందర్ గౌడ్, మిర్యాలగూడ పట్టణ పద్మశాలి వ్యవస్థాపక అధ్యక్షులు పున్న రాములు, కెపి రాజుపాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టుల హక్కుల కోసం గర్జించిన మీడియా వేదిక

ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వం..మీడియా రంగం"పైబ తీవ్ర చర్చ

ప్రజాస్వామ్య రక్షణకు మీడియా స్వేచ్ఛ అవసరం..మామిడి సోమయ్య




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వం–మీడియా రంగం అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం జర్నలిస్టుల సమస్యలపై గంభీర చర్చలకు వేదికగా నిలిచింది. ఈ సమావేశానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు నిజం రాస్తే కేసులు, బెదిరింపులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఆందోళనకరమని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛపై పెరుగుతున్న పరిమితులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర మని హెచ్చరించారు. సమావేశంలో జర్నలిస్టులపై అక్రమ కేసులు, ఫీల్డ్ రిపోర్టర్లపై దాడులు, తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, హెల్త్ కార్డులు బీమా అమలులో లోపాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత, బీమా, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని, రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ.. జర్నలిజం బతకాలంటే జర్నలిస్టు బతకాలి అని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా ఫేక్ న్యూస్ పెరుగుతున్న నేపథ్యంలో నిజమైన జర్నలిజాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చివరగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, నిరసనలు చేపట్టాలని, అవసరమైతే పెద్ద స్థాయి ఉద్యమానికి సిద్ధమవ్వాలని నిర్ణయించారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు ఏకమై పోరాటం కొనసాగించా లని పిలుపునిచ్చారు.

## కుల గణనలో బీసీలను కూడా లెక్కించాలి. బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు.

కనకాల శ్యామ్ కురుమ



మిర్యాలగూడ మార్చి 29 (లోకల్ గైడ్ తెలంగాణ )కొన్ని దశాబ్దాలుగా బీసీ సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా,కేంద్ర ప్రభుత్వం ఈసారీ జరిగే జాతీయ జనగణలో సమగ్ర కులగణన చేపడుతామని నిర్ణయించడం అభినందనీయమని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ అన్నారు.మిర్యాలగూడ పట్టణంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండు దఫాలుగా జరుపుతున్న జనగణనలో మొదటి దపా జరిగే కుటుంబాల లెక్కింపులో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలను లెక్కిస్తు,బీసీ కుటుంబాలను మాత్రం ఎందుకు లెక్కించడం లేదని శ్యామ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బీసీ కుటుంబాలను కూడా లెక్కిస్తేనే భవిష్యత్తులో బీసీ సమగ్ర కులగణన డేటా సంపూర్ణంగా మొదటిసారిగా అధికారికంగా అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. కుక్కలను బర్రెలను మిగతా జంతువులను లెక్కిస్తున్న ప్రభుత్వం బీసీలను ఎందుకు లెక్కించడం లేదన్నారు.ఏప్రిల్ ఒకటి, 2026 రోజున ప్రారంభమయ్యే కుటుంబాల లెక్కింపు కోసం జరిగే 33 కాలంలో తోపాటు 34వ కాలంగా ఓబీసీ కుటుంబాలను కూడా చేర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ::బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్,బీసీ యువజన పట్టణ అధ్యక్షులు దోనేటి శేఖర్, బీసీ యువజన నాయకులు మందుల విజయ్, కుమార్ కురుమ ఆదే యాదగిరి,కురుమ నల్ల రమేష్, నల్ల సాయి ,గణం శివ, కుందే మహేష్ బర్ల సురేష్,కుందే సందీప్,కుందే శివకుమార్, నరేష్ మహేష్ అశోక్, కృష్ణ,శ్రీకాంత్,సాయి సంతోష్, నర్రి నరేష్,గణం సతీష్,గనం సాయి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలులో రోజుకో విధానం పాటిస్తున్న మిల్లర్లు.



మిర్యాలగూడ మార్చి 29 (లోకల్ గైడ్ తెలంగాణ ) ఆరు కాలలు శ్రమించి పండించిన రైతుల వరి పంట కొనుగోలులో మిల్లర్లు రోజుకో విధానం పాటించడం వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరే పల్లి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నాడు రైతు సంఘం నాయకులు పట్టణంలోని అనేక రైస్ మిల్లు కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత 20 రోజులుగా వరి ధాన్యాన్ని మిల్లర్లు 2730 రూపాయలకు పైగా కొనుగోలు చేశారని . ఉన్నటువంటి గా ఒకేసారిగా 100 నుండి 150 రూపాయలు వరకు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఇది రైతాంగానికి తీవ్ర నష్టపరిచేదని అన్నారు. సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు కింద వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని మిల్లులకు వరి ధాన్యం అధికంగా రావడంతో ధర తగ్గించారని వారు అన్నారు. దీనికి తోడుగా పచ్చ గింజలు తాలు కనబడగానే తాము ధాన్యం కొనుగోలు చేయమని పే చి చెప్పడం వల్ల రైతులు నిరాశ పడుతున్నారని వారన్నారు. ఈ పర్యాయం విత్తనాలు దగ్గర నుండి పొలాలు కోసే వరకు అనేక ఇబ్బందులు రైతుల ఎదుర్కొన్నారని ముఖ్యంగా యూరియా యాప్ ను పెట్టడం వల్ల యూరియా అంధక దిగుబడి తగ్గిందని వారు తెలిపారు. ఈ విషయాలన్నిటిని మిల్లర్లు అర్థం చేసుకొని రైతాంగానికి సహకరించాలని కోరారు.. ధాన్యం క్వింటాకు 3000 రూపాయలు చొప్పున కొనుగోలు చేసిన రైతుకు గిట్టుబాటు ధర రావటం లేదన్నారు. ఇది ఇలా ఉండగా కౌలు రైతుల పరిస్థితి మరింత ఘోరంగా ఉందని, ధాన్యం కొనుగోలు విషయంపై ప్రభుత్వం నిఘా పెంచాలని వారు కోరారు. లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రైతాంగం సైతం అమ్మకాలపై తొందరపడకుండా వరి గింజలు ఎండేంతవరకు ఓపిక పట్టాలని వారు కోరారు. ఆయనతో పాటు రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కౌన్సిలర్లుగా గెలిచిన హిందూ ఫ్రెండ్స్ సభ్యులకు ఘన సన్మానం




నారాయణపేట మార్చి 29( లోకల్ గైడ్): హిందూ ఫ్రెండ్స్ చారిటబుల్ గ్రూప్ లో ఉన్న ముగ్గురు సభ్యులు మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా ఎన్నిక కావడంతో ఆసంఘం సభ్యు లు ఆదివారం ఘనంగా సన్మానించారు.నారాయణపేట పట్టణంలోని వివిధ పాఠ శాల లో 1990–91పదోత రగతి బ్యాచ్ లో చదువు కున్న మిత్రులు ఏర్పరచిన హిందూ ఫ్రెండ్స్ చారిటేబుల్ ఆధ్వర్యంలో సభ్యులుగా ఉండి ప్రజాప్రతినిధులు గా ఎన్నికైన తోటి మిత్రులు ఒక టవ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ రెడ్డి,పదిహేనవ వార్డు కౌన్సిలర్ బండి రాజే శ్వరి శివరాం రెడ్డి,17వ వార్డు కౌన్సిలర్ కల్పన రఘు రామ య్య గౌడ్,21 వ వార్డు కౌన్సి లర్ కమాలపూర్ ప్రభాకర్ లను సన్మానించారు.ఈ కార్యక్రమం హిందూ ఫ్రెండ్స్ చారిటేబుల్ అధ్యక్షుడు ధనంగేరి లక్ష్మికాంత్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మాట్లాడు తూ మాకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొని ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటిని తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని అన్నారు.అందరూ కలిసికట్టుగా పార్టీలకతీ తంగా పనిచేసి పట్టణ అభి వృద్ధి కి కృషి చేస్తామని తెలి పారు.ఈ కార్యక్రమంలో హిందూ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు అమ్మపల్లి చెన్న రెడ్డి, పవడి కృష్ణ,సుతారి రాంరెడ్డి,నందు పటేల్, పోలేపల్లి వినోద్ కుమార్, సుధాకర్,బండి శివరాం రెడ్డి రాజేష్,వెంకటేష్,నాగర్జున రెడ్డి, డాక్టర్.తిరుపతి,సతీష్ గౌడ్,మల్లికార్జున ,చింత రఘు నాగమల్లేశ్,కొండ్లోల శ్రీనివాస్,మన్నే జయ ప్రకాష్,సత్య నారాయణ, ప్రకాష్ గౌడ్,నారాయణ గౌడ్,శివ కుమార్ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఖమ్మం మరియు వాసవి క్లబ్ గాంధీ చౌక్ వారి ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం విజయవంతం




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : గాంధీ చౌక్ చాంబర్ ఆఫ్ కామర్స్ వర్తక సంఘం భవనం నందు ఆదివారం వాసవి క్లబ్ ఖమ్మం మరియు వాసవి క్లబ్ గాంధీ చౌక్ వారి ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇమ్మీడియేట్ పాస్ట్ గవర్నర్ వి ఎన్ గోల్డెన్ స్టార్ కేసీజీఫ్ కొత్త వెంకటేశ్వర్ రావు ( ఇంటర్నేషనల్ డైరెక్టర్ ) , 36వ డివిజన్ కార్పొరేటర్ & జోన్ చైర్మెన్ వి ఎన్ పసుమర్తి రామ్మోహన్ రావు , గాంధీచౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిర్ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వర్లు గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చి నరు . ఈ కార్యక్రమానికి శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ నుండి కన్సల్టెంట్ రోబోటిక్ మోకీలు మార్పిడి , ఆర్థ్రోస్కోపీ మరియు ట్రామా నిపుణులు డా. రాకేష్ కొమురవెల్లి , డా. భరత్ రెడ్డి కట్ట , డా. అన్వేష్ గౌడ్ సి హెచ్ పాల్గొని ఉచితంగా 3000/- వేల రూపాయలు విలువగల బి.ఎం.డి. పరిక్ష లు మరియు మందులతో పాటు మోకాలి నొప్పి , తుంటి నొప్పి ఇతర ఎముకల , కీళ్ళ సమస్యలు ఉన్నవారికి ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ అందించారు . సుమారు 500 పై చిలుకు పాల్గొన్నారు . ప్రతి ఒక్కరికి బ్రెడ్ ప్యాకెట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నుండి పసుమర్తి శ్రీనివాస రావు ప్రెసిడెంట్ వీసీ ఖమ్మం , వెచ్చ కృష్ణ మోహన్ సెక్రటరీ వీసీ ఖమ్మం , బూర్గుల యస్వంత్ రాజీవ్ ట్రేసరర్ వీసీ ఖమ్మం , వాసవి క్లబ్ గాంధీ చౌక్ నుండి బోనగిరి సురేఖ ప్రెసిడెంట్ వీసీ గాంధీ చౌక్ , వేముల లత సెక్రటరీ వీసీ గాంధీ చౌక్ , ధన్నారపు లక్ష్మి భవాని ట్రేసరర్ వీసీ గాంధీ చౌక్ , వెచ్చ వీణ , అర్వపల్లి నిరంజన్ , కురువెళ్ళ జగన్ , గుంటుపల్లి దివాకర్ గుప్తా , వెచ్చ హరిబాబు. దాస శ్రీనివాసరావు , బుర్ల పుల్లారావు , ఆకుల సతీష్ , కాజా వెంకటేశ్వర్లు కాకరపర్తి సూర్యం. గన్నారపు నాగేశ్వరరావు., కొంకి మల్ల మృత్యుంజయరావు , విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## ముత్యాలమ్మ గుడికి 'స్థల' దానం

## - 60 గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన తుళ్లూరి దంపతులు

- విరాళం విలువ రూ. 6 లక్షలు.. దాతలకు ఘన సన్మానం



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : ఖమ్మం నగరం ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలోని ముత్యాలమ్మ దేవాలయ విస్తరణకు అదే డివిజన్ లో నివాసం ఉంటున్న తుళ్లూరి మాధవరావు – కోటేశ్వరి దంపతులు విరాళం అందించారు. ఆలయ అభివృద్ధి కోసం తమవంతుగా సుమారు రూ. 6 లక్షలు విలువ చేసే 60 గజాల తమ స్థలాన్ని ఆలయానికి విరాళంగా ఇస్తున్నట్లు స్థల పత్రాలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందచేసి తమ ఉదారతను చాటుకున్నారు.తుళ్ళూరి దంపతులకు అభినందన ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగటి ఉపేందర్ మాట్లాడుతూ.. ఆలయ విస్తరణకు తమ వంతు సహాయంగా స్థలాన్ని దానం చేసిన మాధవరావు దంపతులను అభినందించారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిని ప్రసాద్, ఆళ్ల రమేష్, గద్దల చిన్నప్ప, తుళ్లూరి కృష్ణయ్య, నాగటి శ్రీనివాసరావు, శీలం వీరబాబు, గిరిశాల రామారావు, పందుల తిరుపతిరావు, భూక్యా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సాకారం...

## యరమలరామచంద్రారెడ్డి,బోడెపూడి రాజా,అడపా అనిల్



ఖమ్మం తల్లాడ మార్చి 29:లోకల్ గైడ్ : తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ యరమల రామచంద్ర రెడ్డి. ఖమ్మం జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ బోడెంపూడి



రాజా, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ చౌదరి వారు హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వారాల అజయ్– లత దంపతులు తమ సొంత ఇంటిలోకి అడుగుపెట్టడంతో వారికి నూతన వస్త్రాలు బహూకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని, రానున్న రోజుల్లో మరింత మంది పేద కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా కాళోజీ, ఉప సర్పంచ్ నరసింహారావు,తోట శ్రీకాంత్, కోడూరు వీరబాబు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు,బందుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపల్ బిజెపి

## ఫ్లోర్ లీడర్ గా రాజశేఖర్ రెడ్డినిర్ణయించిన పార్టీ



నారాయణపేట మార్చి లోకల్ గైడ్ :: మక్తల్ మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ గా ఒకటవ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డిని ఆదివారం జరిగినా కౌన్సిలర్ల సమావేశంలో రాష్ట్ర నాయకులు కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు.ఈ సందర్భంగా మక్తల్ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ గా 1వ వార్డు నుండి గెలుపొందిన బి.రాజశేఖర్ రెడ్డిని ఎన్నుకున్నారు. అదేవిధంగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా 4వ వార్డు నుండి గెలుపొందిన పీకే. నరసింహను ఎన్నుకున్నారు. వీరిని 2వ వార్డు నుండి గెలుపొందిన టప్పు కృష్ణ ప్రతిపాదించారు .సోమవారం జరగనున్న మున్సిపల్ బడ్జెట్ సమావేశం, కోఆప్షన్ సభ్యుల ఎన్నిక సందర్భంగా బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎంపిక చేపట్టనున్నారని తెలిపారు. పాలకవర్గం చర్చ సందర్భంగా పాలకవర్గం మంచి పనులు ప్రతిపాదించి న సందర్భంలో అభినందించ డం ప్రజావ్యతిరేక విధానా లను ప్రశ్నించడం చేయాలని సూచించారు.పాలకవర్గం అనుసరించే అంశాలపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం బిజెపి సభ్యులు పాటుపడాలని ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు కొండయ్య సూచించారు .బిజెపి ఫ్లోర్ లీడర్ గా ఎంపికైన బి.రాజశేఖర్ రెడ్డి,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎంపికైన పీకే నరసింహ లను అదేవిధంగా 2వ వార్డు కౌన్సిలర్ టప్పు కృష్ణ లను ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు కొండయ్య పార్టీ కండువాలతో సన్మానించి అభినందించారు .ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపల్ లో పనిచేసి ప్రజల మన్ననులు పొంది పార్టీ అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు.

## మార్చి31న జరిగే రైతు సదస్సును జయప్రదం చేయండి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి29(లోకల్ గైడ్ న్యూస్): ఆదివారం రోజు గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశం బెంబిరి రామారావు అధ్యక్షతన జరిగింది అన్నారు. మంగళవారం రోజున వరంగల్ రైతు భవనంలో రాష్ట్ర సదస్సు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పూర్తిస్థాయిలో పంటను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. ఈరోజు వరకు రాష్ట్రంలో అక్కడక్కడ మాత్రమే ప్రభుత్వం మొక్కజొన్నలు కొనుగోలు సెంటర్లను ప్రారంభం చేస్తున్నామని బాహాటంగా ప్రచారం చేస్తూ ఉన్నారు కానీ పూర్తిస్థాయిలో సెంటర్లను ప్రారంభించకుండా జాప్యం చేస్తున్నారు కొందరు రైతులు ఇప్పటికే ప్రైవేటు వ్యాపారస్తులకు పంటను తెగనమ్ముకోవడం జరుగుతుందని అన్నారు. దీనివల్ల క్వింటాళ్ల ఒకింటికి 400 నుంచి 500 రూపాయలు రైతులు ఇప్పటికే ఎకరానికి సుమారుగా20వేల రూపాయల నష్టపోవడం జరుగుతుంది అన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ చూపెట్టి కొనుగోలు సెంటర్లను పెంచాలి ఎలాంటి షరతులు లేకుండా మొక్కజొన్నలను కొనుగోలు చేస్తూ రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని తెలిపారు.రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ ఈనెల 31న జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సదస్సు వరంగల్ నగరం అబ్బని కుంట రైతు భవనంలో నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రిటైర్ జడ్జి చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ,మేధావులు హాజరవుతున్నారు. కావున రైతంగం పెద్ద ఎత్తున ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రైతాంగాన్ని కోరడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం కమిటీ తరఫున ఈ సదస్సుకు రైతులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శ ఓదెల రాజయ్య రైతాంగాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మోకిడే పీరయ్య, గ్రామ రైతులు యాదగిరి ,నర్సింగరావు, ఎండి బషీర్, రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దేముల్లో గ్రామ సభ.
## - పంచాయతీ కార్యదర్శి లాలప్ప.



లోకల్ గైడ్/తాండూర్:నేడు పెద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో, గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు గ్రామ సభ నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి లాలప్ప ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ సభలో గ్రామానికి సంబంధించిన అభివృద్ధి, సమస్యలు, సంక్షేమ పథకాలు వంటి అంశాలపై చర్చిస్తామని అన్నారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పెన్షన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఒకవేళ ఎవరైతే అర్హత ఉండి పెన్షన్లు, రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందని వాళ్ళు ఉంటే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్య, ఆరోగ్యం, ఉపాధి హామీ, భూ సమస్యలు, పంట నష్టం, తదితర సమస్యల పైన ఫిర్యాదులు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామసభ పూర్తయిన తర్వాత తై బజార్, వాటర్ ఫిల్టర్, 9 సెటర్లను ఒక సంవత్సర కాలం పాటు అద్దెకు వేలం వేయనున్నట్లు వివరించారు. వేలంలో పాల్గొనే వారు ఉదయం 8:30 నుంచి 10 గంటల వరకు ఒక్కో వేలానికి రూ. 17వేలు డిపాజిట్ చేసి రసీదు పొందాలన్నారు. ఒకవేళ డిపాజిట్ చేయని పక్షంలో వేలంలో పాల్గొనే అవకాశం ఉండదని సూచించారు. కావున గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో గ్రామసభ మరియు వేలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రజత పతకాన్ని కైవసం చేసుకున్న ప్రబీను జోడీ ప్రీ-క్వార్టర్స్‌లో ఓటమి పాలైన

వేణు, జ్ఞాన ప్రసాద్ రెడ్డి



కుత్బుల్లాపూర్ మార్చి 29 (లోకల్ గైడ్ ప్రతినిధి)యోనెక్స్ సన్‌రైజ్ 48వ ఇండియన్ మాస్టర్స్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లో పురుషుల డబుల్స్ విభాగంలో వేణు ముప్పాళ, జ్ఞాన ప్రసాద్ రెడ్డి జోడీ పోరాటం ప్రీ-క్వార్టర్ ఫైనల్స్‌తో ముగిసింది. హోరాహోరీగా సాగిన పురుషుల డబుల్స్ మెయిన్ డ్రాలో భాగంగా జరిగిన ప్రీ-క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వేణు ముప్పాళ -్ఞన ప్రసాద్ రెడ్డి తెలంగాణకే చెందిన టాప్ సీడెడ్ జోడీతో తలపడ్డారు. మ్యాచ్ పొడవునా గట్టి పోటీని ఇచ్చినప్పటికీ, చివరకు ఓటమిపాలై టోర్నీ నుండి నిష్క్రమించారు. మహిళల డబుల్స్ విభాగంలో తెలంగాణ స్టార్ ప్లేయర్ ప్రబీను అద్భుత ప్రదర్శన కనబరిచారు. మహారాష్ట్రకు చెందిన నూపుర్ బార్వేతో జతకట్టిన ఆమె, వరుస విజయాలతో ఫైనల్స్‌కు చేరుకున్నారు.రజత పతకంతో సరిపెట్టుకున్న జోడీఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో ప్రబీను – నూపుర్ జోడీ ఉత్తరాఖండ్‌కు చెందిన అగాస్కర్, స్వాతి శర్మ చేతిలో పరాజయం పాలయ్యారు. రన్నరప్‌గా నిలిచిన ఈ జోడీ రజత పతకాన్ని కైవసం చేసుకుంది.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్సీ నవీన్

కేశంపేట మండలానికి మంజూరైన చెక్కులను కొత్తపేటలో లబ్ధిదారులకు అందజేత



( లోకల్ గైడ్ షాద్ నగర్) ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కేశంపేట మండలం కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో లబ్ధిదారులకు స్థానిక నాయకులు చేతుల మీదుగా అందింపజేశారు.కేశంపేట్ మండలం లోని అల్వాల్ గ్రామానికి చెందిన ఆలూరి సరళమ్మ,సుందరాపురం గ్రామానికి చెందిన యారం సంపూర్ణమ్మ,యారంసౌజన్య,తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన కొవ్వూరు అరుణ,ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మండ బాలు,కొమ్ముగారి కవిత,బైర్కాన్ పల్లి గ్రామానికి చెందిన జి.నరసింహ,కొత్తపేట గ్రామానికి చెందిన రొయ్యల శ్రీను,లేమామిడి గ్రామానికి చెందిన ఎం.అలివేలమ్మ లకు మంజూరైన చెక్కులను స్థానిక నాయకుల చేతులమీదుగా అందింప చేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమం లో పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,ఇప్పలపల్లి సర్పంచ్ జంగయ్య,లేమామామిడి సర్పంచ్ సులోచన శ్రీనివాస్,మాజీ సర్పంచులు,కంలేకర్ నవీన్ కుమార్,తాండ్రా విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు,బాల్ రాజ్ గౌడ్,శ్రీశైలం,ఆంజనేయులు,ఉపసర్పంచ్ ప్రమోద్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి,మాజీ యంపిటిసి యాదయ్య,నర్సిమ,నాయకులు జగన్ రెడ్డి,జగత్ రెడ్డి,యాదయ్య,మురళి, సజీద్,వార్డు మెంబర్స్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దళితులపై దాడులు అరికట్టాలి
# నిందితులను శిక్షించాలి
# దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్



నారాయణపేట మార్చి 29లోకల్ గైడ్ :: నారాయణపేట జిల్లాలో దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నా యనీ ఈ దాడులపై అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని కనపరుస్తూ సరైన చర్యలు తీసుకోకపోవడం ద్వారా జిల్లాలోని దళితులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈనెల 25వ తేదీన నారా యణపేట పట్టణంలో మోతే ఎర్ర కాశప్ప బుడగ జంగం పై కన్నా శివకుమార్ అతని అల్లుడు రవికుమార్లు కర్ర లతో దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేశారన్నారు. తీవ్ర రక్తస్రావమైన కాశప్పను ఆసుపత్రుల్లో చేర్పించారు. చావు బ్రతుకుల మధ్య ఉన్న కాశప్ప ఈరోజు వరకు కూడా ఐసియులో చికిత్స పొందుతున్నాడనీ అన్నారు . ఈ విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు నిందితులెవరిని ఇప్పటి వరకు అరెస్టు చేసి రిమాండ్ కు పంపలేదన్నారు.అలాగే అమ్మిరెడ్డి పల్లెలో ఈనెల 27వ తేదీన రాముల వారి కళ్యాణం సందర్భంగా దళిత దంపతులు గ్రామ సర్పంచ్ లక్ష్మీ ఆంజనేయులు ను కళ్యాణం నిర్వహణలో ఉండకూడదని, పూజలో కూర్చున్న సర్పంచ్ దంప తులను లేపి పంపి అవమా నపరిచిన కమర్షియల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వెంకట్రామరెడ్డి పై అతని అనుచరులపై కేసు నమోదు అయ్యిందనీ ఇంతవరకు అరెస్ట్ చేయలేదన్నారు. దానితో సర్పంచ్ దంపతులు తీవ్ర భయాందోళనల కు గురవుతున్నారన్నారు.కాగా కృష్ణ మండలం చేగుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ లింగప్ప పై గ్రామ సర్పంచ్ కుమారుడైన సంజీవరెడ్డి గౌడ, బసవరా జప్ప గౌడ లు దాడి చేసి తల పగలగొట్టి నారనీ లింగప్ప ప్రాణ భయంతో ధావకానకు పోలీస్ స్టేషన్కు కారు తీసుకుని వెళ్తుంటే కారును అడ్డగించి రాళ్లతో కారు అద్దాలు ధ్వంసం చేసి మోటార్ సైకిల్ పై పోలీస్ స్టేషన్ వరకు తరిమి తరిమి రాళ్లతో కొట్టడం జరిగింద న్నారు. తలపగిన లింగప్ప, రక్తస్రావమైన ఆయన కొడుకు, దెబ్బలు తిన్న ఆయన భార్య పోలీస్ స్టేషన్కు వెళ్లి న్యాయంకై దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. ఈ విష యంలో కేసు నమోదు అయినప్పటికీ నిందితులను ఎవరిని అరెస్టు చేయలేదనీ తెలిపారు.దీనితో గ్రామంలో బసవరాజప్ప గౌడ గుంపు సమావేశాలను ఏర్పాటు చేస్తూ రాజీ కాకుంటే దళితులపై దాడి చేయడానికి కుట్రలు పన్నుతున్నాడని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు.పై సంఘట నల్లో ఒక్కరిని కూడా ఇప్పటి వరకు రిమాండ్కు పంప లేదనీ అన్నారు. అంతేకాక ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం దళితులపై దాడి జరిగిన సందర్భంలో దళితులకు అవమానం జరిగిన సంద ర్భంలో, తాసిల్దార్ గ్రామాన్ని సందర్శించి విచారణ జరిపి నిందితులను రిమాండ్ చేయుటకు చర్యలు తీసుకో వాలని ఉన్న పై ఒక్క సంఘ టనలో కూడా మెజీషియల్ పవర్ కలిగిన అధికారులు ఎవరూ కూడా సందర్శించ లేకపోవడం విచారకరమని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం బయటపడుతున్నదని వారు ఆరోపించారు. దీని ద్వారా ఇంకా అనేక సంఘటనలు వెలుగులోకి రాకుండా పోతున్నాయని దళిత ప్రజా సంఘాల నాయకులు అన్నారు. అధికారులు దళితులపై జరుగుతున్న దాడుల విషయంలో నింది తుల పట్ల ఉదాసీన వైఖరి అవలంబించడం జరుగు తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా దళితులపై జరిగిన దాడుల విషయంలో నిందితులందరిని అరెస్టు చేసి రిమాండ్కు పంపి సమగ్ర విచారణ జరిపి దళితులకు న్యాయం జరిగేలా చూడాల ని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలా కాని పక్షంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని తదుపరి కార్యక్రమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్య క్షురాలు ఈశ్వరమ్మ, కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి చంద్ర శేఖర్, కార్యవర్గ సభ్యులు చంటి, ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షులు రమేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు టీ మాధవ్, చేయూత స్వచ్ఛంద సంస్థ నాయకులు ఎజాజ్ సోఫీ, అంబేద్కర్ సంఘం నాయకులు పరిగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత సేవా సమితి 9వ వార్షికోత్సవం...
# 200మంది నేత్ర,అవయవ దానానికి అంగీకారం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో సదశయా ఫౌండేషన్ వారి సహకారంతో జనహిత సేవా సమితి 9వ వార్షికోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని తాపీ సంఘ భవనంలో నిర్వహించిన నేత్ర,అవయవ,శరీర దాన అవగాహన సదస్సు అంగీకార పత్రాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,రమేష్,రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్,సదశయా ఫౌండేషన్ అధ్యక్షుడు టి శ్రవణ్ కుమార్ లు అతిధులుగా హాజరై స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలల వేసి జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం జనహిత సేవా సమితి వ్యవస్థాపక సభ్యులు గాడెపు దామోదర్,సభ్యులు ఆడేటి శ్రీనివాస్13మంది నేత్ర దాతలను స్మరించుకుంటు 2నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతు మనిషి మరణానంతరం మానవ శరీర భాగాలు వృధా చేయకుండా నేత్ర,అవయవ శరీర దానానికి ముందుకు రావాలని ప్రజలను కోరారు.నేత్ర అవయవదానం కొరకు గత 9సంవత్సరాలుగా జనహిత సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని వారి సేవలను అభినందించారు.నెల రోజుల వ్యవధిలో బెల్లంపల్లి పరిసరాల్లో నేత్రదాతలు బింగి అశోక్ కుమార్,కొట్టె సత్యప్రకాష్,లింగంపల్లి వర్షిత,ఆయిల్ల మల్లేష్ ల కుటుంబ సభ్యుల స్ఫూర్తితో 4నేత్రధాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని,వీరి స్ఫూర్తితో ప్రజలందరు ముందుకు రావాలని కోరారు.తాము కూడా నేత్ర అవయవ దానానికి అంగీకారం తెలిపామని,మున్సిపల్ పరిధిలో అవగాహన కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.అదేవిధంగా ఎస్సి,ఎస్టి కమిషన్ సభ్యులు మాట్లాడుతు జనహిత సేవా సమితి సేవలు స్ఫూర్తిదాయకమని,నేత్ర,అవయవ శరీర దానానికి ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజలు వారి ఆశయ సాధన కోసం సహకరిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా సహకరించాలని కోరారు.అనంతరం సదశయా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాట్లాడుతు నేత్ర అవయవ దానానికి ముందుకు వచ్చిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ల దంపతుల సంకల్పం గర్వనీయం అని అన్నారు.నేత్ర దానం ద్వారా మనం మరణించినా మరో ఇద్దరి అందులకి చూపుని అందించి వారి ద్వారా ఈ ప్రపంచాన్ని చూడవచ్చు అని,మనిషి మరణించిన 8గంటల్లో నేత్రదానం చేయవచ్చని మనిషి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు అవయవ దానం ద్వారా గుండె,కిడ్నీలు,కాలేయం ప్రాణాపాయంలో ఉన్న ఆరుగురు కి ప్రాణ దానం చేయవచ్చని,అంతేకాకుండా శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అందించి వేల మంది వైద్య విద్యార్థులకు విద్యని అందించడంలో ఉపయోగపడవచ్చని ప్రజలు అపోహలు వీడి నేత్ర అవయవ శరీర దానానికి ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా సభ్యులు డోలి సుష్మ,సుకుమార్ దంపతులు,శరీర దాతలు నాగినేని భాగ్యలక్ష్మి,శ్రీ రామ వర్మ దంపతులు,అడ్డూరి స్వప్న,వెంకటస్వామి దంపతులు శరీర దానానికి అంగీకారం తెలిపారు.13మంది నేత్రదాతలైన ఇప్ప అమ్మక్క,లింగాల ఎర్రమ్మ,గొడిసెల శంకర్,మామిడాల లక్ష్మీ,డోలి కృష్ణవేణి,జంగపల్లి రాజారాం,పాక అనసూయ,సందిరి సత్యనారాయణ,డోలి కృష్ణమూర్తి,బింగి అశోక్ కుమార్,కొట్టె సత్యప్రకాష్,లింగంపల్లి వర్షిత,ఆయిల్ల మల్లేష్ ల కుటుంబ సభ్యులు,బంధువులకు మెమొంటోలు అందజేసి శాలువాతో సత్కరించారు.సుమారు 200మంది నేత్ర,అవయవ దానానికి అంగీకారం తెలిపారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీష్,వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరవింద్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సింగ్,సాయి నిధి దేవలపర్లు రహీమ్ బాయ్,సదశయా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగ మూర్తి,జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి,వాసన్ ఐ బ్యాంక్ టెక్నిషన్ కిరణ్,తిలక్ వాకర్స్ అధ్యక్షుడు రంగ రామన్న,అమ్మఒడి ఎన్ జి ఓ హనుమాండ్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతరు జోక్యం...నకిలీ పత్రాలతో ఇసుక క్వారీ వివాదం
## క్వారీ అధ్యక్షురాలికి ఖబర్దార్ అని తిరుచినేతరుల బెదిరింపు

318 మంది సభ్యులతో అధికారికంగా సొసైటీ ఏర్పాటు : క్వారీ అధ్యక్షురాలు కౌశల్య

అధికారులు సమగ్ర విచారణ చేసి గిరిజనులకు న్యాయం చేయాలి : సర్పంచ్ కాక రాజు



చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ చీమలపాడులో శ్రీ సిర్రాజు మహిళా ఇసుక క్వారీ సొసైటీ కమిటీ సభ్యులతో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 318 మంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు తెల్లం కౌసల్య పాల్గొని మాట్లాడుతూ, గతంలో సారలమ్మ సొసైటీలో 436 మంది ఉన్నప్పటికీ, తమ కమిటీ 318 మందిని చేర్చుకోలేదని, అందువల్ల గిరిజనుల ప్రయోజనాల కోసం శ్రీ సిర్రాజు మహిళా ఇసుక క్వారీ సొసైటీని అధికారికంగా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఏర్పాటు చేసుకున్న ఒక సంవత్సరం తర్వాత పాలెం నాగరాజు అనే వ్యక్తి ప్రతి గ్రామం నుంచి 4-5 మందిని తమవైపు మళ్ళించుకొని, సొసైటీలో విభేదాలు సృష్టిస్తున్నాడని ఆరోపించారు. 318 మంది సభ్యుల్లో సుమారు 50 మందిని తనవైపు తిప్పుకున్నాడని, గిరిజనేతరులు అయిన పాలెం నాగరాజు, మునగల శివ, కెచ్చల కల్పన, పానెం నాగరాజు, పానెం చుక్కయ్యలు నకిలీ పత్రాలు సృష్టించి అధికారుల వద్ద తిరుగుతూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. మునగల శివ తనను “మాజీ అధ్యక్షురాలు” అంటూ అవమానకరంగా



మాట్లాడి, ఖబర్దార్ అని బెదిరించాడని కౌసల్య పేర్కొన్నారు. ఒక మహిళను బెదిరించడం సరికాదని, గిరిజనుల గౌరవాన్ని కించపరచే చర్యలను సహించబోమని హెచ్చరించారు. అవసరమైతే 318 మంది సభ్యులతో అధికారుల ముందుకు వచ్చి నిజానిజాలు తేల్చుకుందామని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా కొయ్యూరు గ్రామ సర్పంచ్ కాకా రాజు మాట్లాడుతూ, గిరిజనుల జీవనోపాధి కోసం కష్టపడి అధికారికంగా సొసైటీ ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. ఇసుక డంపింగ్ తర్వాత నకిలీ పత్రాలతో సమస్యలు సృష్టించడం సబబు కాదని, నిజాయితీగా వ్యవహరించాలని సూచించారు. లేకపోతే గిరిజనుల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి గిరిజనులకు అన్యాయం జరగకుండా వారి డంపింగ్ చేసిన సొసైటీ ఇసుకను వారికి అప్పజెప్పాలని అధికారులను కోరారు. అనంతరం జెడ్పిటిసి శాంత మాట్లాడుతూ, తనను “మాజీ జెడ్పిటిసి”గా పేర్కొంటూ మునగల శివ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తాను ప్రస్తుత తన పనితీరును ఎదురుపడి చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షురాలు ఎలగల సుజాత, కార్యదర్శి ఇర్ప అరుణకుమారి, మొత్తం 318 మంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి29:చిన్నకోడూరు మండలం అల్లిపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యాలయ ప్రాంగణాన్ని మొత్తం పరిశీలించిన కలెక్టర్, తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా, రుచిగా ఉందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ప్రతి విషయంపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రతిరోజూ వ్యాయామం, యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. శారీరక శ్రమతోనే మానసిక దృఢత్వం వస్తుందని, లక్ష్యాన్ని నిర్ణయించుకుని ఉన్నత విలువలతో ముందుకు




సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యాలయంలో భోజనం, వసతి సంబంధిత ఎలాంటి లోటుపాట్లు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు.

# మహనీయుల జయంతి ఉత్సవ నూతన కమిటీ ఛైర్మన్, కమిటీ సెక్రటరీ ఎన్నిక

- అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

- వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా రామచందర్ నవతెలంగాణ జిల్లా రిపోర్టర్

- ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉత్సవాల కమిటీ సెక్రటరీ ఎర్ర పుష్పరాణి మాదిగ





లోకల్ గైడ్/వికారాబాద్ :అంబేద్కర్, జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన నూతన కమిటీల ఏర్పాటు 2026 లో జరగబోయే135 వ జయంతి ఉత్సవాల కోసం కమిటీలు ఏకగ్రీవంగాఎన్నుకోబడ్డాయి బాబు జగ్జీవన్ రామ్ సంఘం నూతన కార్యవర్గాన్ని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఎన్నుకున్నారు. ఈ క్రమంలో వికారాబాద్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా రామచందర్ నవ తెలంగాణ జిల్లా రిపోర్టర్ ను ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షుడు రామచందర్ కు వికారాబాద్ పూలదండలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ... రాబోయే ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతినీ జిల్లాలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. అదేవిధంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి, వర్ధంతి వేడుకలను సైతం జరుపుకోవాలని స్పష్టం చేశారు. ఈ భారతదేశంలో ఉన్నత విద్యలను అభ్యసించి నిమ్న వర్గాల కోసం వారి జీవితాలను త్యాగం చేసిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగన్,శంకర్, దేవదాస్ ,పెండ్యాల అనంతయ్య, జగదీష్, బంద్యయ్య,మిద్దె రాములు,నర్సింలు, గుడిసె మాణిక్యం తెలంగాణ తేజ దినపత్రిక జిల్లా రిపోర్టర్, పి.అనంతయ్య,నూతన కార్యవర్గ సభ్యులు, ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉత్సవాల కమిటీ సెక్రటరీ ఎర్రల పుష్పారాణి,మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షురాలు కేశపల్లి సునీత రాములు, డి. మాధవి మాదిగ,టీచర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీ బలం సంక్షేమం, బలోపేతానికి కృషి చేయాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దిశానిర్దేశం

కొందుర్గ్ మండల బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆత్మీయ సమావేశం



( లోకల్ గైడ్ షాద్ నగర్)కొందుర్గ్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సంక్షేమం, కార్యకర్తల అభ్యున్నతి ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కీలకమని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు శక్తివంతమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యకర్తల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలకు చేరువవుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి విజయపథంలో నడిపేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సీనియర్ నాయకులు రెడ్డి నర్సింలు, రాజరామేశ్వర్ రెడ్డి, బంధులాల్, దర్గా రామచంద్రయ్య తదితరులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## మైనర్ బాలిక కేసులో 7 మంది నిందితులు రిమాండ్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



లోకల్ గైడ్ న్యూస్.మద్దూర్ నారాయణపేట జిల్లా మద్దూరు మండలం మోమినపుర్ గ్రామంలోని జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో చోటుచేసుకున్న మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో మొత్తం 7 మంది నిందితులను పోలీసులు రిమాండ్‌కు పంపినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు1 చండేపల్లి స్వామి (ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పెదిరపాడు గ్రామం) తన అధికారాన్ని దుర్వినియోగం చేసి బాలికతో అనుచితంగా ప్రవర్తించిన ఘటన సీసీ కెమెరాల్లో నమోదైనట్లు వెల్లడించారు. ఆ సీసీ కెమెరాలను ూ2 గుర్నాథ్ రెడ్డి (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) ఏర్పాటు చేయగా, ఆ వీడియోను ూ3 కర్ణి చెన్నకేశవులు దాచిపెట్టినట్లు తెలిపారు.ఇతర నిందితులు ూ4 గుల్ల రవికుమార్,ూ5 బి. ఆనంద్, ూ6 విజయ్ కుమార్,7 మేకల రవి సాక్ష్యాలను దాచిపెట్టడం, వీడియోను అనధికారికంగా పంచుకోవడం, అలాగే డబ్బుల కోసం రాజీ ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసు విచారణను డీఎస్పీ నల్లపు లింగయ్య చేపట్టగా, ప్రధాన నిందితుడు మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు విచారణలో బయటపడింది. దీంతో అతనితో పాటు సహకరించిన ఇతరులపై పోక్సో, ఐటీ చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేశారు. సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని మొత్తం 7 మందిని రిమాండ్‌కు పంపినట్లు ఎస్పీ తెలిపారు.జిల్లాలో విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 112 లేదా 1098 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.చట్టపరమైన పరిష్కారాల బదులుగా స్వయంగా రాజీ ప్రయత్నాలు చేయడం, నేరాలను దాచిపెట్టడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.మద్దూర్ రిపోటర్ . సురేష్ గౌడ్

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహా గర్జన హక్కుల కోసం ఐక్య స్వరం, ప్రభుత్వానికి తుదిగడువు




కుత్బుల్లాపూర్ మార్చి 29 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహా ధర్నా రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సుమారు 5000 మంది ఉద్యోగులు పాల్గొని తమ న్యాయమైన డిమాండ్ల కోసం గళమెత్తారు. ఏజెన్సీ విధానం రద్దు, క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత, సమాన వేతనం అమలు, ప్రాథమిక హక్కుల కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పాల్గొన్న ప్రముఖులు ఒక్కొక్కరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. కల్వకుంట్ల కవిత ఉద్యోగులకు వెంటనే న్యాయం చేయాలని, ఆలస్యం చేస్తే ఉద్యమం మరింత ఉద్ధృతమవుతుందని హెచ్చరించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్యాయంగా ఉద్యోగాల తొలగింపులు జరిగితే కఠిన నిరసనలు చేపడతామని స్పష్టం చేశారు. విశారధను మహారాజ్ ఈ పోరాటం న్యాయమైనదని, అందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ కోదండరాం ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి నేరుగా వేతనాలు చెల్లించే విధానం అమలు చేయాలని సూచించారు.నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు అశోక్ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు. బక్క జడ్సన్ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవేనని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే రంగా రెడ్డి ఉద్యోగ భద్రత అత్యవసరమని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ కార్మిక హక్కులను నిర్లక్ష్యం చేయడం తగదని హెచ్చరించారు. నరసింహ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఈ మహా గర్జన ప్రభుత్వం దృష్టిని ఆకర్షించింది. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసి ఢిల్లీ వరకు తీసుకెళ్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దోయిపడి శ్రీధర్, దుర్గం శ్రీనివాస్, కోశాధికారులు సంతోష్, జగదీష్, వర్కింగ్ అధ్యక్షులు గోవర్ధన్, సురేందర్ గౌడ్, రాజ మమ్మద్, జ్యోతి, సురేష్ నాయక్, రవి కిరణ్, బాలకృష్ణారెడ్డి, క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులు సంధ్య, విజయలక్ష్మి, అరుణ్ కుమార్, సురేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు లింగయ్య, సూర్య కిరణ్, రణసాగర్ వెంకటేష్, జగదీష్, సంయుక్త కార్యదర్శులు నజీర్, ప్రవీణ్, నిర్వాహక కార్యదర్శులు అజీజ్ అశోక్, రాజేష్, వీడియో కన్వీనర్ మనోహర్ నాయక్, ఈసీ సభ్యులు సునీత, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లబండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి




( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ రామలింగేశ్వర స్వామి వారి గుడి సన్నిధిలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ రామ నవమి ఉత్సవాలలో భాగంగా ఎడ్ల బండ లాగుడు పోటీల కార్యక్రమంలో కేశంపేట్ మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్ మరియు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 31న వార్షిక బడ్జెట్ పై సమావేశం. - ఎఫ్ఎస్ సిఎస్ సీఈవో మురళి గౌడ్.



లోకల్ గైడ్/తాండూర్: ఈనెల 31న (మంగళవారం) పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం ఆవరణలో 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ నిర్ణయం, గత సంవత్సరం వార్షిక జమ కర్చుల పట్టికను పరిశీలించి ఆమోదించుట అంశంపై సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సీఈవో మురళి గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2025 -26 సంవత్సరం యొక్క ఆస్తి అప్పుల పట్టికను పరిశీలించి ఆమోదించుట, మరియు 2025- 26 సంవత్సరం ఆడిట్ చేయించుట వంటి అంశాలను ప్రస్తావించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా సంఘం సిబ్బంది ఎక్స్ గ్రేషియా చెల్లించుట, తదితర అంశాల పైన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని సీఈవో మురళి గౌడ్ స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంఘం సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బండ లాగుడు పోటీలు గ్రామీణ సంప్రదాయ క్రీడ

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

కొత్తపేట గ్రామంలో బండ లాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఎడ్లతో బండ లాగుడు పోటీలు గ్రామీణ ప్రాంతంలో సంప్రదాయ క్రీడలలో ఒకటని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ రామలింగేశ్వర దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రైతు సంబరాలలో భాగంగా బండ




లాగుడు పోటీలను పూజ కార్యక్రమంతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఎడ్లతో బండలాగుడు పోటీలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా,రైతుల జీవన విధానం, వ్యవసాయ సంస్కృతి, సంప్రదాయలలో భాగమని అన్నారు.ఎఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ హైమావతి జగదీశ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,ఇప్పలపల్లి సర్పంచ్ జంగయ్య,లేమామామిడి సర్పంచ్ సులోచన శ్రీనివాస్,మాజీ సర్పంచులు,కంలేకర్ నవీన్ కుమార్,తాండ్రా విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు,బాల్ రాజ్ గౌడ్,శ్రీశైలం,ఆంజనేయులు,ఉపసర్పంచ్ ప్రమోద్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి,మాజీ యంపిటిసి యాదయ్య,నర్సిమ,నాయకులు జగన్ రెడ్డి,జగత్ రెడ్డి,యాదయ్య, మురళి, సజీద్,వార్డు మెంబర్స్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులపై దౌర్జన్యము దుబ్బాకలో కుమారులపై కేసు నమోదు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి29:ఆదివారం దుబ్బాక పట్టణం సీఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం నిత్యం మద్యం సేవించి తల్లిదండ్రులను వేధిస్తూ, ప్రాణహానీ బెదిరింపులకు పాల్పడుతున్న కుమారులపై వృద్ధ దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన దుబ్బాక పట్టణంలో వెలుగుచూసింది.పట్టణానికి చెందిన కంచం కనకయ్య, రాజవ్వ దంపతులకు ముగ్గురు కుమారులు నరేష్, స్వామి, ఎల్లం, ఒక కుమార్తె కవిత ఉన్నారు. కుటుంబానికి ఒక ఇల్లు, ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నాయి.ఇందులో స్వామి, ఎల్లం తరచుగా మద్యం సేవించి ఇంటికి వచ్చి తల్లిదండ్రులను దూషిస్తూ, ఇంటి నుండి వెళ్లిపోవాలని, లేకపోతే చంపుతామని బెదిరిస్తున్నట్లు తల్లిదండ్రులు వాపోయారు. గతంలో కూడా పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాలేదు.ఈ నేపథ్యంలో వేధింపులు తట్టుకోలేక వృద్ధ దంపతులు నాలుగు రోజుల క్రితం సిద్దిపేటకు వెళ్లి రోడ్లపై నివసించాల్సి వచ్చింది. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, సీపీ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో బాధితులు, కుమారులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.తల్లిదండ్రులను తిరిగి ఇంటికి చేర్చిన పోలీసులు, ఇకపై వేధింపులు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై ముగ్గురు కుమారులు, కుమార్తెపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజేష్ తెలిపారు

## కాసిపేట మండలంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)డ్రగ్స్ వాడకం యువతను,సమాజాన్ని చిన్నభిన్నం చేసే అత్యంత ప్రమాదకరమైన వ్యసనం అని ఇవి శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయని బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్ అన్నారు.మంచిర్యాల జిల్లా కాసిపేటలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారులతో కలిసి ముత్యంపల్లి క్రీడా మైదానం నుండి కాసిపేట అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,నిత్యం క్రీడలు వ్యాయామాల పట్ల ఆసక్తి పెంపొందించుకుంటు దృడ సంకల్పంతో జీవితాలను ఉన్నత లక్ష్యాల వైపు వెళ్లే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా శరీర దారుఢ్యాన్ని దృఢంగా ఉంచుతాయని అన్నారు.అనంతరం కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతు మాదకద్రవ్యాల ప్రభావంతో ఉన్న వ్యక్తులు సామజిక వ్యతిరేక పనులు,నేరపూరిత ప్రవర్తనకు పాల్పడే అవకాశం ఉందని,వ్యసనం ఒక్కసారి అలవాటైతే ఆ వ్యసనం నుండి బయటపడటం చాలా కష్టం అని అందుకే నేటి యువత క్రీడల పట్ల మక్కువ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ,కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ కార్యక్రమంతో టాక్సీ డ్రైవర్లకు అవగాహన




సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి29:ఆదివారం సిద్దిపేట పట్టణంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.గౌరవ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ, డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ప్రయాణ సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం ప్రమాదాలకు దారి తీస్తుందని సూచించారు.టాక్సీ డ్రైవర్లు తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల ప్రాణాల బాధ్యత కూడా తమపై ఉంటుందని, గమ్యస్థానానికి సురక్షితంగా చేరేలా జాగ్రత్తగా వాహనం నడపాలని సూచించారు. అలాగే వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు అఖిల్, మహేష్, టాక్సీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్బు రమేష్ మరియు పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో 11,193 కేసుల పరిష్కారం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి29:సిద్దిపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారంలో విశేష ఫలితాలు సాధించబడినట్లు పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో ఉన్న మొత్తం 11,193 కేసులు పరిష్కరించబడ్డాయని పేర్కొన్నారు. వాటిలో ఐపీసీ కేసులు 733, డీడీ కేసులు 7,995, ఈ-పెట్టీ (వ్రావ్ఎ) కేసులు 2,465 ఉన్నాయి.ఈ కేసుల పరిష్కారంతో బాధితులకు తక్షణ న్యాయం అందడంతో పాటు కోర్టులపై ఉన్న భారం కూడా గణనీయంగా తగ్గిందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా, వేగవంతంగా పరిష్కరించుకోవడం వల్ల ప్రజలకు సమయం, ధనం ఆదా అవుతుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల తర్వాత అత్యధిక కేసుల పరిష్కారాల్లో సిద్దిపేట జిల్లా మూడో స్థానంలో నిలిచిందని వెల్లడించారు.ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖలందరికీ అభినందనలు తెలిపారు.

## వెలుగులు పంచే కరెంటోళ్ళ జీవితాల్లో చీకట్లు

-పట్టించుకోని విద్యుత్ సంస్థ యాజమాన్యం..

-8న జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి..

-విద్యుత్ కార్మికులకు టివిఏఈజేఏసి పిలుపు..




పెద్దపల్లి, మార్చి29:(లోకల్ గైడ్)తెలంగాణా రాష్ట్రానికి వెలుగులు పంచే విద్యుత్ కార్మికుల జీవితాల్లో మాత్రం చీకట్లు కమ్ముకున్నాయని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బతుకుచిత్రం మారుతుందని భావించిన తమకు నిరాశే ఎదురయ్యిందని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ మల్లా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా అర్హతలు గల ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ చేయాలని, ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, అన్ మ్యానుడ్ వర్కర్లను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీస్ రేట్, ఒప్పంద కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. పిఆర్సి-2026 వేతనచట్టాన్ని అమలు చేసి జీతాలు పెంచాలన్నారు. ప్రభుత్వ, విద్యుత్ సంస్థ యాజమాన్య తీరుకు నిరసనగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నట్లు పేర్కొన్న ఆయన ఏప్రిల్ 8న రాఘవాపూర్ డివిజన్ కార్యాలయం ఎదుట తలపెట్టిన మహాధర్నా కార్యక్రమంలో ప్రతీ కార్మికుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోకన్వీనర్ మేడవేని ఎల్లయ్య, ఇరుగురాల్ల రమేష్, కాంపెల్లి రఘు, జూపాక వెంకటేష్, జూపక శంకర్, చెల్లోజు రాజేషం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ వేడుకలు.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం పట్టణ కార్యాలయ ఆవరణలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతు రాష్ట్ర ప్రగతి ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని నాటి మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలతో మమేకమై వారి సాధక బాధలను పంచుకునేలా నాయకులు ఎదగాలని బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి మణి రామ్ సింగ్,ఎస్సీ ఎల్ యు ఉపాధ్యక్షులు గద్దల నారాయణ,శంకరయ్య,అంబాల మచ్చయ్య,ఆర్ గంగాధర్ గౌడ్,పెద్ది రాము,గజ్జల దుర్గయ్య,గైన తిరుపతి,ఎ కుమార్,ఎస్ఎస్ పాండే,సిహెచ్ ప్రకాష్,హరికిషన్ పాండే,పుల్లూరి పోశం,మోసాది గోపాల్,బొల్లు సత్యనారాయణ,ఎస్ కె అస్గర్ పాషా,గుండెటి శంకర్,ఎం వెంకటస్వామి,కొత్తూరి నారాయణ,మేకల రాజయ్య,షబానా బేగం,పోతురాజుల రాములు,కీర్తి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం శ్రీరామరక్షలాగా అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ఏలూరు జిల్లా, దెందులూరు మార్చి 29'పెదపాడు మండలం అప్పన్న వీడు లోని అభయాంజనేయ స్వామి వారిని ఆదివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దర్శించుకున్నారు. ఆలయంలోని స్వామివారికి భక్తిశ్రద్ధలతో నమస్కరించి ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో

వాడవాడల ఘనంగా ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఏలూరు జిల్లా, దెందులూరు )పెదపాడు మండలం అప్పన్నవీడులో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరిగిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర చరిత్రలో చెరగని ముద్ర వేసేలా పేదవాడి సంక్షేమం కోసం కృషిచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి సేవలను, తెలుగుదేశం పార్టీ ఆశయాలను సిద్ధాంతాలను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గారపాటి రామసీత పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు మరడానీ రవి క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## పోతునూరులో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం



ఏలూరు జిల్లా, దెందులూరు దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగించిన నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జండా ఎగరవేసి వారిఅభిమానాన్ని చాటుకున్నా రు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, పోతునూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు బొద్దేటి మోహన్ బాబు, పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణరావు, దెందులూరు మండల ఉపాధ్యక్షులు తలారి ధన్య కుమార్, మద్దా రంగారావు దోనేపూడి రాంబాబు, చలసాని రాంబాబు,మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## మానవత్వమే మతం: బోరంపల్లి అనారోగ్య బాధితుడికి 'ఇన్ఫినిటీ' చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ భరోసా !



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు మార్చి 29:రెండున్నరేళ్లుగా వీడని బంధం. అగని సాయంమందులు ఆగితే.ప్రాణం ఆగినట్టేనెలలు గడుస్తున్నా.. సంవత్సరాలు మారుతున్నా.. ఇచ్చిన మాట మారలేదు, చేస్తున్న సాయం ఆగలేదురెండున్నరేళ్లుగా నిరంతర ప్రాణదాత. ఇన్ఫినిటీ బద్దే నాయక్కళ్యాణదుర్గం/బోరంపల్లికష్టాల్లో ఉన్న వారికి చేయూతనివ్వడమే పరమావధిగా భావించే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేద కుటుంబానికి అండగా నిలుస్తూ.రెండున్నారేళ్లుగా నిరంతరాయంగా మందులు అందజేస్తూ ప్రాణదాతగా నిలిచారు.కథనం వివరాల్లోకి వెళ్తే.కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర అనే వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో, నెలకు సుమారు రూ.12,000 ఖరీదైన మందులు కొనడం ఆ కుటుంబానికి భారమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న బద్దే నాయక్,ఆ బాధితుడికి అండగా ఉంటానని అప్పట్లో హామీ ఇచ్చారు.రెండేళ్లుగా వీడని బంధం.అగని సాయంమాట ఇవ్వడమే కాదు, దానిని చేతల్లో చూపిస్తూ గత రెండున్నర ఏళ్లుగా ప్రతి నెల తప్పకుండా రూ.12,000 విలువైన మందులను ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేస్తున్నారు. తాజాగా, అపోలో ఫార్మసీ సిబ్బంది సమక్షంలో ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్, వైస్ చైర్మన్ సురేష్ కుమార్ కలిసి బాధితుడికి మందులను పంపిణీ చేశారు.సాయంపై గ్రామస్తుల హర్షం"సొంత మనుషులే పట్టించుకోని ఈ రోజుల్లో, ఒక కుటుంబం కష్టాన్ని తన కష్టంగా భావించి లక్షల రూపాయల విలువైన మందులను రెండేళ్లుగా ఉచితంగా ఇస్తున్న బద్దే నాయక్ సేవలు వెలకట్టలేనివి.బోరంపల్లి గ్రామస్తులుమందులు ఆగితే.ప్రాణం ఆగినట్టేబోరంపల్లి అనారోగ్య బాధితుడికి ప్రాణ దాత ఇచ్చే మందులు ఆగితే.ప్రాణం ఆగినట్టే అని బాధితుడు వాపోయాడు.పూర్తిగా ఆసుపత్రి లో అడ్మిషన్ లో ఉండాల్సిందే అని బాధితుడు అన్నారు.నిరంతరం ప్రజా సేవలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్.నిరంతరం ప్రజా సేవలోనే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తోంది.కేవలం సేవే లక్ష్యంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు మరెంతో మందికి స్ఫూర్తిదాయకం. చైర్మన్ బద్దే నాయక్ మానవతా దృక్పథంపై నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది.

## ఎంపీడీవో కార్యాలయం చుట్టూ బిల్లుల హడావిడి చివరి రోజుల్లో రాజకీయ, అధికార కదలికలు!

పదవీకాలం ముగింపు ముందు పంచాయతీ బిల్లుల పై పరుగులు

రాత్రింబవళ్లు ఎంపీడీవో ఆఫీసు వద్ద సర్పంచుల గుమికూడింపు

'పర్సంటేజీ'ల కోసం ఒత్తిడి ఉందా? అధికారులపై అనుమానాలు..!




వాకాడతిరుపతి జిల్లా వాకాడు మండలంలో సర్పంచులు, వార్డు మెంబర్ల పదవీకాలం ఏప్రిల్ 2, 2026తో ముగియనున్న నేపథ్యంలో పంచాయతీ బిల్లుల మంజూరుపై తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. చివరి నాలుగు రోజులుగా ఎంపీడీవో కార్యాలయం చుట్టూ ప్రజాప్రతినిధుల హడావిడి పెరగడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.పంచాయతీల్లో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు సమయానికి మంజూరు కాకపోవడంపై సర్పంచులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనులు అధికారుల సమక్షంలో రికార్డు చేయబడి ఉంటే, ఇప్పటికీ చెల్లింపులు ఎందుకు ఆలస్యమవుతున్నాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, అధికారపక్ష ప్రజాప్రతినిధులు ప్రత్యేక అధికారుల హయాంలో పంచాయతీ నిధులను వినియోగించుకునేందుకు బిల్లుల మంజూరును ఆలస్యం చేస్తున్నారని ప్రతిపక్ష సర్పంచులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామ స్థాయిలో రాజకీయ వేడి మరింత పెరిగింది.మరోవైపు, ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయ సమయాన్ని మించి రాత్రి వేళల్లో కూడా డిప్యూటీ ఎంపీడీవో, సిబ్బంది బిల్లుల రిజిస్టర్లతో సర్పంచులతో సమావేశాలు నిర్వహిస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఈ పరిణామాలు ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నాయి.బిల్లుల మంజూరులో పర్సంటేజీలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండగా, నిజంగా అధికారులు విధి నిర్వహణ చేస్తున్నారా? లేక ప్రజా ప్రతినిధులతో కలిసి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారా? అన్నది స్పష్టతకు రావాల్సి ఉంది.ఈ వ్యవహారంపై ఎంపీడీవో అధికారిక వివరణ కోసం స్థానికులు ఎదురుచూస్తున్నారు. పూర్తి వివరాలు వెలుగులోకి రానున్నాయి.

## విద్యార్థి చదువుకు లక్ష ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం 29:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన ఎన్ శ్రీధర్ కుమార్తె నాగ కౌస్తుభ ఇంజనీరింగ్ చదువు కోసం కళాశాల ఫీజు ఒక లక్షల రూపాయలను నేడు ప్రజావేదిక నందు స్థానిక కౌన్సిలర్ రాధికా రాణి సమక్షంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు..

## ఆర్డిటి పునరుద్ధరణలో శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు,చొరవ మరువలేనిది, అంటూ ప్రశంసించిన ఎస్సీ సెల్ నాయకులు



:ఎమ్మెల్యే సురేంద్ర బాబు కి ఘన సన్మానం చేసిన నాయకులుకళ్యాణదుర్గంఅనంతపురం జిల్లా వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కోసం ప్రత్యేక కృషి చేసిన శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలుపుతూ టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్దరణ ను తన భుజస్కందాలపై మోసిన శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబుఆర్డిటి సంస్థకు విదేశీ నిధుల (ఎఫ్.సి.ఆర్.ఏ) అనుమతులు పునరుద్ధ రించబడేలా ఎమ్మెల్యే సురేంద్ర బాబు స్వయంగా చొరవ తీసుకుని సఫలీకృతులయ్యారు.ఘనంగా కేక్ కటింగ్: బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడే ఆర్డిటి ని నిలబెట్టినందుకు ఎస్సీ సెల్ నాయకులు భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.మరువలేని సహకారం,పేదల సంక్షేమం కోసం పనిచేసే సంస్థలను కాపాడటంలో ఎమ్మెల్యే పాత్ర చిరస్మరణీయం" అని నాయకులు కొనియాడారు.ఆర్డిటి ని కాపాడటం అంటే పేదల భవిష్యత్తును కాపాడటమే. బలహీన వర్గాల అభ్యున్నతికి మీ సహకారం ఎప్పటికీ మరువలేము.టీడీపీ ఎస్సీ సెల్ నాయకులుఈ కార్యక్రమంలో సూగేపల్లి సురేంద్ర, నారాయణపురం మల్లేష్, గరుడాపురం దొనతిమ్మ, జంబుగుంపల తిప్పేస్వామి, ఓబులేసు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమవరం నియోజవర్గం రాయలం గ్రామంలో టిడిపి ఆవిర్భావం సందర్భంగా జండా ఆవిష్కరణ చేసిన రాష్ట్ర కార్యదర్శి కోళ్లగేశ్వరరావు



భీమవరం ఐ నాగేశ్వరరావు మార్చి 29 మాజీ సర్పంచ్ కోళ్ల అబ్బులు నీటి సంఘ అధ్యక్షులు కోళ్ల



సీతారాం మరియు గ్రామ పెద్దలు పార్టీ నాయకులు తెలుగుదేశం అభిమానులు ఈ గ్రామం పార్టీ పెట్టిన నుంచి నిరంతరం ప్రతి ఎన్నికల్లో మెజార్టీ వస్తుంది అలాగే 2024లో నరసాపురం పార్లమెంటు పరిధిలు ఉన్న అత్యధిక మెజార్టీ వచ్చిన గ్రామం ఈ గ్రామం ఇది తెలుగుదేశం పార్టీ కంచు కోట పత్రిక ప్రకటనలో అన్నారు

## మన సంస్కృతీ సంప్రదాయాలను నిలబెట్టుకోవడం మన నైతిక బాధ్యత. పోలవరపు వెంకట్రామయ్య.

కరవదిలో ఘనంగా జరిగిన టీడీపి 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

పలు ప్రాంతాలలో జెండా ఆవిష్కరణలు



ప్రకాశం జిల్లా ప్రతినిధి జి. శివాజీ .తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలపడానికి, బడుగుల చేతికి పాలనాధికారం ఇవ్వడానికి, నిరుపేదకు ఆనందంగా జీవించే హక్కును కలిగించడానికి 1982, మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపిస్తున్నట్టు ఎన్టీఆర్. ప్రకటించారని 44 ఏళ్లుగా తెలుగు ప్రజల జీవన స్రవంతిలో భాగమైన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలని ఏపీ రాష్ట్ర రైతు ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోలవరపు వెంకట్రామయ్య తెలిపారు. ఆదివారం ఒంగోలు మండలం కరవది గ్రామంలో పలు ఏరియాలలో టీడీపి 44వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాలతో పాటు కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అయన



మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి , ప్రజాసంక్షేమం లక్ష్యంగా దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ చేసిన కృషికి ఆనవాళ్లు ఈ మైలురాళ్లు అని తెలుగుజాతి ఆత్మగౌరవానికి చిహ్నంగా టీడీపీ ఆవిర్భవించి నేటికి 44ఏళ్లుపూర్తి చేసుకొని . తెలుగువారి గుండెల్లో ఆత్మగౌరవాన్ని పురికొల్పిందని ప్రపంచం మొత్తం తెలుగువారి గురించి మాట్లాడుకునేలా చేసిందని.తెలుగు చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించి సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే సరికొత్త నినాదంతో తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి ఇనుమడింపజేసిందని కొనియాడారు.నేడు కోట్ల మంది కార్యకర్తలతో అతిపెద్ద కుటుంబంగా ఏర్పడి 44 సంతాల పండుగను నిర్వహించుకుంటున్న తెలుగుజాతి ఆత్మగౌరవ పతాకం తెలుగుదేశం పార్టీ ని తెలిపారు.ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం అన్న ఎన్టీఆర్ గర్జించిన ఈ రోజు.దేశ రాజకీయాలపై ప్రభావం చూపిన ప్రాంతీయ పార్టీ టీడీపీ అని చరిత్ర చెబుతోందన్నారు అనేక సంక్షేమ కార్యక్రమాలను పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అయితే, తనదైన మార్కు పాలనతో రాష్ట్రాన్ని నడిపిస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయడని ఆయన బాటలోనే ఒంగోలు నియోజకవర్గంను అభివృద్ధి మార్గంలో నడుపుతూ ప్రజల మన్నలను పొందుతున్న దామచర్ల జనార్ధనరావు లాంటి మహోన్నత వ్యక్తులు టీడీపి లో ఉండి పనిచేయడం ప్రజలు చేసుకున్న పుణ్యం అని వెంకట్రామయ్య కొనియాడారు. ఈకార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ టీడీపి మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు ఎం. లక్ష్మీ, హైస్కూల్ విద్యాకమిటి చైర్మన్ పి. శ్రీనివాస రావు, మన్నే శ్రీనివాసరావు. దాసరి వెంకట్రావు, గోలిమి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఫైల్ నేమ్ అనంతపురం- కళ్యాణదుర్గం పూడ్చిన సావం వెలికితీత 290326

బాడీ మిస్టరీ గా మారిన హనుమంతు శవాన్ని ఫోరెన్సిక్ అధికారులు వెలికితీత.



బయట పడిన ఎముకల గూడు ను ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలింపుతల్లికూతరు గొడవతో ఆలస్యంగా హత్య కేసు వెలుగులోకిపూడ్చిపెట్టిన స్థలాన్ని కొడుకు చుపియడంతో కేసులో కీలక మలుపు.అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం మండలం పాతచేరువు గ్రామంలో హనుమంతు హత్య కేసు సంచలనం రేపుతోంది. నాలుగు నెలల తర్వాత వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో బాడీ మిస్టరీ గా మారిన శవాన్ని ఫోరెన్సిక్ అధికారులు వెలికితీశారు. హత్య చేసి ఇంటి ఆవరణలో పూడ్చిపెట్టిన స్థలాన్ని మృతుడి కొడుకు సందీప్ చూపించడంతో కేసులో కీలక మలుపు తిరిగింది. జిల్లా మెడికల్ ఆఫీసర్ హెచ్ఓడి శంకర్ నాయక్ తహసీల్దార్ భాస్కర్ సమక్షంలో తవ్వకాలు చేపట్టగా



ఎముకల గూడు బయటపడింది. అనంతరం వాటిని ఫారెన్సిక్ పరీక్షల కోసం తరలించారు.ప్రాథమిక సమాచారం మేరకు గత ఏడాది నవంబర్ 10న తెల్లవారుజామున భార్య సుకన్య రోకలితో మోది హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. హత్య అనంతరం శవాన్ని ఇంటి ఆవరణలోనే పూడ్చిపెట్టినట్లు తెలుస్తోంది.ఇటీవల తల్లికూతుళ్ల మధ్య జరిగిన గొడవతో ఈ దారుణం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. రెండు రోజుల క్రితం అందిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.ఫారెన్సిక్ ల్యాబ్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రవిబాబు తెలిపారు. పూర్తి స్థాయి దర్యాప్తులో మరిన్ని నిజాలు బయటపడతాయని వెల్లడించారు.

## కొత్త పట్టిసీమలో ఘనంగా టిడిపి 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



పోలవరం మండలం కొత్త పట్టిసీమలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొత్త పట్టిసీమ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పతివాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలోఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతులుగా పార్టీ మండల అధ్యక్షులు మంగిన కొండ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ నాయకులను సాలువలతో సత్కరించారు..తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అభివృద్ధికి చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో ఐ టీడీపీ మండల అధ్యక్షులు కోడి శ్రీనివాస్, కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు,పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, పట్నాల నారాయణరావు,మండల ప్రధాన కార్యదర్శి రంభ నరసింహారావు,మండల వైస్ ప్రెసిడెంట్ డోకల నాగేశ్వరరావు,మంగపతి డైరెక్టర్ ధవళ వీరన్న,కొవ్వడ కాలువ డైరెక్టర్ వలవల సత్యనారాయణ,సొసైటీ డైరెక్టర్ లు మొగల్లి నాగేంద్ర, సందక శేషు, మాజీ ఏఎంసి డైరెక్టర్ వలవలసత్యనారయణ ,మాజీ సర్పంచ్ రొంగల సుబ్బారావు,వలవల శ్రీను వాసు,మజ్జి ఆదివిష్ణు,లంక నాగేశ్వరావు,డోకల రాంబాబు,మజ్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గిరిగేట్ల యువత వినూత్న ర్యాలీ..



తుగ్గలి మండల పరిధిలోని గిరి గేట్ల గ్రామంలో యువత పర్యావరణ స్పృహము చాటుతూ ఆదివారం వినూత్న ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ పెరుగుతున్న ఎండల దృష్టిలో పెట్టుకుని పక్షులకు దాహం తీర్చడానికి నీటి కుండలు,ఆకలి తీర్చడానికి ఆహారం,పంపిణీ చేశారు. అంతరించిపోతున్న పిచ్చికలను కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పై కప్పులపై పక్షుల కోసం మీరు ఆహారం ఉంచాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

## కుప్పంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని కుప్పంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ ఆనాటి నుండి ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం, పి కె ఎం ఉడా అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తదితర నాయకులు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా కుప్పం పట్టణ పరిధిలోని ప్రతి వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. అలాగే పట్టణ పరిధిలోని టిడిపి కార్యాలయ ఆవరణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.





ముందుగా ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి నివాళులు అర్పించి, పార్టీ ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుల ఆశయాలను కొనసాగిస్తూ, పార్టీ కుటుంబ సభ్యుల ఐక్యంతో రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని నేతలు స్పష్టం చేశారు. అనంతరం నియోజకవర్గ స్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి, పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీకి విశేష సేవలందించిన 14 మంది ఉత్తమ కార్యకర్తలను సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే కుప్పం మున్సిపల్ 19వ వార్డులో నందు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావును స్మరించుకుంటూ వారికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, స్థానిక కౌన్సిలర్ జిమ్ దాము, శివకుమార్, బాలాజీ, వెంకటప్ప,చంద్రశేఖర్, రాధా బుజ్జి, శశి, రాజా, జమీర్ నాగ విశ్వేశ్వర తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ పరిధిలోని వివిధ హోదాలలో గల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

## సంపాదకీయం

# కార్పొరేట్ సంస్థలకు కళ్లెం

## (విశ్లేషణ)

ప్రభుత్వాల హవా తగ్గి కార్పొరేట్లు, గుప్పెడుమంది వ్యక్తులు రాజ్యాన్ని శాసించే స్థితి ప్రపంచమంతటా వచ్చి చాన్నాళ్లవుతోంది. ఇలాంటి స్థితిలో డిజిటల్ మార్కెటింగ్ చట్టం (డీఎంఏ) ఉల్లంఘనలకు పాల్పడినందుకు అమెరికన్ బడా టెక్ సంస్థలు యాపిల్, మెటా (ఫేస్‌బుక్)లకు భారీయెత్తున జరిమానా విధించి యూరోపియన్ యూనియన్ (ఈయూ) కొంత సాహసాన్ని ప్రదర్శించిందనే చెప్పాలి. యాపిల్ సంస్థకు 57 కోట్ల డాలర్లు (రూ. 4,868 కోట్లుపైగా), మెటా సంస్థకు దాదాపు 23 కోట్ల డాలర్లు (రూ. 1,965 కోట్లు) ఈయూ పెనాల్టీ విధించింది. వచ్చే జూన్ చివరికల్లా యాపిల్ ఈయూ నిబంధనలకు భిన్నంగావున్న తన యాప్ స్టోర్ నిబంధనల్లో సవరణలు చేయకపోతే రోజువారీ జరిమానాలు మొదలవుతాయి. మెటా సంస్థ నిరుడు ఈయూ నోటీసు అందుకున్నాక దారికొచ్చి యాప్ స్టోర్‌లో మార్పులు తెచ్చింది. అందువల్ల పాత తప్పులకు మాత్రమే జరిమానా పడింది. ఈయూ తమపై కక్షసాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నదని ఆ రెండు సంస్థలూ ఆరోపిస్తున్నాయి. నిజానికి ఈ రెండు సంస్థలకు విధించిన జరిమానాలూ చాలా తక్కువన్న అభిప్రాయం యూరప్ ప్రజల్లోవుంది. మ్యూజిక్ స్ట్రీమింగ్‌లో నిబంధనల ఉల్లంఘన జరిగిందంటూ నిరుడు యాపిల్ సంస్థకు 205 కోట్ల డాలర్ల (రూ. 17,500 కోట్లపైమాటే), మెటా సంస్థకు 90 కోట్ల డాలర్ల (రూ. 7,685 కోట్లకుపైగా) జరిమానాలు విధిస్తున్నట్టు ఈయూ ప్రకటించింది. ఏడాదిగా ఆ సంస్థల వివరణను పరిశీలించే పేరిట తాత్సారం చేసి చివరకు తుది తీర్పు ప్రకటించింది. ఆ సంస్థలు మాత్రం ఇది కూడా అన్యాయమేనన్నట్టు భూమ్యాకాశాలు ఏకం చేస్తున్నాయి. వర్తమాన పరిస్థితుల్లో ఈయూ ఈ స్థాయి జరిమానాలు విధించటం ఒకరకంగా సాహసమనే చెప్పాలి. ఎందుకంటే అమెరికా అధ్యక్ష పీఠాన్ని ట్రంప్ అధిష్ఠించాక లెక్కలు మారిపోయాయి. సర్వరోగ నివారిణిగా ఆయన అధిక సుంకాల మోతమోగిస్తానంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రత్యేకించి అమెరికన్ టెక్ కంపెనీల జోలికి ఎవరొచ్చినా తాట తీస్తామంటున్నారు. మొన్న ఫిబ్రవరిలో ప్యారిస్‌లో జరిగిన కృత్రిమ మేధ సదస్సు సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈయూపై బాహాటంగానే అక్కసు వెళ్లగక్కారు. ఏఐ ప్రగతిని అడ్డుకునేలా యూరప్ వ్యవహ రిస్తున్నదని, అమెరికా బడా సంస్థలను అతిగా నియంత్రించే పోకడలు మానుకోవాలని హెచ్చరించారు. ఆయన ప్రత్యేకించి డీఎంఏ, డిజిటల్ సర్వీసెస్ చట్టం (డీఎస్ఏ)లను ప్రస్తావించారు కూడా. జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జీడీపీఆర్) సైతం తమకు సమ్మతం కాదని తెలిపారు. యూరప్ దేశాల్లో నిబంధనలు తమ వ్యాపార విస్తరణకూ, లాభార్జనకూ ఆటంకం కలిగిస్తున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నట్టు వాన్స్ వివరించారు. ఈ పోకడల్ని సహించబోమన్నారు. ఇదంతా గుర్తుంచుకుంటే ఈయూ తాజా నిర్ణయంలోని ఆంతర్యమేమిటో బోధపడుతుంది. కాకి పిల్ల కాకికి ముద్దన్నట్టు ఏటా కోట్లాది డాలర్లు పన్నుల రూపంలో చెల్లిస్తున్న తమ బడా సంస్థలంటే అమెరికాకు అభిమానంవుండొచ్చు. కానీ ఆ సంస్థలు రకరకాల నిబంధనల పేరిట సాధారణ వినియోగదారుల్ని పీల్చి పిప్పి చేస్తున్నా, దివాలా తీయిస్తున్నా వేరే దేశాల వారెవరూ మాట్లాడకూడదని ట్రంప్, వాన్స్ భావించటం తెంపరితనం తప్ప మరోటి కాదు. యాపిల్ యాప్ స్టోర్‌లో లభించే మ్యూజిక్ యాప్ తదితరాలపై అధికంగా వసూలు చేస్తున్నారని భావించే వినియోగదారులు నేరుగా తమ వద్ద కొనుగోలు చేయొచ్చని చెప్పే దెవలపర్ల సందేశం కనబడకుండా, ఆ యాప్‌కు నేరుగా తీసుకెళ్లే లింక్‌లు పనిచేయకుండా యాపిల్ నిరోధిస్తున్నది.ఇక మెటా అయితే తన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో లభ్యమయ్యే యాప్‌లు కావాలంటే వినియోగదారుల వ్యక్తిగత డేటా ఉపయోగించుకోవటానికి అనుమతించాలని షరతు విధిస్తోంది. అంగీకరించనివారికి ఆ యాప్‌లలో వాణిజ్య ప్రకటనలు కనబడేలా చేస్తోంది. అవి వద్దనుకుంటే నెలవారీ ఫీజు చెల్లించాలని డిమాండ్ చేస్తోంది. సాంకేతికతలు ఎంతగానో విస్తరించిన ఈ తరుణంలో బడా కార్పొరేట్ సంస్థలు వాటిపై ఆధారపడకతప్పని స్థితి జనాలకు కల్పించి చెల్లిస్తారా... చస్తారా అన్నట్టు పీక్కుతింటున్నాయి. ఈ స్థితిలో కీలెరిగి వాతపెట్టిన చందాన డీఎంఏ రంగప్రవేశం చేసింది. టెక్ కంపెనీలు ఉల్లంఘనలకు పాల్పడితే ఆ సంస్థల ప్రపంచ టర్నోవర్‌లో 10 శాతం, పదే పదే ఆ తప్పులు చేస్తూ పోతే ప్రపంచ టర్నోవర్‌లో 20 శాతం మేర జరిమానాలు విధించాలని చట్టం నిర్దేశిస్తోంది. కార్పొరేట్ సంస్థలకు వాతలుపెట్టి అనవసరంగా ట్రంప్ ఆగ్రహాన్ని చవిచూడటమెందుకని ఈయూ జంకుతున్న వైనం తాజా నిర్ణయంలో స్పష్టంగా కనబడుతోంది. వాటిపై చర్య తీసుకుంటున్నామన్న అభిప్రాయం యూరప్ ప్రజల్లో కలగాలి... అదే సమయంలో ట్రంప్ చేత చీవాట్లు తినకుండా, ఆయనగారిని మరీ నొప్పించకుండా గండాన్ని గట్టెక్కాలి అని ఈయూ భావిస్తోంది. అయితే మనకన్నా ఈయూ ఎంతో నయం. గుత్తాధిపత్య వ్యాపార ధోరణులను అరికట్టడానికున్న కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కఠినంగా ఉండలేకపోతున్నది. గూగుల్ సంస్థ పోకడలను అరికట్టడంలో ఎంతో కొంత విజయం సాధించినా అది చాలినంతగా లేదు. వినియోగదారులూ, స్థానిక పరిశ్రమలూ నిలువుదోపిడీకి గురికాకుండా... టెక్ సంస్థలైనా, మరే ఇతర సంస్థలైనా ఇష్టారాజ్యంగా వ్యవహరించకుండా ప్రభుత్వాలు పనిచేయాలి. అందుకు కావలసిన చట్టాలు తీసుకురావాలి. అనారోగ్యకర వ్యాపార పోకడలపై కఠినచర్యలుండాలి. బడా కార్పొరేట్ సంస్థలు తమ లాభాలను అపారంగా పెంచుకోవటం, అవి ప్రభుత్వాల్ని శాసించే స్థితికి ఎదగటం ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తుంది. అందుకే ఈయూ చర్యల్ని స్వాగతించాలి.

# కశ్మీర్‌కు పర్యాటక కళ

## శని, ఆదివారాల్లో పెరిగిన రద్దీ సురక్షితమేనంటున్న పర్యాటకులు



కశ్మీర్ నెత్తుటి మరకలను తుడుచుకుంది. పాశవిక దాడి తాలూకు చేదు అనుభవం నుంచి చూస్తుండగానే తేరుకుంది. పర్యాటకులను ఆప్యాయంగా అక్కున చేర్చుకుంటోంది. దాడి నేపథ్యంలో భయాందోళనలతో లోయను వీడిన టూరిస్టులు ఇప్పుడు అక్కడికి తిరిగి వెళ్తున్నారు. ఉగ్ర దాడుల ఆందోళనలు పూర్తిగా తొలగకపోయినా దేశమంతా ఏకమై ఉందని చెప్పడానికి కశ్మీర్‌ను సందర్శిస్తున్నారు. శని, ఆదివారాల్లో కోల్‌కతా, బెంగళూరు సహా దేశంలోని పలు ప్రాంతాల నుంచి ప్రయాణికులు కశ్మీర్ చేరుకున్నారు. "కశ్మీర్ ఇప్పుడు సురక్షితంగా ఉంది, షాపులు, సందర్శన స్థలాలు అన్నీ తెరిచే ఉన్నాయి" అని వారు స్వయంగా చెబుతున్నారు. "లోయ మళ్లీ పర్యటాకులతో కళకళలాడుతోంది. కశ్మీర్ పర్యటనకు రండి' అని స్థానిక టూర్ ఆపరేటర్లతో పాటు ప్రభుత్వం కూడా పిలుపునిస్తోంది. ప్రఖ్యాత దాల్ సరస్సు ఆదివారం ఉదయం మళ్లీ సందడిగా మారింది. పర్యాటకులు షికారాల్లో విహారాన్ని, స్థానిక ఆతిథ్యాన్ని తనివితీరా ఆస్వాదిస్తున్నారు. కశ్మీరీల ఆతిథ్యం గొప్పగా ఉందంటూ కొనియాడుతున్నారు. ఉగ్ర దాడితో పర్యాటకం దెబ్బతినకుండా చూసుకుందామంటూ పిలుపునిస్తున్నారు.

### 'ఛలో కశ్మీర్' నటుడు అతుల్ కులకర్ణి

కశ్మీర్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు బాలీవుడ్ నటుడు అతుల్ కులకర్ణి ముందుకొచ్చారు. 'చలో కశ్మీర్' అంటూ ఆయన ఆదివారం ఉదయం పహల్గాం చేరుకున్నారు. పెద్ద సంఖ్యలో పర్యాటకులు కశ్మీర్‌ను సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. "కశ్మీర్ పర్యటన ప్రణాళికలను రద్దు చేసుకుంటే ఉగ్రవాదులు అనుకున్నది నెరవేరుతుంది. అది జరగకూడదు. పర్యాటకులు కశ్మీర్‌కు రావాలి" అని ఎక్స్‌లో పిలుపునిచ్చారు. 'చలో కశ్మీర్', 'టెర్రరిజాన్ని ఓడించండి', 'ఫీట్స్ ఇన్ కశ్మీర్' అంటూ హ్యాష్‌టాగ్‌లు జోడించారు. ఉగ్రవాదాన్ని ఓడించాలనే సందేశంతో కశ్మీర్లో రెండు రోజుల పాటు పర్యటిస్తానని కులకర్ణి చెప్పారు. ఇలాంటి కార్యకలాపాలు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలు పరస్పరం అర్థం చేసుకోవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కశ్మీరీ జీవన విధానాన్ని అర్థం చేసుకోవడానికి ఆసక్తిగా ఉన్న తమిళనాడుకు చెందిన పర్యాటకుల బృందాన్ని పహల్గాంలో చూశానని, ఇలాంటి సంభాషణలు ప్రజల సన్నిహిత బంధాలను పెంపొందించడానికి, ఐక్యత, కరుణ సందేశాన్ని పంపడానికి కూడా సహాయపడతాయని ఆయన అన్నారు. పహల్గాంలోని బైసారన్ లోయలో మంగళవారం ఉగ్ర దాడి జరిగిన వెంటనే కశ్మీర్‌లోని హొటళ్లు, హౌస్ బోట్ల టూరిస్ట్ బుకింగ్స్‌లో 80 శాతం వరకు రద్దవడం తెలిసిందే. వేలాది మంది పర్యాటకులు కశ్మీర్‌లో పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకుని ప్రత్యేక విమానాలు, రైళ్లలో స్వస్థలాలకు చేరుకున్నారు.

### ఉగ్ర లక్ష్యం నెరవేర నీయొద్దు

"దుర్గా పూజ తర్వాత కశ్మీర్ పర్యటనకు బుకింగ్స్ చేసుకున్నాం. దాడితో షాకయ్యాం. కానీ స్థానికులతో మాట్లాడాక వెళ్లొచ్చని నిర్ధారించుకున్నాం. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో కశ్మీర్‌ను కచ్చితంగా పర్యటించాలనే వచ్చాం. భయపడి ఆగిపోతే ఉగ్రవాదుల లక్ష్యాన్ని నెరవేర్చిన వాళ్లమవుతాం అనిపించింది. అందుకే వచ్చాం' అని కోల్‌కతా నుంచి వచ్చిన ఓ యువతి తెలిపారు. "ఇప్పుడు కశ్మీర్ సురక్షితంగా ఉంది. గుల్మార్గ్, సోన్‌మార్గ్, తరువాత పహల్గాం కూడా వెళ్లాలనుకుంటున్నాం. కశ్మీర్ భారత్‌లో భాగం. మనం కశ్మీర్ సందర్శించడం స్థానికులకు సాయం చేసినట్టవుతుంది. అవసరముంది" అఈ విషాద సమయాల్లో మనమంతా ఒక్కటని చాటాల్సినని మరో యువకుడు నొక్కి చెప్పారు. "మేం దాడి తర్వాతే వచ్చాం. ఇప్పుడిక్కడ అంతా సాధారణంగానే ఉంది. చల్లటి వాతావరణాన్ని ఎంజాయ్ చేశాం' అని బెంగళూరుకు చెందిన దంపతులు చెప్పారు.

# మలబారు యాత్ర



వైకోం మహమ్మద్ బషీర్ తమ ఇంటిముందున్న వంగమామిడి చెట్టుకింద కూర్చుని రాసేవారట. ఆ చెట్టు గాలిని పీల్చే 'మా తాతకో ఏనుగుండేది', 'చిన్ననాటి నేస్తం', 'గోడలు' లాంటి ఆయన రచనలు ఊపిరి పోసుకున్నాయి. బషీర్ అభిమానులకు ఆ చెట్టును చూడటం గొప్ప సంతోషం. అంతేనా? ఆయన విన్న గ్రామ్‌ఫోన్ రికార్డు, ఆయన సేదతీరిన ఆరాం కుర్చీ కూడా ప్రత్యేకమే. బషీర్‌ను ఆయన జన్మించిన బేపూర్‌ను బట్టి బేపూర్ సుల్తాన్ అంటారు. ఆయన వస్తువులు, ఆయన జీవితాన్ని తెలియజెప్పే విశేషాలతో ఆ ఊళ్లో కేరళ ప్రభుత్వం ఒక మెమోరియల్ నిర్మిస్తోంది. బషీర్ క్లాసిక్ అయిన 'ప్రేమలేఖనం' నవలలో దంపతులు తమ చిన్నారికి పెట్టుకున్న ఆకాశమిఠాయి పేరునే ఈ స్మారక కేంద్రానికి ఉంచారు. ఒక రచయితకు మెమోరియల్ నిర్మించడం దానికదే విశేషమే అయినా, నిత్య సాహిత్య రాష్ట్రమైన కేరళ తన సాహిత్య స్పృహను మరో స్థాయికి తీసుకెళ్లింది. రచయితల మెమోరియల్స్‌ను కలుపుతూ దేశంలోనే తొట్టతొలి సాహిత్య యాత్రకు శ్రీకారం చుడుతోంది. 'మలబార్ లిటెరరీ టూరిజం సర్క్యూట్' పేరుతో ఈ యాత్ర కోళికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాలను కవర్ చేస్తుంది. మలయాళ సాహిత్యంలో ప్రాచీన కవిత్రయంలో ఒకరిగా పిలిచే, ఆధునిక మలయాళ సాహిత్య పితామహుడిగానూ కొలిచే 16వ శతాబ్దపు కవి, భాషావేత్త తుంచాత్తు రామానుజన్ ఎలుత్తాచ్చన్ గ్రామమైన తుంజన్ పరంబు మలబారు ప్రాంతంలోనే ఉంది. విజయదశమి రోజున చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల అక్షరాభ్యాసం కోసం ఈ గ్రామాన్ని దర్శించుకుంటారు. ఈ మలబారు ప్రాంతంలోనే జ్ఞానపీఠ పురస్కార గ్రహీత ఎం.టి.వాసుదేవన్ నాయర్‌బీ రచయిత, కార్టూనిస్ట్ ఒ.వి.విజయన్‌బీ ప్రఖ్యాత యాత్రాసాహిత్య కర్త ఎస్.కె.పొట్టెక్కాట్‌బీ మరో కవి, జ్ఞానపీఠ గ్రహీత అఖితం అచ్యుతన్ నంబూద్రి లాంటివారి స్మారక కేంద్రాలు ఏర్పాటవుతున్నాయి. ఇవి భిన్న దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. వాటన్నింటినీ అభిమానులు కలయదిరిగేలా, రచయితల పుస్తకంలో ప్రాణం పోసుకున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా అనుభవించేలా, మానవ ఉద్వేగాలన్నీ కాగితాల్లోకి ఎలా బదిలీ అయ్యాయో తెలుసుకునేలా కేరళ పర్యాటక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. 2021లోనే ఈ ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులు జరపగా, ఈ సంవత్సరం మధ్యకల్లా దీన్ని ప్రారంభించే అవకాశం ఉంది. కోళికోడ్‌ను యునెస్కో భారతదేశ తొట్టతొలి సాహిత్య నగరంగా గుర్తించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ వల్ల ఆ నగర ఘనత మరింతగా ఇనుమడిస్తుంది. లండన్‌లోని షేక్‌స్పియర్ స్మారక కేంద్రాన్ని ఏటా పాతిక లక్షల మంది సందర్శిస్తారు. యూకేలో భిన్న లిటెరరీ సర్క్యూట్స్, వాటికి తగిన ఏర్పాట్లు ఉన్నాయి. దక్షిణ అమెరికాలోని కొలంబియాలో మ్యూజియంగా మార్చిన గాబ్రియేల్ గార్సియా మార్క్వెజ్ ఇల్లు, ఆయన చదివిన పాఠశాల, ఆయన వెళ్లిన గ్రంథాలయం... ఇలా ఆయన 'వన్ హండ్రెడ్ ఇయర్స్ ఆఫ్ సాలిట్యూడ్'కు ప్రేరణగా నిలిచిన అన్ని ప్రదేశాలను కలుపుతూ ప్రయాణించవచ్చు. ప్రముఖ మలయాళ సాహిత్యకారులకు కూడా జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు ఉంది. వీళ్ల రచనలు భిన్న భారతీయ భాషలతో పాటు, ఆంగ్లం, ఇతర ప్రపంచ భాషల్లోకి అనువాదమయ్యాయి. దానికి తగ్గ ఉత్సాహం, ప్రోత్సాహం అక్కడ ఉన్నాయి. అందుకే సందర్శకులు భిన్న ప్రాంతాల నుంచి వచ్చే అవకాశం ఉంది. మరి తెలుగు రచయితల పరిస్థితి ఏమిటి? ముందు తెలుగు రచయితలను తెలుగువాళ్లకు పరిచయం చేయడమే పెద్ద సవాలు కావొచ్చు. వైజాగ్ వైపు వెళ్లే కొందరు సాహిత్యాభిమానులు ప్రత్యేకించి భీమిలి వెళ్లొస్తారు చలం ఇంటి కోసం. విజయనగరం వైపు పోయేవాళ్లు గురజాడ గృహాన్ని దర్శించవచ్చు. అదే విశాఖపట్నానితో ముడిపడిన శ్రీశ్రీ, రావిశాస్త్రిలను ముడేస్తూ, అటుగా శ్రీకాకుళంలోని కథానిలయంతో కరచాలనం చేసేలా ఉత్తరాంధ్ర సాహితీయానం చేయగలిగితే ఎలా ఉంటుంది? పోతన, దాశరథి, కాళోజీ లాంటి వాళ్లను తలుచుకోగలిగే వరంగల్ సాహిత్య టూర్ ఎందుకు ఉండకూడదు? రచయితలను ప్రాంతాల వారీగానో, జిల్లాల వారీగానో అనుసంధానం చేసే సాహిత్య టూర్లను ఆశించడం తెలుగు నేల మీద మరీ అత్యాశా? కానీ ఎంతమంది రచయితలకు మెమోరియల్స్ ఉన్నాయి? కనీసం విగ్రహాలైనా ఉన్నాయా? కువెంపు విమానాశ్రయం (శివమొగ్గ) అని కన్నడవాళ్లు పెట్టుకున్నట్టుగా తెలుగు నేల మీద అలా ఒక రచయితకు గౌరవం దక్కుతుందా? ప్రాచీన ప్రపంచంలో ఈజిప్టులోని అలెగ్జాండ్రియా లైబ్రరీ ఒక జ్ఞానధామం. క్రీ.పూ. మూడో శతాబ్దానికి చెందిన ఇది ఆ కాలపు గొప్ప పండితులందరికీ నిత్య సందర్శనా స్థలం. అమెజాన్ కంపెనీ తన వర్చువల్ అసిస్టెంట్‌ను ప్రారంభించినప్పుడు దాని పేరును అలెగ్జాండ్రియాకు నివాళిగా ఎన్నుకుంది. అట్లా 'అలెక్సా' చాలామంది జీవితాలకు చేరువైంది. సాహిత్యంతో పరిచయం లేదనుకునేవాళ్లు కూడా దాని ఫలాలను ఇంకో రూపంలో అనుభవిస్తూనే ఉంటారు. 'పోషణ, ఆవాసం, సాహచర్యం తర్వాత ఈ ప్రపంచంలో మనకు అత్యంతగా కావాల్సింది కథలు' అంటాడు ఫిలిప్ పుల్‌మాన్. 'రచయితలో కన్నీళ్లు లేకపోతే పాఠకుడిలో కన్నీళ్లు లేవు. రచయితలో ఆశ్చర్యం లేకపోతే పాఠకుడిలో ఆశ్చర్యం లేదు' అంటాడు రాబర్ట్ ఫ్రాస్ట్. రచయితలో ఉన్నదే పాఠకుడికి అందుతుంది. రచయితలో ఉన్నదంతా కూడా పాఠకుడికి బదిలీ అవుతుంది. సాహిత్యం అనేది మన అంతరాత్మలను వెలిగించే అదృశ్య దివ్వె. అందుకే సాహిత్య సృష్టికర్తలను తలుచుకునే ఏ ప్రయత్నం అయినా ప్రాధాన్యత కలిగినదే, దానికోసం తీసుకునే ఏ చొరవైనా విలువైనదే!

# పంచాయతీల బలోపేతానికి చర్యలేవి?




ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్ కాగా, రెండవది ఆంధ్రప్రదేశ్. ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో స్థానిక సంస్థల పరిపుష్టం చేయడానికి 73 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు. దీనిని 1993, ఏప్రిల్ 24 నుంచి అమలు చేయడం జరిగింది. భారత ప్రభుత్వం అధికారికంగా 2010 నుండి ప్రతి ఏటా ఈ రోజు 'జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం' గా నిర్వహించడం జరుగుతుంది. ఈ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగం 9వ భాగంలో పంచాయతీల పేరుతో ఒక కొత్త అధ్యయనం చేర్చి అధికరణ 243ఎ నుండి 243ఒ వరకు నిబంధనలు పొందుపరిచారు. అదే విధంగా రాజ్యాంగంలో 11 షెడ్యూల్ అదనంగా చేర్చి, పంచాయతీరాజ్ సంస్థలు నిర్వర్తించాల్సిన 29 విధులను కూడా పొందుపరచారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో40వ అధికరణం ఆచరణీయ కార్యక్రమానికి నిదర్శనంగా పంచాయితీ రాజ్ వ్యవస్థను పేర్కొనవచ్చు. 73వ రాజ్యాంగ సవరణ పంచాయతీ వ్యవస్థకు రాజ్యాంగపరమైన హోదా కల్పించడం జరిగింది. దీనిని మొదట అమలుపరిచిన రాష్ట్రం మధ్యప్రదేశ్. గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో మండల పంచాయతీ, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. వీటి సభ్యులందరూ ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. పంచాయతీరాజ్ వ్యవస్థ మౌలిక విభాగం గ్రామం. గ్రామస్థాయిలో గ్రామసభలు రాష్ట్ర శాసనసభ నిర్దేశించిన విధంగా నిర్వహించబడతాయి. గ్రామసభలు గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించి ఆమోదిస్తాయి. గ్రామపంచాయతీ పౌరసరఫరాల కల్పన, మంచినీటి సరఫరా, పరిశుభ్రత, వీధిదీపాల నిర్వహణ, రోడ్లు, జననమరణాలు నమోదు, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం లాంటి అనేక అంశాలను నిర్వహించడం జరుగుతుంది. పంచాయతీ వ్యవస్థ ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్లి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషించినా, క్షేత్ర స్థాయిలో అనేక వైఫల్యాలను చవిచూడడం జరుగుతున్నది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామసభలే నిర్వహించాలి. కానీ ఆచరణలో జరగడం లేదు. ఆర్థిక వనరుల కొరత స్థానిక సంస్థల స్ఫూర్తిని నీరుగారుస్తున్నాయి. మహిళలకు బలహీనవర్గాల వారికి చట్టపరంగా సముచిత ప్రాధాన్యత కల్పించినప్పటికీ ఆచరణలో ఆశించినమేరకు తమ ఉనికిని చాటుకోలేకపోతున్నారు. దీనికిగల కారణం తరతరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయాలు, కుల వ్యవస్థ, పురుషాధిపత్యం అని పేర్కొనవచ్చు. పేదరికం, నిరక్షరాస్యత, రాజకీయ చైతన్యం లేకపోవడం వల్ల స్థానిక సంస్థల పనితీరుకు అడ్డంకిగా మారుతున్నాయి. పంచాయతీరాజ్ చట్టాన్ని అమలులో రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వడం వలన కూడా రాష్ట్రప్రభుత్వాలు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం, ఆర్థిక సంఘం సిఫార్సులను కూడా బేఖాతరు జరుగుతుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలోనీ లోపాలను సవరించి మరిన్ని అధికారాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 రూపొందించడం జరిగింది. ఆచరణలో మాత్రం పటిష్టంగా ముందుకుపోవడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గత సంవత్సర కాలంనుంచి పంచాయతీ ఎలక్షన్లు జరగడం లేదు. దీంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కూడా రాక పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతున్నది. 11వ షెడ్యూల్లో పొందుపరిచిన అంశాలను పూర్తిగా స్థానిక సంస్థలకు బదిలీ జరగకపోవడం వలన వాటి పనితీరు దెబ్బ తింటున్నది. గ్రామస్థాయిలో ప్రభుత్వం నెలకొల్పిన అనేక సంఘాలు, కమిటీలు సమాంతర వ్యవస్థలుగా మారి పంచాయతీలను బలహీనపరిస్తున్నాయి. ఈ మధ్య పంచాయతీ పాలకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న రాజకీయ జోక్యం వలన పాలకవర్గం ప్రభుత్వ ప్రతినిధులకు అనుచరులుగా మారి పంచాయతీల స్వతంత్రను దెబ్బ తీస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల పనితీరును బలోపేతం చేయడానికి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిత్వ శాఖ పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా దేశంలో ప్రతి జిల్లాలో జిల్లా ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేసి, పంచాయితీలకు అన్ని అధికారుల బదిలీ చేసి రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయ నిధులను కేంద్రం మంజూరు చేయాలన్నది. పంచాయతీలకు పలు అంశాలపై పన్నులు విధించే అధికారం కల్పించాలని, ఇ - పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది. అదే విధంగా రెండో పరిపాలనా సంస్కరణల సంఘం కూడా అనేక సూచనలు చేసింది. ఇది స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ స్వయం ప్రతిపత్తి కల్పించడమే కాకుండా, స్థానిక సంస్థలకు జవాబుదారీగా ఉన్నాయి. వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు పరచి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. అప్పుడే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుంది.

చారిత్రకంగా భారతదేశంలో మొట్టమొదట చోళుల పరిపాలన వ్యవస్థ 'స్వయం పరిపాలన'కు నాంది పలికింది. స్వాతంత్ర్య అనంతరం మన దేశంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా స్థానిక స్వపరిపాలన కోసం మూడంచెల 'పంచాయతీరాజ్ వ్యవస్థ'ను ఏర్పాటు చేయడం జరిగినది. ఇది కిందిస్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుంది. అదే విధంగా స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష వేదికగా నిలిచింది. భారత దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే.. గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని ఆకాంక్షిస్తూ భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 1952లో సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్ని(సిడిపి) ప్రారంభించింది. తదుపరి జాతీయ విస్తరణ సేవ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం లేకపోవడంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమం, జాతీయ విస్తరణ సేవాపథకం క్షేత్రస్థాయిలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయాయి. వీటి అమలు విధానాన్ని అధ్యయనం చేసి వాటిని మరింత పటిష్టం చేయడానికి అవసరమైన సూచనల కోసం భారత ప్రభుత్వం 1957లో బల్వంతరాయ్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ సూచించిన ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానమే నేటి మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థకు దారితీసింది. తదుపరి అనేక కమిటీల సిఫార్సుల మేరకు బలమైన మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను

## ఈవీ రంగానికి పెట్టుబడుల వరద..

### వచ్చే ఐదేళ్లలో 3.4 లక్షల కోట్లు వచ్చే అవకాశం



కొలియర్స్ ఇండియా అనే కన్సల్టింగ్ సేవల సంస్థ ఇటీవల ఓ నివేదికను వెల్లడించింది. దేశంలో ఈవీ పరిశ్రమ ప్రగతిని వివరించింది. ఆ రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. దాని ప్రకారం వచ్చే ఆరేళ్ల అంటే 2030 నాటికి దేశంలోని ఈవీ, అనుబంధ పరిశ్రమలలో రూ.3.4 లక్షల పెట్టుబడులు రానున్నాయి. ఈ రంగంలో స్థిరమైన ప్రగతి కనిపిస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు నెమ్మదిగానే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 8 శాతం రేటుతో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈవీల విక్రయాలు పెరగడానికి మెరుగైన తయారీతో పాటు చార్జింగ్ సదుపాయాల కల్పించాలి. ధరలలో అంతరాలను తగ్గించాలి. దేశంలో 2030 నాటికి అమ్ముడయ్యే వాహనాలలో 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దానికి ప్రకారం దాదాపు 8 కోట్ల ఈవీలు అమ్ముడుకావాలి. ప్రస్తుతానికి ఈ వాటా కేవలం 8 శాతం మాత్రమే ఉంది. ఇప్పటి వరకూ విక్రయించిన ఈవీలను 50 లక్షలు



దాటలేదు. ఈ ఏడాది మాత్రం 20 లక్షలు అమ్ముడవుతాయని అంచనా. ఈ ప్రకారం ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఆరేళ్లలో ఏడాదికి సగటున ఆరు రెట్లు సేల్స్ పెరగాల్సి ఉంది. అయితే ఇది కొంచెం కష్టమైన విషయమే. ఈవీ రంగంలో రాబోయే ఐదు నుంచి ఆరేళ్లలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు పెట్టనున్నారు. ఇవి రియల్ ఎస్టేట్ అవకాశాలను, పారిశ్రామిక, గిడ్డంగుల రంగానికి ప్రోత్సాహం అందించనుంది. భూసేకరణను వేగవంతం చేయడం, లిథియం- అయాన్ బ్యాటరీలతో సహా ఈవీ మరియు ఓఈ తయారీ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేసే అవకాశం ఉంది. సబ్సిడీలు, పన్ను రాయితీలు, దేశీయంగా ఉత్పాదన, చార్జింగ్ మౌలిక సదుపాయాలు వంటి విషయాలను ఈవీల విక్రయాలకు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వీటి ద్వారానే 2030 నాటి లక్ష్యాలన్ని చేరుకోగలిగే అవకాశం లభిస్తుంది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ శరవేగంగా విస్తరిస్తోంది. నిత్యం అనేక కంపెనీల వాహనాల విడుదలవుతున్నాయి. అతి పెద్ద జనాభా ఉన్న మన దేశంలో అనుకున్న స్థాయిలో వీటి విక్రయాలు జరగడం లేదు. ముఖ్యంగా చార్జింగ్ స్టేషన్లు సరిపడినన్ని లేకపోవడమే దీనికి ప్రధానం కారణం. అలాగే మామూలు వాహనాలతో పోల్చితే వీటి ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. అక్కడక్కడా ఈవీల నుంచి పొగలు, మంటలు రేగుతున్నట్టు వస్తున్న వార్తలు కూడా వీటి కొనుగోలు వేగంగా పెరగకపోవడానికి కారణమవుతున్నాయి.

# ఇక ఏఐ లవ్..!

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో.. లేని వ్యక్తులతో నేరుగా మాట్లాడే అవకాశం**

**ఇందుకోసమే పుట్టుకొస్తున్న ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు**

**ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే యాప్‌లు 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లు**

**ఈ ఒక్క వ్యాపారంలోనే దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం**

**2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం**

**అందంగా ఉండే ఇలాంటి కృత్రిమ బంధాలతో అనర్థాలు**




ఒంటరితనం... మౌనం... వేదన... ఆలోచనలు.. ఇవి శత్రువులుగా మారి తినేస్తున్నప్పుడు... ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని తమని తాము శిక్షించుకునే స్థాయికి చేరుకుంటున్నారు వ్యక్తులు. ఒక్కరైనా ఓదార్పు అవుతారేమో, తమ బాధలను, భావాలను పంచుకుంటారేమోనని ఎదురుచూసే వారికి ఇన్నాళ్లూ నిరాశే మిగిలింది. అలాంటి వారి చుట్టూ అలుముకున్న ఆ చీకటిలో 'కృత్రిమ మేధ' ఇప్పుడు చిరు దీపంలా వెలుగుతోంది. ఒంటరి బతుకులకుతోడవుతోంది. వారి కన్నీరును తుడిచి నవ్విస్తోంది. కవ్విస్తూ కబుర్లు చెబుతోంది. చివరకు వారినే వశం చేసుకుని ఆడిస్తూ, మెల్లగా ఆలోచనలను నియంత్రిస్తూ... చివరకు వినాశనాన్ని సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 'ఆర్టిఫిషియల్ గర్ల్‌ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. చాట్‌బాట్‌తో మానసిక సంబంధాన్ని ఏర్పరచుకునే వ్యక్తులు మునుపటికంటే ఎక్కువ ఒంటరితనంలోకి వెళ్లిపోతారు. ఏఐ వారి మనసును బంధించి, ఆలోచించే విధానాన్ని స్వాదీనపరుచుకుంటుంది. ఇది చాలా ప్రమాదకరం' - ఎరిక్ స్మిత్, గూగుల్ మాజీ సీఈవో

### ఏఐ గర్ల్‌ఫ్రెండ్.. బాయ్ ఫ్రెండ్...

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నయా సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. ఓ ఫోన్ల కంపెనీకి చెందిన సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, బడ్స్, ఇలా అన్నింటిలోనూ ఓ వాయిస్ అసిస్టెంట్ ఉంటుంది. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ ఇదేరకమైన వాయిస్ వినిపిస్తుంది. దీనికే ఒకప్పుడు ఆశ్చర్యపడ్డ మనకు... ప్రస్తుతం 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ (ప్రేయసి), ఏఐ బాయ్ ఫ్రెండ్ (ప్రియుడు) వర్చువల్ హస్బెండ్, డిజిటల్ ఫ్రెండ్ కమ్యూనిటీ, హెూలోగ్రాఫిక్ కంపానియన్' అనే పేర్లతో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా తయారైన భాగస్వామితో వ్యక్తిగత బంధం ఏర్పడుతోంది. ఈ 'ఏఐ లవర్స్' యాప్‌లు కూడా చాట్ జీపీటీ, ఇతర ఏఐ టూల్స్ మాదిరిగానే పని చేస్తాయి. కాకపోతే వీటి ఉద్దేశం వేరు.

### వ్యాపార వస్తువులా...

చాట్ జీపీటీ సమాచారం ఇవ్వడానికిఉంటే... ఏఐ లవర్ చాట్‌బాట్స్ మాత్రం మనిషికి దగ్గరై, ఒంటరితనాన్ని దూరం చేస్తాయి. వీటిని వాడాలంటే కచ్చితంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా భారతీయ కరెన్సీ ప్రకారం నెలకు రూ.800 నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండగా మన దేశంలో ఇవి ఇంకా తక్కువ ధరకే లభిస్తున్నాయి. డబ్బు కట్టడం ఆగిపోతే కృత్రిమ ప్రేమికులు కూడా కనిపించరు. అలాగని వదిలేయరు. డబ్బులు కట్టేలా ప్రేరేపిస్తారు. ఇందుకోసమే ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు పుట్టుకొచ్చాయి. వీటిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఇప్పటి వరకూ 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ ఒక్క వ్యాపారంలోనే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం ఆయా సంస్థలకు వస్తోందంటేనే ఇది ఎంత పెద్ద వ్యాపారమో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఈ వ్యాపారం 2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



### స్వప్నలోకంలో విహారం..

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా రకాల చాట్ బాట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని తమ వినియోగదారులకు చాట్ సర్వీసెస్ అందిస్తున్నాయి. మరికొన్ని వ్యక్తులను టార్గెట్ చేస్తున్నాయి. ఈ ప్రపంచంలోనే లేని ఓ ఊహాజనిత వ్యక్తితో మాట్లాడటమే ఏఐ లవర్‌సంస్కృతి. స్వప్న సుందరిని కళ్లముందు చూడటం వంటిదన్నమాట. ప్రపంచంలోనే లేని వ్యక్తి మనకు బదులిస్తుంటారు. మన మాటలకు స్పందిస్తారు. వారి మాటలతో తెలియకుండానే మనం ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాం. ఒంటరిగా జీవించే వ్యక్తులకు ఇవి బాగా ఉపయోగపడతాయి. వారి ఒంటరితనాన్ని దూరం చేయడంతో పాటు తమకు ఒకరు ఉన్నారనే భావన కలిగిస్తాయి.

### సహజత్వానికి భిన్నంగా..

నిజానికి ఇది వాస్తవిక జీవితానికి విరుద్ధం. ఇలాంటి చాట్ బాట్స్‌తో ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. మాట్లాడే క్రమంలో మన మనసును బంధించి ఆలోచించే విధానాన్ని దెబ్బతీసి తమ ఆదీనంలోకి తెచ్చుకుంటాయి. ఇవి ఒక వ్యక్తిలో అభద్రతా భావాన్ని పెంపొందిస్తాయి. తప్పు చేసినా దానిని ఒప్పు అని చెప్పి, అదే తప్పును మళ్లీ చేయించే అవకాశం ఉంది. వ్యక్తుల మధ్య దూరం పెరగడానికి కూడా కారణమవుతాయి. యుక్త వయసు పిల్లలు సైతం కృత్రిమబంధాలకు ఆకర్షితులవ్వడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. వాస్తవిక ప్రపంచానికి దూరంగా ఆర్టిఫిషియల్ గర్ల్ ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్‌తో బతకడం అనేది సరైన పద్ధతి కాదని, ఇలాంటి విషయాలకు అలవాటు పడితే మానసిక ఒత్తిడి(డిప్రెషన్)తో పాటు మానసిక స్థితి సైతం దెబ్బతినే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పాలనలోనూ కృత్రిమ మేధస్సు!

**21 ప్రభుత్వ విభాగాల్లో ఏఐ వినియోగానికి ఉన్న అవకాశాలపై మదింపు**

**ఐటీ శాఖ పరిధిలోని 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సర్కారు**

**అంతర్జాతీయంగా పాలన రంగంలో ఏఐ వినియోగం తీరుపై అధ్యయనం**

**ప్రభుత్వ విభాగాల అవసరాలకు సరిపోయే రీతిలో ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన**

**పాలనలో ఏఐ వినియోగంపై ఉద్యోగులకు అవగాహన, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు**




హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను మేళవించి ప్రజలకు త్వరితగతిన, సమర్థవంగా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సమాచార సాంకేతిక (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వ శాఖలు వెనుకంజలో ఉన్నాయనే విమర్శల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగానికి ఉన్న అవకాశాలపై కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంతో కూడిన అప్లికేషన్లు (యాప్‌లు) ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ బాధ్యతను ఐటీ శాఖకు అనుబంధంగా ఉన్న 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు అప్పగించింది.

**21 ప్రభుత్వ శాఖలతో వర్క్‌షాప్**

సాంకేతికత వినియోగం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన విధానాల రూపకల్పనలో పేరొందిన 'జేపీఏఎల్'(జమీల్ పావర్టీ యాక్షన్ లాబ్) రాష్ట్ర పాలనలో ఏఐ వినియోగం విషయంలో ప్రభుత్వంతో జట్టుకట్టింది. ఇటీవల 21 ప్రభుత్వ శాఖలకు చెందిన 'ఏఐ నోడల్ ఆఫీసర్ల'తో వర్క్‌షాప్ నిర్వహించింది. ఆయా ప్రభుత్వ విభాగాల పరిధిలోని సంక్లిష్ట అంశాలకు ఏఐ ద్వారా ఏ తరహాలో పరిష్కారాలు సాధ్యమనే కోణంలో లోతుగా మదింపు చేశారు. అంతర్జాతీయంగా పాలన, ప్రజాసేవలో ఏఐ ప్రభావం, వినియోగం, వివిధ దేశాలు, రాష్ట్రాలు ఏఐని వినియోగిస్తున్న తీరుపై ఈ వర్క్‌షాప్‌లో నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.

### ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా..

వివిధ ప్రభుత్వ శాఖల అవసరాలకు తగిన ఏఐ ఆధారిత యాప్‌లు, ఏ ప్రభుత్వ విభాగానికి ఏ తరహా యాప్‌లు అవసరమనే కోణంలో ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కసరత్తు చేస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల్లోని ఉద్యోగులకు కూడా ఏఐ పాలనలో ఏఐ వినియోగంపై అవగాహన కల్పించి, నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ శాఖల్లో దశలవారీగా ఏఐ సాంకేతికత వినియోగాన్ని పెంచేలా ఒక రోడ్‌మ్యాప్ రూపొందించే అంశంపై జేపీఏఎల్, ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కలసి పనిచేస్తున్నాయి.

### ఇప్పటికే పలు యాప్‌లు అందుబాటులోకి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ విజయోత్సవాల్లో భాగంగా రైతులు, యువత, మహిళలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 3 ఐటీ, ఏఐ ఆధారిత అప్లికేషన్లను విడుదల చేసింది. మరో అప్లికేషన్‌ను ప్రభుత్వమే వినియోగిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, అగ్రికల్చర్ డేటా ఎక్స్ఛేంజీ సంయుక్తంగా ఒక అప్లికేషన్ రూపొందించాయి. వేగంగా డేటా మార్పిడి, వ్యవసాయ ఆవిష్కరణలను ఈ యాప్ వేగవంతం చేస్తుంది. రైతులు రూ.లక్షలోపు రుణాలను గతంలో మాదిరిగా వారాల తరబడి కాకుండా రెండు రోజుల వ్యవధిలోనే పొందడం సాధ్యమవుతుంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో 'ది మిత్ర'పేరిట ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించింది. పిల్లల్లో మాదక ద్రవ్యాల వినియోగాన్ని ప్రాథమిక స్థాయిలోనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పసిగట్టేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. మాదక ద్రవ్య రహిత వాతావరణంలో పిల్లలు పెరిగేలా ఈ యాప్ తోడ్పడుతుంది. గ్రామీణ మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపు కోసం 'సన్మతి'యాప్ రూపొందించారు. ఏఐ వినియోగంపై సాధారణ పౌరుల్లో అవగాహన పెంచడంలోనూ ఈ యాప్ సాయపడుతుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, పథకం అమలు కోసం రూపొందించిన 'ఇందిరమ్మ యాప్'తో ప్రస్తుతం లబ్ధిదారుల పరిశీలన జరుగుతోంది. భవిష్యత్తులో ఈ యాప్ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో కీలకంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం

జేపీఏఎల్ సహకారంతో ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో అనేక ప్రతిపాదనలు అందాయి. ఏయే విభాగాల్లో ఏయే అంశాల్లో ఏఐ వినియోగం సాధ్యమవుతుందో పరిశీలిస్తున్నాం. 21 ప్రభుత్వ శాఖల నుంచి ప్రతిపాదనలు అందినా తొలిదశలో ఐదు శాఖలను ఎంపిక చేసి ఏఐ ఆధారిత అప్లికేషన్లు తయారు చేయాలని భావిస్తున్నాం. త్వరలో సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులతో ఈ అంశంపై ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

# విస్తరిస్తున్న డేటా సెంటర్లు.. భారీగా పెట్టుబడులు

### ఈ-టూవీలర్స్‌లోనూ పెద్ద కంపెనీలే..

హీరో మోటోకార్ప్, హెూండా, టీవీఎస్, బజాజ్, సుజుకీ, యమహా.. భారత ద్విచక్ర వాహన మార్కెట్లో ఈ కంపెనీలదే రాజ్యం. మారుమూల పల్లెల్లోనూ ఈ బ్రాండ్ల వాహనాలే దర్శనమిస్తాయి. సువిశాల భారతావని అంతటా ఇవి తమ నెట్‌వర్క్‌ను దశాబ్దాలుగా పెంచుకున్నాయి. విక్రయ శాలలే కాదు సర్వీసింగ్‌ను కూడా కస్టమర్లకు చేరువ చేశాయి. మాస్ మార్కెట్‌ను పూర్తిగా ఇవి చేతుల్లోకి తీసుకున్నాయంటే ఆశ్చర్యంవేయక మానదు.



హైదరాబాద్-,ఇంత బలమున్న ఈ దిగ్గజాలు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలోనూ పాగా వేస్తాయనడంలో సందేహం లేదు. ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ బజాజ్, టీవీఎస్ తమ సత్తా చాటుతున్నాయి. హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా వేగం పెంచి నవంబర్‌లో టాప్-5 స్థానానికి ఎగబాకింది. పెద్ద కంపెనీలే ఈ-టూవీలర్స్‌లోనూ అడ్డా వేస్తాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ఈ-టూవీలర్స్ పరిశ్రమ ఈ ఏడాది నవంబర్ 11 నాటికే 10,00,000 యూనిట్ల మైలురాయిని దాటింది.

### మళ్లీ హమారా బజాజ్..

2024 డిసెంబర్ తొలి వారంలో అమ్ముడైన ఎలక్ట్రిక్ టూ వీలర్స్‌లో టాప్-4 కంపెనీల వాటా ఏకంగా 82 శాతం ఉందంటే భవిష్యత్ ఎలా ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. మిగిలిన 18 శాతం వాటా కోసం దేశవ్యాప్తంగా 200లకుపైగా బ్రాండ్లు పోటీపడుతున్నాయి. భారత స్కూటర్స్ మార్కెట్లో ఒకప్పుడు రారాజులా వెలుగొందిన బజాజ్.. ఇప్పుడు ఎలక్ట్రిక్ చేతక్ రూపంలో స్కూటర్స్ విభాగంలోకి రీఎంట్రీ ఇచ్చి హమారా బజాజ్ అనిపించుకుంటోంది. డిసెంబర్ తొలివారంలో బజాజ్ 4,988 యూనిట్లతో తొలి స్థానంలో నిలిచింది. టీవీఎస్ మోటార్ కంపెనీ 3,964 యూనిట్లతో రెండవ స్థానంలో ఉంది. ప్రస్తుతం ఈ రెండు కంపెనీల మధ్యే పోటీ తీవ్రంగా ఉంది. ఓలా 3,351, ఏథర్ ఎనర్జీ 2,523 యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఓలా అమ్మకాలు అక్టోబర్‌లో 41,775 యూనిట్ల నుంచి నవంబర్‌లో 29,191 యూనిట్లకు పడిపోయింది. దేశవ్యాప్తంగా ఈ కంపెనీ వాహనాల నాణ్యతపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండడం గమనార్హం.

### పెద్ద కంపెనీల మధ్యే పోటీ..

తదుపరితరం చేతక్‌ను డిసెంబర్ 20న ప్రవేశపెట్టేందుకు బజాజ్ రెడీ అయింది. 2019-20లో కేవలం 212 యూనిట్లు విక్రయించిన బజాజ్.. 2020-21లో 1,395 యూనిట్లు, ఆ తర్వాతి ఏడాది 8,187, 2022-23లో 36,260 యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఆ తర్వాతి ఆర్థిక సంవత్సరంలో 1,15,702 యూనిట్లను సాధించింది. 2024-25 ఏప్రిల-నవంబర్‌లో 1,34,167 యూనిట్లు రోడ్డెక్కాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ 2023 జనవరిలో 10,465 యూనిట్ల సేల్స్ నమోదు చేసింది. ఏడాదిలోనే ఈ సంఖ్య 47 శాతం పెరిగింది. 2024 నవంబర్‌లో ఈ కంపెనీ 26,971 యూనిట్ల అమ్మకాలను దక్కించుకుంది. ఈ నెలలోనే విదా వీ2 మోడల్‌ను ఆవిష్కరించిన హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా ఈ-టూవీలర్స్‌లో పట్టు సాధిస్తోంది. ఈ కంపెనీ 2023 జనవరిలో 157 యూనిట్లు విక్రయించింది. 2024 జనవరిలో ఈ సంఖ్య 1,495కు చేరుకుంది. నవంబర్‌లో ఏకంగా 7,309 యూనిట్ల అమ్మకాలను సాధించి టాప్-5 స్థానాన్ని అందుకుంది.

### క్యూలో మరిన్ని దిగ్గజాలు..

2025 తొలి త్రైమాసికం నుంచి నేను సైతం అంటూ హెూండా మోటార్‌సైకిల్, స్కూటర్ ఇండియా రెడీ అవుతోంది. యాక్టివా-ఈ, క్యూసీ1 మోడళ్లను కంపెనీ భారత మార్కెట్లో ఇటీవలే ఆవిష్కరించింది. 2025 జనవరి 1 నుంచి బుకింగ్స్ స్వీకరిస్తారు. ఫిబ్రవరి నుంచి డెలివరీలు ప్రారంభం అవుతాయని కంపెనీ ప్రకటించింది. సంస్థకు దేశవ్యాప్తంగా 6,000 పైచిలుకు సేల్స్, సర్వీస్ టచ్‌పాయింట్స్ ఉన్నాయి. 2025లో 1,00,000 యూనిట్ల ఈ-స్కూటర్స్ తయారు చేయాలని లక్ష్యంగా చేసుకుందంటే కంపెనీకి ఉన్న ధీమా అర్థం చేసుకోవచ్చు. మరోవైపు సుజుకీ, యమహా ఎంట్రీ ఇస్తే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన పరిశ్రమ సరికొత్త రికార్డుల దశగా దూసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. యమహా ఇప్పటికే హైబ్రిడ్ టూ వీలర్స్ తయారు చేస్తోంది. సుజుకీ నియో ఎలక్ట్రిక్ టూ వీలర్ కొద్ది రోజుల్లో రంగ ప్రవేశం చేయనుంది.

# మామ్2.. ఖుషీకి అగ్నిపరీక్ష, లెగసీకి కొత్త అధ్యాయం



దాదాపు తొమ్మిదేళ్ల క్రితం రిలీజైన మామ్ మూవీ బాలీవుడ్‌లో భావోద్వేగ ప్రధాన చిత్రంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా శ్రీదేవి తన కెరీర్‌లో అత్యంత ప్రశంసలు అందుకున్న ప్రదర్శనగా ఈ సినిమా నిలిచింది. ఇప్పుడదే సినిమాకి సీక్వెల్ రూపంలో మామ్2 సెట్స్‌పైకి రావడంతో, ఫ్రాంచైజ్‌పై మళ్లీ ఆసక్తి పెరిగింది. అయితే ఈసారి ఫోకస్ పూర్తిగా కొత్త తరం వైపు మళ్లింది. లవ్ యాపా సినిమాలోని యాక్టింగ్ కు విమర్శలు మామ్2లో మెయిన్ లీడ్ గా శ్రీదేవి చిన్న కూతురు ఖుషీ కపూర్ కనిపించనుంది. ఇప్పటికే బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమెకు ఇది అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ గా భావిస్తున్నారు. ఖుషీ గత సినిమా లవ్ యాపా రిలీజ్ టైమ్ లో ఆమె యాక్టింగ్ పై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. స్క్రీన్ ప్రెజెన్స్, ఎక్స్‌ప్రెషన్స్ విషయంలో ఇంకా ఇంప్రూవ్‌మెంట్ అవసరమని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో మామ్2 ఆమె కెరీర్‌కు నిజమైన టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్న చర్చ మొదలైంది. భావోద్వేగంతో పాటు బలమైన న్యాయపరమైన కథనం ఉండే ఈ ఫ్రాంచైజ్‌లో ఆమె పెర్ఫార్మెన్స్ ఆడియన్స్ అంచనాలను అందుకోగలదా అన్నది ఆసక్తికరంగా మారింది.



## బోనీ కపూర్ ఎమోషనల్ డెసిషన్

ఇదే సమయంలో నిర్మాతగా బోనీ కపూర్ తీసుకున్న నిర్ణయం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. తన భార్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన సినిమాకి సీక్వెల్ రూపొందించడం ఒకవైపు భావోద్వేగపూరిత నిర్ణయం అయితే, మరోవైపు వ్యూహాత్మక అడుగుగా కూడా చూడవచ్చు. మామ్ బ్రాండ్‌కు ఉన్న ఎమోషనల్ వాల్యూని కొనసాగిస్తూ, ఈ జెనరేషన్ హీరోయిన్ తో ఫ్రాంచైజ్‌ను విస్తరించాలనే ఆలోచన స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం సీక్వెల్ మాత్రమే కాదు, ఒక లెగసీని కొత్త దిశలో నడిపించే ప్రయత్నం అని ఇండస్ట్రీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## పోలికలు తప్పవు

అయితే, ఈ ప్రాజెక్ట్ ముందున్న అతిపెద్ద సవాలు పోలికల ఒత్తిడి. శ్రీదేవి లాంటి లెజెండరీ నటి చేసిన సినిమాను ఇప్పుడు వేరే వారు చేస్తున్నప్పుడు కంపేరిజన్ ఆటోమేటిక్ గా వస్తుంది. ఆమె సృష్టించిన ఎమోషనల్ ఎఫెక్ట్ ప్రేక్షకుల మదిలో ఇంకా సజీవంగానే ఉంది. అలాంటి నేపథ్యంలో ఖుషి నటనను అదే ప్రమాణాలతో కొలవడం సహజం. ఫ్రాంచైజ్‌కు ఉన్న వారసత్వం ఒకవైపు బలం అయితే, మరోవైపు అదే అంచనాల భారంగా మారే అవకాశమూ ఉంది. కాబట్టి మామ్2 సక్సెస్ కేవలం గత జ్ఞాపకాలపై ఆధారపడదు. కథనం బలం, దర్శకత్వ దృష్టి, ముఖ్యంగా ఖుషి ప్రదర్శన.. ఈ మూడు అంశాలపై ఫలితం ఆధారపడనుంది. లెగసీని గౌరవిస్తూ, కొత్త అధ్యాయాన్ని విజయవంతంగా ప్రారంభించగలిగితేనే ఈ సీక్వెల్ నిజమైన అర్థంలో సక్సెస్‌గా నిలుస్తుంది. లేదంటే, ఇది కేవలం ఎమోషనల్ ఎక్స్‌పెరిమెంట్‌గానే మిగిలిపోవచ్చు.




# డిజిటల్ యుగంలో కమల్- రజినీ 'ఫిల్మ్' సాహసం!

తమిళ సినీ ప్రపంచంలో అత్యంత చర్చనీయాంశంగా మారిన కమల్‌హాసన్, రజినీకాంత్ రీయూనియన్ ప్రాజెక్ట్ ఇప్పుడు మరో ఆసక్తికరమైన మలుపు తీసుకుంది. ప్రస్తుతానికి ఖ×=ఖగా పిలుస్తున్న ఈ సినిమాను పూర్తిగా సంప్రదాయ ఫిల్మ్ కెమెరాలతో తెరకెక్కించే యోచనలో డైరెక్టర్ నెల్సన్ ఉన్నారన్న సమాచారం ఇండస్ట్రీలో పెద్ద చర్చకు దారితీసింది. డిజిటల్ ఆధిపత్యం కొనసాగుతున్న ఈ రోజుల్లో మళ్లీ ఫిల్మ్ రీల్స్ వైపు తిరగడం కేవలం టెక్నికల్ డెసిషన్ మాత్రమే కాదు, దాన్నొక వింటేజ్ స్టేట్‌మెంట్‌గా కూడా భావిస్తున్నారు. నాస్టాల్జిక్ మూడ్ ను తీసుకురావాలని ప్రయత్నం 80స్, 90స్ కాలంలో సినిమాలు పూర్తిగా ఫిల్మ్‌పై తెరకెక్కేవి. ఆ కాలపు విజువల్ టెక్చర్, నేచురల్ గ్రెయిన్, లైట్ ఫాల్ ఆఫ్, కలర్ డెప్త్.. ఇవన్నీ కలిపి ఒక ప్రత్యేకమైన నాస్టాల్జిక్ అనుభూతిని కలిగించేవి. అదే మూడ్‌ను తిరిగి స్క్రీన్‌పైకి తీసుకురావాలన్న ప్రయత్నంగా ఈ నిర్ణయాన్ని చూడొచ్చు. ముఖ్యంగా కమల్, రజనీ లాంటి లెజెండ్స్‌తో ఈ ప్రయోగం చేయడం ఆ జెనరేషన్‌కు ఒక భావోద్వేగ అనుసంధానాన్ని సృష్టించే అవకాశం ఉంది. అనుకున్నంత ఈజీ కాదు అయితే, ఈ వింటేజ్ ప్రయత్నం అంత సులభం కాదు. ఫిల్మ్‌పై షూటింగ్ అంటే ఖర్చు ఎక్కువ, ప్రతి షాట్‌కు పరిమిత అవకాశాలు, రీటేక్స్ ఖర్చు, అలాగే ప్రాసెసింగ్ టైమ్ నుంచే ఎన్నో సవాళ్లు ఉంటాయి. డిజిటల్‌లో లభించే ఇన్‌స్టంట్ మానిటరింగ్, ఈజీ ఎడిటింగ్ ఫ్లెక్సిబిలిటీ ఇక్కడ ఉండదు. పోస్ట్ ప్రొడక్షన్ దశలో కూడా సమయం, ఖచ్చితత్వం మరింత అవసరం అవుతుంది. ప్రస్తుత ప్రొడక్షన్ సిస్టమ్ బాగా



వేగవంతమైన నేపథ్యంలో ఈ విధానం ఎంతవరకు ప్రాక్టికల్‌గా ఉంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక సినిమాటోగ్రఫీ పరంగా చూసుకున్నా కూడా ఈ డెసిషన్ మరింత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్ రాజీవ్ మెనన్ లాంటి వ్యక్తి ఫిల్మ్ ఫార్మాట్‌ను ఎంచుకుంటే, అది కేవలం స్టైల్ కోసం కాదని, ఒక ప్రత్యేక విజువల్ లాంగ్వేజ్ కోసమని అర్థం చేసుకోవచ్చు. ఫిల్మ్ కెమెరాల ద్వారా వచ్చే డైనమిక్ రేంజ్, స్కిన్ టోన్స్ సహజత్వం, లైట్ షాడో డెప్త్ ఈ సినిమాకు క్లాసిక్ విజువల్ టోన్‌ను ఇవ్వవచ్చు. ఇది సాధారణ కమర్షియల్ సినిమాల నుంచి భిన్నమైన అనుభూతిని అందించే అవకాశముంది. ఇక పాన్-ఇండియా కోణంలో చూస్తే, ఈ ప్రయోగం సక్సెస్ అయితే భారతీయ సినీ పరిశ్రమలో ఒక కొత్త చర్చకు నాంది కావచ్చు. డిజిటల్ వర్సెస్ ఫిల్మ్ అనే డిబేట్ మళ్లీ తెరపైకి రావచ్చు. ఇతర పెద్ద దర్శకులు కూడా హైబ్రిడ్ లేదా పూర్తి ఫిల్మ్ మోడల్‌పై ఆలోచించే పరిస్థితి ఏర్పడొచ్చు. అయితే, ఇక్కడే బజ్ వర్సెస్ రియాలిటీ ప్రశ్న ముందుకు వస్తుంది. ప్రారంభ దశలో ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయాలన్న ఆలోచన ఉన్నా, ప్రాక్టికల్ పరిమితుల కారణంగా చివరికి హైబ్రిడ్ మోడల్‌ను ఎంచుకునే అవకాశం కూడా లేకపోలేదు. భారీ అంచనాల నడుమ ఈ నిర్ణయం ఎంతవరకు అమలు అవుతుందన్నది చూడాల్సిందే. మొత్తంగా చూస్తే, కమల్-రజనీ రీయూనియన్ కేవలం స్టార్ పవర్ ఈవెంట్ మాత్రమే కాకుండా, భారతీయ సినీ సాంకేతికతలో ఒక వింటేజ్ ప్రయోగంగా నిలిచే అవకాశమున్న ప్రాజెక్ట్‌గా మారుతోంది. ఈ సాహసం ఎంతవరకు సక్సెస్ అవుతుందో రాబోయే రోజులు నిర్ణయించనున్నాయి.

# నయనతార న్యూ స్ట్రాటజీ 'బోత్ ఆర్ నాట్ సేమ్'!





నందమూరి బాలకృష్ణ -అఖండ-లో -మీరు చదివింది చట్టం..మేం నమ్మేది ధర్మం బోత్ ఆర్ నాట్ సేమ్ అన్నట్టు లేడీ సూపర్ స్టార్ నయనతార కొత్త స్ట్రాటజీని ఫాలో అవుతోంది. బాలకృష్ణ చెప్పిన డైలాగ్‌ని అక్షరాలా పాటిస్తూ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. యావరేజ్ రేంజ్ ప్రొడక్షన్ హౌస్..భారీ ప్రొడక్షన్ హౌస్.. నా విషయంలో -బోత్ ఆర్ నాట్ సేమ్- అంటోంది నయన్. ఇంతకీ నయన్ ఫాలో అవుతున్న ఆ స్ట్రాటజీ ఏంటీ?..యావరేజ్ రేంజ్ ప్రొడక్షన్ హౌస్..భారీ ప్రొడక్షన్ హౌస్‌ల విషయంలో నయనతరాత ఏ స్ట్రాటజీని ఫాలో అవుతోంది. అసలు దీని వెనకున్న అసలు కథేంటన్నదే ఆసక్తిని రేకెత్తిస్తోంది. లేడీ సూపర్ స్టార్‌గా పేరు తెచ్చుకున్న నయనతార స్టార్ హీరోలకు ఏ మాత్రం స్థాయి క్రేజ్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్‌గా పాపులారిటీని దక్కించుకున్న నయన్ ఆ క్రేజ్‌కు తగ్గట్టే సినిమాలని ఎంచుకుంటోంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూనే అప్పుడప్పుడు స్టార్ హీరోలతో కలిసి భారీ ప్రాజెక్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తోంది. ఈ విషయంలోనే నయనతార తన పంథాను మార్చుకుని వ్యవహరిస్తోందనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ప్రొడక్షన్ కంపనీ, భారీ స్పాన్ ఉన్న మూవీని బట్టి తన పారితోషికం విషయంలో మార్పులు చేస్తోందట. యావరేజ్ ప్రొడక్షన్ హౌస్ అయితే ఒక రేంజ్‌లో..అదే భారీ నిర్మాణ సంస్థ, సినిమా స్థాయిని బట్టి మరో రేంజ్‌లో పారితోషికం డిమాండ్ చేస్తూ నయనతార సరికొత్త స్ట్రాటజీని ఫాలో అవుతోందని తెలుస్తోంది. అయితే అన్ని సినిమాల విషయంలో ఈ పద్దతిని ఫాలో కావడం లేదని సినిమా స్థాయిని బట్టే పారితోషికంలో మార్పులు చేస్తోందని తెలిసింది. తెలుగులో ఈ ఏడాది సంక్రాంతి బరిలో నిలిచిన మెగాస్టార్ మూవీ -శివ శంకరవరప్రసాద్‌గారు-. ఇందులో చిరకు జోడీగా నయన్ నటించడం తెలిసిందే. అంతేనా.. అందరిని షాక్‌కు గురి చేస్తూ ఈ మూవీ ప్రయోషనల్ వీడియోల్లోనూ నటించింది. ఈ సినిమా విషయంలో నయన్ అంతగా ఇన్వాల్వ్ కావడానికి కారణం పారితోషికం అని తెలిసింది. ఈ సినిమా కోసం నయన్ రూ.6 కోట్లు తీసుకుందట. అందులో భాగంగానే ప్రమోషనల్ కంటెంట్‌లోనూ కనిపించి అందరిని ఆశ్చర్యపరిచిందట. ఇక చిరు సినిమాకు రూ.6 కోట్లు తీసుకున్న నయనతార రాకింగ్ స్టార్ యష్ -టాక్సిక్-కు వచ్చేసరికి ప్లాన్ మార్చేసింది. సినిమా బడ్జెట్, యష్ కున్న మార్కెట్, సినిమా స్థాయిని బట్టి రూ.12 కోట్లు డిమాండ్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నయనతార ఫాలో అవుతున్న ఈ కొత్త స్ట్రాటజీపై ఇప్పుడు కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే రాకింగ్ స్టార్ యష్‌తో కలిసి నయనతార నటించిన -టాక్సిక్- మార్చి 19న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే రోజు రణ్‌వీర్ సింగ్ -ధురంధర్ 2- కూడా రిలీజ్ అవుతుండటంతో రెండు సినిమాల్లో ఏది పై చేయి సాధిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# హీరోయిన్లు రైటర్లు అవుతోన్న వేళ!





వెండి తెరపై హీరోయిన్లు మాత్రమే కాదు. అవసరం మేర కలం పట్టి రచయితలు అయిన నటీమణులు కొందరున్నారు. భానుమతీ రామకృష్ణ తెలుగు సినిమా చరిత్రలో బహుముఖ ప్రజ్ఞాశాలి. భానుమతి కేవలం హీరోయిన్ మాత్రమే కాదు.. రచయిత్రి గాను సేవలందించారు. తన ఆత్మకథ 'నాలో నేను' తో పాటు అనేక కథలు, పాటలు రాశారు. ఆమె రాసిన 'అత్తగారి కథలు' అప్పట్లో ఎంతో ప్రసిద్ధి. బాలీవుడ్ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించారు హనీ ఇరానీ. అటుపై హీరోయిన్ గా, అనంతరం ఇండియాలోనే టాప్ స్క్రీన్ రైటర్లలో ఒకరిగా ఎదిగారు.'లమ్హే', 'ఐనా', 'డర్', 'కహో నా ప్యార్ హై', 'క్రిష్' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు కథలు అందించారు. ప్రస్తుత కాలంలో అత్యంత ప్రతిభావంతురాలైన నటి కొంకణా సేన్. 'ఏ డెత్ ఇన్ ద గంజ్' సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే అందించారు. సౌత్ లో ఒకప్పుడు టాప్ హీరోయిన్ గా కొనసాగిన సుహాసిని మణిరత్నం కూడా రచయిత్రిగా ముద్ర వేసారు. 'తిరుడా తిరుడా', 'ఇద్దరు' సినిమాలకు డైలాగ్స్ రాయడంలో సహకరించారు. బాలీవుడ్ హీరోయిన్ కంగన రనౌత్ కూడా రైటర్ గా, దర్శకురాలిగా రాణిస్తోన్న సంగతి తెలిసిందే. కల్కి కోచ్లిన్ వైవిధ్యమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్ మాత్రమే కాదు రచయిత్రిగా కూడా గుర్తింపు పొందారు. 'ద గర్ల్ ఇన్ ఎల్లో బూట్స్' సినిమాకు కో-రైటర్‌గా పని చేశారు. వీరి బాటలోనే నవతరం నటీమణులు కెరీర్ ని నిర్దేశించుకుని ప్రయాణం ముందుకు సాగిస్తున్నారు. కీర్తి సురేష్ ఇప్పటికే సౌత్ లో ఎన్నో సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. అంతేనా కెప్టెన్ కుర్చీ ఎక్కడానికి అమ్మడు సిద్దమవుతుంది. ఈ క్రమంలో సొంత కథలు రాయడం మొదలు పెట్టింది. సరైన కథ సిద్దమైన తర్వాత దర్శకురాలిగానూ మారడానికి రెడీ అవుతోంది. అలాగే సమంత సొంతంగా నిర్మాణ సంస్థను స్థాపించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా డైరెక్షన్ , రైటింగ్ టీమ్తో ఎన్నో స్క్రిప్ట్ డిస్కషన్స్ లో పాల్గొంటుంది. అవసరమైన సూచనలు, సలహాలు క్రియేటివ్ గా అందించే ప్రయత్నం చేస్తుంది. తాను కూడా సొంతంగా కథలు రాసే ఆలోచనలో ఉంది. మల్టీ ట్యాలెంటెడ్ బ్యూటీ శ్రుతి హాసన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. నటిగా, గాయనిగా, మ్యూజిషియన్ గా సత్తా చాటుతుంది. అవసరం మేర సాహితి వేత్తగానూ మారిపోతుంది. ఇందులో మరింత ప్రొఫెషనల్ కావాలను కుంటుంది. డాడ్ కమల్ హాసన్ తరహాలో స్క్రిప్ట్ లు కూడా రాయాల నుకుంటోంది. వరలక్ష్మి శరత్ కుమార్ ఇప్పటికే నటిగా సత్తా చాటింది. 'సరస్వతి' సినిమాతో దర్శకురాలిగానూ ఎంట్రీ ఇస్తుంది. సక్సెస్ అయిందంటే? కెప్టెన్ కుర్చీని కంటున్యూ చేసే అవకాశాలున్నాయి. అలాగే మలయాళం బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ రైటర్ గా మారే ఆలోచనలో ఉంది.



# బోయపాటి శ్రీను కొత్త సినిమా.. స్టార్ హీరో గ్రీన్ సిగ్నల్

బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్ సినిమాలకు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంటుంది. కానీ, రీసెంట్‌గా వీరి నుంచి వచ్చిన 'అఖండ-2' ఆశించినంత రేంజ్‌లో మెప్పించలేదు. ఈ మూవీ తర్వాత బోయపాటి శ్రీను తదుపరి చిత్రంపై ఇప్పటి దాకా ఎలాంటి క్లారిటీ రాలేదు. భారీ బడ్జెట్ చిత్రాలను చేసేందుకు ఇష్టపడే బోయపాటికి బలమైన మార్కెట్ ఉన్న హీరో దొరకాలి. ఒక సమయంలో అల్లు అర్జున్‌తో ఒక సినిమా తీస్తున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ, అది వర్కౌట్ కాలేదు. దీంతో బోయపాటి తన మనసుమార్చుకుని రానా దగ్గుబాటితో ఒక సినిమా తీయబోతున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీ సమాచారం ప్రకారం, బోయపాటి తన రాబోయే చిత్రంలో ప్రధాన పాత్ర కోసం రానా దగ్గుబాటిని సంప్రదించాడని తెలుస్తోంది. చర్చలు ప్రారంభ దశలోనే ఉన్నాయని భావిస్తున్నప్పటికీ, ఇరువైపుల నుండి ఇంకా అధికారికంగా ధృవీకరణ రాలేదు. తన మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్‌తో రానాను మెప్పించే ప్రయత్నంలో బోయపాటి ఉన్నట్లు సమాచారం. కమర్షియల్ యాక్షన్ చిత్రాల వైపు ఆసక్తి చూపిస్తున్న రానా కూడా.. ఈ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం ఉందని తెలుస్తోంది. బోయపాటి శ్రీను కొద్దిరోజుల క్రితం ముంబై వెళ్లిన విషయం తెలిసిందే. అట్లీ మూవీ షూటింగ్‌లో ఉన్న అల్లు అర్జున్‌ను కలిసి కథ కూడా చెప్పారట. బోయపాటి చెప్పిన కాన్సెప్ట్ బన్నీకి బాగా నచ్చిందని వార్తలు కూడా వచ్చాయి. అయితే, ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీతో సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత దర్శకుడు లోకేశ్ కనకరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆ తర్వాత త్రివిక్రమ్‌తో ఒక సినిమాను లాక్ చేశాడు. ఆ వెంటనే పుష్ప-3 ఎటూ ఉంది. ఈ సినిమాలన్నీ పూర్తి కావలంటే కనీసం 4ఏళ్లు పడుతుంది. అందుకే బోయపాటి మరో కథను రెడీ చేసి రానాకు వినిపించారని తెలుస్తోంది



ఈ గింజలను రాత్రి నీళ్లల్లో నానబెట్టి ఉదయాన్నే తింటే..

## అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..



అవిసె గింజల్లో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. అవిసె గింజల వినియోగం శరీరానికి అవసరమైన పోషణను అందించడమే కాకుండా దాని రెగ్యులర్ వినియోగం అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అవిసె గింజలు ఎలాంటి ఆరోగ్య సంబంధిత సమస్యలతో మనకు సహాయపడతాయో ఇక్కడ తెలుసుకుందాం. అవిసె గింజలలో ఔషద గుణాలతో పాటు, ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. వీటిలో లిగ్నాన్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ బి, మెగ్నీషియం, మాంగనీస్, ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ , ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు తీసుకోవడం వల్ల ప్రమాదకర వ్యాధుల ముప్పు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణ: అవిసె గింజలు అధిక రక్తపోటును తగ్గిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం. ఇది చర్మం మరియు జుట్టుకు కూడా మంచిది. వీటిని మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి మన శరీరాన్ని కాపాడుతుంది. జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది: నానబెట్టిన అవిసె గింజలను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అవిసె గింజలలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. మీరు మలబద్ధకం సమస్య నుండి విముక్తి పొందుతారు. మీ ఆహారంలో వేయించిన అవిసె గింజలను చేర్చుకోవడం ద్వారా మీరు మలబద్ధకం, అజీర్ణం, కడుపులో గ్యాస్ మొదలైన వాటి నుండి ఉపశమనం పొందవచ్చు. మధుమేహం నియంత్రణ: డయాబెటిక్ పేషెంట్లలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో అవిసె గింజలు సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి కూడా మంచిది. క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది: అవిసె గింజలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఈస్ట్రోజెనిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్, ఇతర రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడుతుంది.

## చలికాలంలో మిరియాలను ఇలా తీసుకుంటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?



చలికాలంలో దగ్గు, జలుబు రావడం కామన్.. వీటికి ఇంగ్లిష్ మందులను వాడిన కొంతవరకు ఉపశమనం పొందుతారు.. కానీ మళ్లీ అదే విధంగా జలుబు, దగ్గు ఉంటాయి.. ఇలాంటి వాటికి ఇంట్లో దొరికే మిరియాలను వాడటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.. చలికాలంలో మిరియాలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. నల్ల మిరియాలు నల్ల బంగారం అని కూడా అంటారు. నల్ల మిరియాలలో చాలా ఆరోగ్యకరమైన అంశాలు ఉన్నందున, ఇది విలువైన పదార్థంగా పరిగణించబడుతుంది. నల్ల మిరియాలు అనేక ఆర్యువేద ఔషధాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. అందుకే నల్ల మిరియాలను ఔషధ గుణాలున్న బ్లాక్ గోల్డ్ అంటారు.. ఇవి బరువును తగ్గించడంలో సహాయ పడుతుంది.. మీరు బరువు తగ్గాలని మరియు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే, నల్ల మిరియాలు సులభమైన మార్గం.. ఉదర సమస్యలు కూడా తగ్గుతాయి.. మిరియాలు క్యాన్సర్‌ను నిరోధించే గుణాలను కూడా కలిగి ఉన్నాయి. రెగ్యులర్‌గా ఉపయోగించడం యాన్సర్‌ను నివారించవచ్చు మరియు రోజువారీ ఆహారంలో నల్ల మిరియాలు ఉపయోగించడం వల్ల అనేక రకాల క్యాన్సర్ కణాలు శరీర అవయవాలపై ప్రభావం చూపకుండా నిరోధిస్తుంది.. మీరు ఆహారంలో నల్ల మిరియాలు జోడించడం వల్ల మీ జీర్ణక్రియ ప్రక్రియ సులభం అవుతుంది. కొన్ని ఆహారాలు అజీర్తిని కలిగిస్తాయి, మీరు దీనిని నివారించాలనుకుంటే, నల్ల మిరియాలు ఉపయోగించడం చాలా మంచిది.. అంతేకాదు ఈ మిరియాలు రక్తానికి సరైన మొత్తంలో చక్కెర స్థాయి అవసరం. కానీ మన ఆహారంలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, ఈ చక్కెర శాతం తగ్గవచ్చు లేదా పెరగవచ్చు. కానీ బ్లాక్ పెప్పర్ గ్లూకోజ్ మెటబాలిజం బ్యాలెన్స్ చేస్తుంది. అందుకే మధుమేహం ఉన్నవారు నల్ల మిరియాలు కలిపిన ఆహారాన్ని కూడా తీసుకోవచ్చు.. నల్ల మిరియాలు తీసుకోవడం వల్ల చర్మ రక్షణకు సహాయపడుతుంది. మొటిమలు, కాలానుగుణ అలెర్జీలు, ముడతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది.. ఇంకా ఎన్నో సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.. నోట్ : ఇంటర్నెట్ లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

## చికెన్ ను ఇలా తింటున్నారా? అయితే ఈ విషయాలను తప్పక తెలుసుకోవాలి..



నాన్ వెజ్ ప్రియులకు చికెన్ అంటే ప్రాణం.. రకరకాల వెరైటీలను చేసుకొని కడుపునిండా లాగిస్తారు.. కొవ్వు తక్కువగా ఉండడం పోషకాహార పదార్థాలు ఎక్కువగా ఉండడంతో పాటు శరీరానికి ప్రయోజనం కలిగించే మూడో సాటిరేటెడ్ కొవ్వూలు కోడి మాంసంలో గణనయంగా ఉంటాయి. ఈ కొవ్వులు కుండ సంబంధిత ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. అయితే చికెన్ ను స్కిన్ తో తినడం మంచిదా? నార్మల్ గా తినడం మంచిదా? అనే సందేహాలు రావడం కామన్.. ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. స్కిన్ లో 32 శాతం కొవ్వుంటుంది. అంటే ఒక కిలో చికెన్ స్కిన్ తింటే అందులో 320 గ్రాములు కొవ్వు ఉంటుందని పోషకాహారం ఇప్పుడు చెబుతున్నారు. చికెన్ స్కిన్ లో ఉండే కొవ్వులో మూడింటిలు అసంతృప్తి కొవ్వులు ఉంటాయి. వీటిని మంచి కొవ్వుగా పిలుస్తారు.. ఈ స్కిన్ ను తీసుకోవడం వల్ల 60 శాతం కొవ్వును కలిగి ఉంటాయని చెబుతున్నారు.. 170 గ్రాముల స్కిన్లెస్ చికెన్ తింటే 284 క్యారెలు శరీరంలోకి చేరుతాయి. ఈ క్యాలరీలో 80 శాతం ప్రోటీన్ల నుంచి కూడా అధిక క్యాలరీలను పొందుతారు.. ఏ రకంగా చూసిన చికెన్ ను స్కిన్ లేకుండా తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.. చికెన్ ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచుతారు. దాన్ని బయటకు తీసి సాధారణ ఉష్ణోగ్రతకు తెచ్చిన తర్వాత సూక్ష్మజీవులు మళ్ళీ పెరగడం మొదలవుతాయి. అందుకే ఒకసారి ఫ్రిడ్జ్ నుంచి బయటకు తీసి సాధారణ ఉష్ణోగ్రతకు తెచ్చిన ఆహార పదార్థాలు మళ్ళీ ఫ్రిజ్లో పెట్టకూడదు.. కొన్ని రకాల హానికర క్రీములు వస్తాయి.. పదే పదే వాటిని వేడి చేసుకొని తినడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.. ఇది గుర్తు పెట్టుకోండి..

## కరివేపాకును ఇలా వాడితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా? ఆ సమస్యలు మాయం..



ఈరోజుల్లో మారిన ఆహారపు అలవాట్లు.. వాతావరణంలో మార్పుల వల్ల కొత్త కొత్త అనారోగ్య సమస్యలు కూడా వస్తుంటాయి.. అందులో దీర్ఘ కాలిక వ్యాధులు బీపి షుగర్ లు ఎక్కువ.. ఇవి ఒక్కసారి వస్తే పోవడం చాలా కష్టం.. చాలా మంది ఇప్పుడు అధిక రక్త పోటు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బీపీ వల్ల ఎక్కువగా గుండెకు ఇబ్బంది అవుతుంది. ఈ బీపీ సమస్యను ట్యాబ్లెట్స్ తో కాకుండా నేచురల్ గా కరివేపాకుతో కూడా అదుపు చేయవచ్చు.. ఎలానో ఇప్పుడు తెలుసుకుందాం.. కరివేపాకు వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తగ్గుతాయని అందరికీ తెలుసు.. శరీరానికి అవసరం అయ్యే ఎన్నో రకాల పోషకాలు ఉన్నాయి. వీటిని ఆహారాల్లో ప్రతి రోజు వినియోగించడం వల్ల పలు రకాల దీర్ఘకాలిక సమస్యలను కంట్రోల్ లోకి తీసుకు రావచ్చు.. ఈ కరివేపాకులో పాలీ ఫెనాల్స్, ఫ్లేవ నాయిడ్స్ వంటివి అధిక మోతాదులో ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గించు కోవచ్చు.. నరాల బలహీనత, బిపిని కంట్రోల్ చెయ్యొచ్చు.. అందుకే ఉదయం గుప్పెడు ఆకులను తినాలని నిపుణులు సూచిస్తున్నారు.. కరివేపాకులో పొటాషియం అధికంగా ఉంటుంది.. రోజూ కరివేపాకు రసాన్ని తాగితే తక్కువ సమయంలోనే రక్త పోటు కంట్రోల్ అవుతుంది. అలాగే సోడియం ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది.. వాసోడైలేషన్ ను ప్రోత్సహించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది.. దాంతో రక్త ప్రవాహాన్ని సాఫీగా జరిగేలా చేస్తుంది.. గుండె జబ్బుల నుంచి కాపాడుతుంది.. అలాగే జీర్ణ సమస్యలను కూడా దూరం చేస్తుంది.. జుట్టు, చర్మ సమస్యలను పూర్తిగా తగ్గిస్తుంది.. నోట్ : ఇంటర్నెట్ లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

## కూల్ డ్రింక్ తాగడం వల్ల ఇన్ని సమస్యలా.. తెలుసుకుంటే షాక్ అవుతారు..





స్నేహితులతో టైం పాస్ కోసం.. తిన్నది అరిగించుకోవడం కోసమో చాలామంది కూల్ డ్రింక్స్ తాగుతున్నారు. కొందరికి సందర్భం ఏదైనా మెల్లగా కూల్ డ్రింక్ కడుపులో పడితే ఆ హాయే వేరు. కానీ శీతలపానీయమే కదా అని అదే పనిగా ఎక్కువగా తాగితే కొంప ముంచుతుంది. వీటిని ఎక్కువగా తాగటం వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు చెప్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దవాళ్ల వరకు కూల్ డ్రింక్స్ చాలా ఎక్కువగా తాగుతూ ఉంటారు. దాహం తీరుతుందని చల్లగా ఉండే శీతల పానీయాన్ని గటగట తాగేస్తారు. ఇంటికి అతిథులు వచ్చిన.. టూర్లకు వెళ్లిన.. కూల్ డ్రింక్స్ కచ్చితంగా ఉండాల్సిందే. చూడటానికి రకరకాల రంగుల్లో చల్లగా ఉంటాయి కూల్ డ్రింక్స్. ఇటీవల రోజుల్లో వీటిని తాగే వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. వేసవి వస్తే చాలు శీతలపానీయాలు ఇంకా ఎక్కువగా త్రాగుతున్నారు. కానీ కూల్ డ్రింక్స్?ను అదే పనిగా తాగటం వలన లేనిపోని రోగాన్ని కొని తెచ్చుకున్నట్టే అంటున్నారు డాక్టర్లు. అతిగా కూల్ డ్రింక్స్ తాగటం వలన దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. శీతల పానీయాలు లేదా సోడా డ్రింక్స్ వంటి స్వీట్ టేస్ట్ పానీయాలు ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదంటున్నారు. కూల్ డ్రింక్స్ తాగి సంతృప్తి చెందినప్పటికీ ఈ పానీయాలు ప్రాణాంతక వ్యాధులను పెంచుతాయి. ఇటువంటి పానీయాలను సేవిస్తే మహిళలకు మరింత ప్రమాదం అంటున్నారు నిపుణులు. శీతల పానీయాలు సేవిస్తే బరుగు పెరుగుతామని చాలామంది మహిళలు భావిస్తారు. బరువు మాత్రమే కాదు సోడా పానీయాలు కాలేయం, క్యాన్సర్?తో పాటు అనేక అనారోగ్య సమస్యలను తెచ్చిపెడతాయి. కొన్నిసార్లు పిజ్జా, బిర్యానీ, బర్గర్లతో శీతల పానీయాలు విచ్చలవిడిగా తాగేస్తూ ఉంటాం. ఇవి కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని వైద్యులు చెబుతున్నారు. కూల్ డ్రింక్ పురుషులు, స్త్రీలకు అసలు ప్రయోజకరమైతే కాదు. వీటిలో పోషకాలు ఉండవు. ఈ పానీయాలను కృత్రిమ చక్కెరతో తయారుచేశారు. ఇలాంటి పానీయాలను క్రమం తప్పకుండా తాగటం వలన ఊబకాయం, మధుమేహం, క్యాన్సర్, కాలేయం దెబ్బ తినడం, జీర్ణ సమస్యలు వస్తాయి. కూల్ డ్రింక్స్ తాగడం వలన పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువ శాతం సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. లివర్ క్యాన్సర్?తో పాటు ప్రెగ్నెన్సీ , గుండెపోటు ఇలాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఈ శీతల పానీయాలు తాగడం వలన మహిళల్లో ఫై బ్రోస్ , ఫిరోసిస్ వంటి కాలేయంలో మంట వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. కాలేయ క్యాన్సర్ తో పాటు రొమ్ము మరికొన్ని అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

## రోజూ గుడ్డు తింటే ఏమవుతుందో తెలుసా..? తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు..!



రోజు వారి ఆహారంలో గుడ్డు తీసుకోవడం వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయి. ఇందులో శరీరానికి కావాలసిన పోషకాలన్నీ ఉంటాయి. అందుకే గుడ్డును సూపర్ ఫుడ్ అని అంటారు. ప్రతిరోజూ గుడ్లు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. గుడ్లు మీకు పుష్కలంగా ప్రొటీన్లను అందిస్తాయి. రోజూ గుడ్డు తింటే కండరాలు బాగా ఏర్పడి రక్తపోటు తగ్గుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు నిర్వహణలో సహాయపడుతుంది. గుడ్డులోని తెల్లసొనలో 50 శాతం ప్రోటీన్, పచ్చసొనలో 90 శాతం కాల్షియం, ఐరన్ ఉంటాయి. వ్యాయమాలు చేసేవారు, బరువు తగ్గాలనుకునేవారు బ్రేక్‌ఫాస్ట్‌లో ఎగ్ తినడం వల్ల మధ్యాహ్నం ఆకలి ఎక్కువగా వేయదని అంటున్నారు. బరువు తగ్గడానికి ప్రయత్నించేవారు, ఆకలిని నియంత్రించుకోవాల్సిన పని లేదు. తక్కువ క్యాలరీలు, ఎక్కువ ప్రోటీన్‌లు ఉండే గుడ్లను ఆహారంగా తీసుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. ప్రతిరోజూ గుడ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. బలమైన కండరాలు: గుడ్లలోని ప్రోటీన్ కండరాలతో సహా శరీర కణజాలాలను నిర్వహించడానికి, మరమ్మతు చేయడంలో సహాయపడుతుంది. మెదడు ఆరోగ్యం: గుడ్లలో మెదడు, నాడీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. శక్తి ఉత్పత్తి: శరీరానికి శక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన అన్ని పోషకాలను గుడ్లు కలిగి ఉంటాయి. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థ: రోగనిరోధక వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి గుడ్లలోని విటమిన్ ఎ, విటమిన్ బి-12, సెలీనియం ముఖ్యమైనవి. గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తక్కువ: గుడ్లలోని కోలిన్ అమినో యాసిడ్ హోమోసిస్టీన్‌ను విచ్ఛిన్నం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, ఇది గుండె జబ్బులకు దారితీస్తుంది. ఆరోగ్యకరమైన గర్భం: గుడ్లలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది స్పైనా బిఫిడా వంటి పుట్టుకతో వచ్చే లోపాలను నివారిస్తుంది. కంటి ఆరోగ్యం: వృద్ధాప్య అంధత్వానికి ప్రధాన కారణం అయిన మాక్యులార్ డీజెనరేషన్‌ను నివారించడంలో గుడ్లలోని లుటిన్, జియాక్సంతిన్ సహాయపడతాయి. గుడ్డులోని ఇతర విటమిన్లు కూడా మంచి దృష్టిని ప్రోత్సహిస్తాయి. బరువు తగ్గడంలో సహాయపడుతుంది: గుడ్లలో ఉండే ప్రొటీన్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఇది అల్పాహారం చేయాలనే కోరికను తగ్గిస్తుంది. ఒక వ్యక్తి ఎక్కువ కేలరీలు తీసుకోవడం తగ్గిస్తుంది. చర్మ ఆరోగ్యం: గుడ్లలోని కొన్ని విటమిన్లు, మినరల్స్ ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహించడంలో, శరీర కణజాలాల విచ్ఛిన్నతను నిరోధించడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ,

మంచి ఆరోగ్య అనుభూతిని కలిగిస్తుంది. గుడ్ల ఆరోగ్య ప్రయోజనాలను పొందేందుకు, ప్రతి ఒక్కరూ వాటిని సమతుల్య ఆహారంలో భాగంగా తినాలి.

## ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగుతున్నారా? వెంటనే ఈ అలవాటు మానుకోండి.. లేదంటే



గ్రీన్ టీ శరీరానికి చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా లావు తగ్గాలనుకునే వారు గ్రీన్ టీకి మించిన ప్రత్యామ్నాయం లేదు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల క్యాన్సర్, అల్జీమర్స్, స్ట్రోక్, డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. అంతేకాకుండా గ్రీన్ టీ తాగడం వల్ల చర్మంపై వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. అయితే సరైన ప్రయోజనాలను పొందడానికి గ్రీన్ టీ ఎంత పరిమాణంలో తాగాలి? ఏ వేళలో తాగాలి? వంటి వివరాలు మీ కోసం.. కొంతమంది రోజుకు రెండు కప్పుల గ్రీన్ టీ తాగితే, మరికొందరు ఐదు నుంచి ఆరు కప్పుల వరకు తీసుకుంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతారని అనుకుంటారు. గ్రీన్ టీ తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. కాని ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగే అలవాటు ఉంటే మాత్రం.. ఈ అలవాటు వెంటనే మార్చుకోవాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. గ్రీన్ టీని రెండు భారీ భోజనాల మధ్య తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందడానికి అవకాశం ఉంటుంది. భారీ భోజనం తర్వాత 2 గంటల ముందు లేదా 2 గంటల తర్వాత గ్రీన్ టీని త్రాగవచ్చు. ఈ టీలో మంచి కెఫిన్, కాటెచిన్‌లు ఉంటాయి. ఇవి జీవక్రియను పెంచడంలో సహాయపడే సమ్మేళనాలు. బరువు తగ్గేందుకు కూడా గ్రీన్ టీ భోజనాల మధ్య తాగడం మంచిది. గ్రీన్ టీ ఖాళీ కడుపుతో తాగితే పెద్దగా ప్రయోజనం ఉండదు. గ్రీన్ టీని రోజుకు 3-5 సార్లు తీసుకోవచ్చు. కానీ అంతకంటే ఎక్కువ తీసుకోకూడదు. అలాగే గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు, కెఫిన్ కూడా ఉంటాయి. గ్రీన్ టీని ఎక్కువగా తాగడం వల్ల నిద్రలేమి కలుగుతుంది.

## మొక్కే కదా అని చీప్‌గా చూడకు.. అనారోగ్య సమస్యలకు బ్రహ్మాస్త్రం.. క్యాన్సర్ సహా 150 వ్యాధులకు దివ్యౌషధం..



మన చుట్టూ ఉన్న ప్రకృతిలో లభించే ఎన్నో రకాల మొక్కలు, పూలు, కాయలు, బెరడు వంటివి అనారోగ్య సమస్యలకు సంజీవనిలా పనిచేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదంలో అసంఖ్యాకమైన ఔషధ గుణాలు కలిగిన అనేక చెట్లు, మొక్కలు ఉన్నాయి. వాటి లక్షణాలను బట్టి ఆయా రోగాలకు అనేక మందులు, చికిత్సలో ఉపయోగిస్తారు. అలాంటి ఒక అద్భుత మొక్క రణపాల.. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, మొక్క పేరు ఎలా ఉంటుందో.. దాని పనితీరు కూడా అలాగే ఉంటుంది. ముఖ్యంగా కిడ్నీలో రాళ్లను కరిగించేందుకు ఈ మొక్క సూపర్ బూస్టర్‌గా పనిచేస్తుంది. రణపాల మొక్క ఎన్నో వ్యాధులను నయం చేసే గుణం కలిగివుంది. ఈ మొక్క ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబయోల్, యాంటీ ఫంగల్, యాంటీ హిస్టామైన్, అనాఫీలాక్టిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది యాంటీ బయోటిక్ లా పని చేస్తుంది. వగరు, పులుపుగా అనిపించే ఈ మొక్క ఆకులు చూడటానికి మందంగా ఉంటాయి. అనేక అనారోగ్య సమస్యలను పరిష్కరించటంలో బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మీరు కిడ్నీలో రాళ్ల సమస్యతో పోరాడుతున్నట్లయితే, మీరు రణపాల ఆకులను ఉపయోగించవచ్చు. రణపాల మొక్కలో ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్లు, గ్లైకోసైడ్‌లు, ట్రైటెర్‌పెనెస్, కార్డినోలైడ్‌లు, బుఫాడినోలైడ్‌లు, లిపిడ్‌లు, స్టెరాయిడ్స్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయి. క్యాన్సర్, బ్లడ్ షుగర్, ఫంగస్, వాపు, పొట్టలో పుండు, కాలేయ సమస్య, మూత్రపిండాల్లో రాళ్లు మొదలైన సమస్యలతో పోరాడే శక్తి దీనికి ఉంది. కిడ్నీలో రాళ్లను తొలగించడానికి కూడా రణపాల ఉపయోగపడుతుంది. కిడ్నీ స్టోన్స్ కాల్షియం ఆక్సలేట్ స్ఫటికాలతో తయారవుతాయి. స్టోన్‌క్రాప్ మొక్కలో సపోనిన్‌లు ఉంటాయి. ఇవి కాల్షియం ఆక్సలేట్ స్ఫటికాలను విచ్ఛిన్నం చేయగలవు. ఈ మొక్క ఆకులను తీసుకోవడం వల్ల మీ జీవితంలో రాళ్ల సమస్య ఉండదంటున్నారు. రణపాల మొక్క ఆకులను వేడిచేసి గాయాల పైన పెట్టడం వల్ల గాయాలు త్వరగా మానిపోతాయి.. ఈ ఔషధ మొక్క మిమ్మల్ని కిడ్నీ స్టోన్స్ నుండి రక్షించడమే కాకుండా అనేక రుగ్మతలతో పోరాడే గుణాలను కలిగి ఉంది. ఇది నొప్పి, వాపును తగ్గించే శక్తిని కలిగి ఉంది. ఈ ఆకులను మొత్తగా నూరి తలకు పట్టి వేసినట్టుగా పెట్టుకోవడం వల్ల తల నొప్పి తగ్గుతుంది. ఈ ఆకుల పసరు తీసుకుని రెండు చుక్కలు చెవిలో వేసుకుంటే చెవినొప్పి తగ్గుతుంది. రోజు ఈ ఆకుల్ని తినడం ద్వారా జుట్టు రాలడం తగ్గుతుంది.

మధుమేహ బాధితుల్లో రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. కడుపు పూతల నుండి ఉపశమనం అందిస్తుంది. అలాగే, క్యాన్సర్ నుండి కూడా రక్షిస్తుంది.

## అమ్మకు అక్షరమాల.-నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

-డీపీఎం కొమరయ్య



లోకల్ గైడ్ /బంట్వారం : నిరక్షరాస్యులైన మహిళా సంఘాల సభ్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే 'అమ్మకు అక్షరమాల' ఉల్లాస్ అని డీపీఎం కొమరయ్య అన్నారు. ఉల్లాస్ పథకంలో భాగంగా, వాలంటీర్ల సహాయంతో తెలుగు చదవడం, రాయడం, అంకెలు, ప్రాథమిక గణితం నేర్పిస్తూ, 100 రోజుల పాటు రాత్రి బడుల ద్వారా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాలలో ఉన్న నిరక్షరాస్య మహిళలకు అక్షరజ్ఞానం కల్పించడం ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. మండల మహిళా సమాఖ్యల ద్వారా వీవోఏలు వాలంటీర్లుగా పనిచేస్తూ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు, గ్రామాల్లో రాత్రి బడులు నిర్వహించి, 'అక్షర వికాసం' పుస్తకాల ద్వారా బోధన చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పట్లోళ్ల భాగ్యమ్మ, సంజీవయ్య, నరేందర్ రెడ్డి, గోరేమియా, సీసీలు నరసింహులు, ప్రకాష్ గౌడ్, లక్ష్మయ్య, అరుణ్ కుమార్, గ్రామ సంఘం అసిస్టెంట్లు మహేందర్, సుభాష్, లలిత, ప్రవీణ్, మచ్చేందర్, సోమ్లా నాయక్, ఇందిరా జ్యోతి, నరేందర్, మల్లేశం, అనిత, ఆశిరెడ్డి, సునంద, వీరేశం, రాజవర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రజా ప్రతినిధులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన ముదిరాజ్ సంఘం

ఏప్రిల్ 5న పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి29:భూంపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తేదీన ప్రారంభించనున్న శ్రీ పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి సంబంధించి ప్రముఖ ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ బండ ప్రకాష్ ముదిరాజ్,



మల్కాజిగిరి లోక్‌సభ సభ్యులు ఈటెల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ గార్లను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. భూంపల్లి ముదిరాజ్ సంఘం పెద్దలు మరియు సభ్యులు కలిసి ఈ ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## గిరిజన సర్పంచ్ పై దాడిని ఖండించండి

.. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : కావడిగుండ్ల గ్రామంలో గిరిజన సర్పంచ్ పై ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన గిరిజనేతర వ్యక్తి దాడి చేసి చెప్పుతో కొట్టడాన్ని ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గోకినపల్లి ప్రభాకర్ ప్రజలను ప్రజాస్వామిక వాదులను కోరారు. ఆదివారం కావడిగుండ్ల గ్రామంలో జరిగిన గ్రామ కమిటీ జనరల్ బాడీ లో వారు పాల్గొని ప్రసంగించారు. రెవిన్యూ అధికారుల విచారణ సందర్భంగా కావడిగుండ్ల గ్రామానికి సంబంధం లేని పక్క రాష్ట్రం గిరిజనేతర వ్యక్తి చొరబడి గ్రామ ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా అరాచకం సృష్టించడం, గ్రామంలో ఉన్న మరికొందరు వారికి సహకరించడం సరైన చర్య కాదని వారి విమర్శించారు. సర్పంచ్ పై, మాజీ ఎంపీటీసీ, గ్రామ నాయకులు పై దాడి చేసిన వ్యక్తి ఆంధ్రలో అనేక నేరారోపణలు ఉన్నాయని, కుకునూరు, వెలేరుపాడు, బుట్టాయిగూడెం, జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్లో వివిధ రకాల సెక్షన్లతో కేసులు నమోదయ్యాయన్నారు. ఈ మధ్యకాలంలో పూచికపాడు ఆర్ఎంపీ గా హాస్పిటల్ నిర్వహిస్తూ పలువురు మరణానికి కారణమయ్యారని, పూచికపాడు పేషంట్ల విషయంలో తప్పుడు వైద్యం చేయడం వలన ఇబ్బందులకు గురయ్యారని, ఈ విషయంలో ఏలూరు డిఎంహెచ్వో సైతం విచారణ నిర్వహించారని, చివరకు డబ్బులు చెల్లించి సెటిల్మెంట్లు చేసుకున్నారని, ఇటువంటి అనేక ఆరోపణలు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాయని, అటువంటి వ్యక్తి కావడిగుండ్ల ప్రశాంత వాతావరణాన్ని చెడగొడుతూ గిరిజన సర్పంచ్ పై చెప్పుతో దాడి చేయటాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలన్నారు. ఏజెన్సీ గిరిజన ఏరియాలో వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అమలులో ఉండగా ప్రక్క రాష్ట్రం నుండి గిరిజనేతరులు చొరబడి దాడి చేయడం ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని, ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వాడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కంగాల కన్నయ్య, గ్రామపంచాయతీ సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ వాసం బుచ్చిరాజు, మాజీ సర్పంచులు కంగాల భూలక్ష్మి, గొంది లక్ష్మణరావు, వార్డు మెంబర్లు వాసం పోతురాజు, కంగాల వంశీ కుమార్, మడకం ముత్యాలరావు, కంగాల కన్నయ్య, వివిధ ప్రజాసంఘాల గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ అలైన్మెంట్, అసైన్మెంట్ భూముల స్వాధీనం పై ఆందోళన మంత్రి కి లేఖ

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



లోకల్ గైడ్/ సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల రైతుల భూములను ప్రభావితం చేస్తున్న రీజినల్ రింగ్ రోడ్ (త్రిబుల్ ఆర్ )ప్రాజెక్ట్ ప్రతిపాదిత అలైన్మెంట్‌పై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కీలక లేఖ రాశారు.గిర్మాపూర్, తోగర్పల్లి, అలియాబాద్, మారేపల్లి, రాంపూర్ తండా, మాచేపల్లి, గోటిలగుట్ట తండా, గంగారం, శివన్నగూడెం తండా గ్రామాలకు చెందిన సుమారు 525 ఎకరాల వ్యవసాయ భూములు ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రభావితం అవుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఇందులో అధికంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులే ఉన్నారని తెలిపారు.కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఓ ఆర్ ఆర్ నుంచి 40 కి.మీ దూరంలో ఉండాల్సిన త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ప్రస్తుతం కేవలం 23 కి.మీ దూరంలో ప్రతిపాదించబడటం వల్ల గ్రామాలు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ భూములే రైతుల ప్రధాన జీవనోపాధి కాగా, సంవత్సరానికి రెండు పంటలు పండే సారవంతమైన భూమిని కోల్పోతే వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా విచారణలో ఎకరానికి 2 కోట్లు పరిహారం ఇస్తామని చెప్పినా అమలు కాలేదని, వాస్తవానికి చీఎ-65 సమీపంలోని ఈ భూముల మార్కెట్ విలువ ఎకరానికి ₹8 కోట్లు ఉందని రైతులు పేర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల, ప్రభుత్వం మొదట నిర్ణయించిన అలైన్మెంట్‌ను కొనసాగించాలి లేదా ప్రస్తుత అలైన్మెంట్ కొనసాగితే రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధరతో పరిహారం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.అసైన్మెంట్ భూముల స్వాధీనం ప్రతిపాదనపై ఆందోళన ఇదే సమయంలో సంగారెడ్డి నియోజకవర్గంలోని అసైన్మెంట్ భూముల రక్షణపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరో లేఖ రాశారు.సదాశివపేట మండలం ఆరూర్, కంది మండలం చెరియాల, కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామాల్లోని సుమారు 593.655 ఎకరాల అసైన్మెంట్ భూములు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ వర్గాలకు చెందినవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ భూముల్లో అధిక భాగం దళితులకు చెందినవిగా ఉండి, అవే వారి ప్రధాన జీవనాధారమని తెలిపారు.ప్రస్తుతం ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు అప్పగించే ప్రక్రియ గజిట్ నోటిఫికేషన్ ద్వారా వెలువడటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ భూములు 1997లో మరియు 2005లో భూమిలేని నిరుపేదలకు చట్టబద్ధంగా కేటాయించ బడినవని గుర్తుచేశారు.ఈ భూములు కోల్పోతే బలహీన వర్గాల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని, వారి ఆర్థిక స్థితి క్షీణించే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల, అసైన్మెంట్ భూములను టీజీఐఐసీ కి అప్పగించే ప్రతిపాదనను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ భూముల స్వాధీనం తప్పనిసరి అయితే, ప్రస్తుత మార్కెట్ విలువకు అనుగుణంగా న్యాయమైన పరిహారం ఇవ్వడమే కాకుండా, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం మరియు ఒక నివాస ప్లాట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కోరారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు

పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్‌రావు.....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 29 (లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్లాటినం జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ & గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి, చీూణజూ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాలిటెక్నిక్ విద్యతో ఉన్నత శిఖరాలకుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో కూడా ఈ కళాశాలకు చెందిన ఇంజినీర్లు ఉన్నారని తెలిపారు. బీటెక్ చదివిన వారికంటే పాలిటెక్నిక్ చదివిన వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ ఎక్కువగా ఉండి, త్వరగా ఉపాధి అవకాశాలు లభించి స్థిరపడతారని చెప్పారు.రూ.28 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల నూతన భవన ప్రారంభోత్సవానికి మళ్లీ పూర్వ విద్యార్థులందరూ రావాలని ఆకాంక్షించారు.తన కుటుంబానికి కూడా పాలిటెక్నిక్ విద్యతో అనుబంధం ఉందని, తన తండ్రి పాలిటెక్నిక్ చదివి ఉన్నత ఉద్యోగం సాధించారని, ఆ ప్రేరణతోనే తాను కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.స్కిల్ ఉంటే అవకాశాలు అపారం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యకు గొప్ప ప్రాధాన్యం ఉందన్నారు. డిప్లమా, ఇంజినీరింగ్ మధ్య తేడా లేదని, నైపుణ్యమే విజయానికి మూలమని పేర్కొన్నారు. ఇూ× మనుషులను భర్తీ చేయదని, కొత్త సాంకేతికతలను నేర్చుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేకతపూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ఈ కళాశాలలో చదవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ సమ్మేళనం ప్రత్యేకంగా నిలిచిందన్నారు. కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఉన్నత హోదాల్లో పాలిటెక్నిక్ విద్యార్థులుచిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ నేడు సాంకేతిక విద్యలో విశిష్ట గుర్తింపు పొందింది. వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచింది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రముఖ సంస్థల్లో ఉన్నత స్థానాలను అధిరోహించారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులుగా ఎదిగి కళాశాలకు కీర్తి తెచ్చారు.బీహెచ్ఈఎల్, ఎచ్ఏఎల్, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్, ఎచ్సీఎల్, డీఆర్‌డీవో, ఇస్రో, ఐడీపీఎల్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.చరిత్ర- అభివృద్ధి పథం ఈ కళాశాల ప్రారంభదశలో అజంజాహి మిల్లు ప్రాంగణంలోని ఒక షెడ్డులో 120 మంది విద్యార్థులతో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులతో ప్రారంభమైంది. 1955 జూలై 10న 16 ఎకరాల విస్తీర్ణంలో నూతన క్యాంపస్‌కు శంకుస్థాపన జరిగింది.ప్రస్తుతం కళాశాలలో 1620 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 150 మంది అధ్యాపకులు, సిబ్బంది సేవలందిస్తున్నారు. 1995-96లో ఈసీఈ, కంప్యూటర్ కోర్సులు ప్రారంభమై, తరువాత సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు కూడా ప్రవేశపెట్టబడ్డాయి.జ్ఞాపకాల సందడి20 నుంచి 80 సంవత్సరాల వయస్సు గల పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి అల్లర్లు, గురువులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఎన్నేళ్ల తర్వాత స్నేహితులను కలవడం మరపురాని అనుభూతిగా భావించి ఆనందం వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో మళ్లీ కూర్చొని ఉత్సాహంగా గడిపారు. తమ కాలేజ్‌ను అమ్మ గా భావిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు.కార్యక్రమం కన్నులపండువగా సాగింది. కార్యక్రమ విజయానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్, సంగీత కళాశాల బృందం, పూర్వ విద్యార్థులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## అక్బర్‌పేట్‌లో కూరగాయల మార్కెట్‌కు బహిరంగ వేలం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి29:అక్బర్‌పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో 20262027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వారంతపు కూరగాయల మార్కెట్ (ప్రతి బుధవారం) నిర్వహణ హక్కుల కోసం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.జూతీశీ.చీశీ 12/2026/ూ1-ూ ప్రకారం మార్కెట్ నిర్వహణకు నిర్ణయించిన ధర రూ.1,47,000గా పేర్కొన్నారు. ఈ వేలం పాట కార్యక్రమం ఏప్రిల్ 1, 2026 (బుధవారం) ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం, అక్బర్‌పేట్‌లో నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమం మండల పంచాయతీ అధికారి, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో జరుగనుంది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వ్యాపారులు ఈ బహిరంగ వేలంలో పాల్గొని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

## సామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్

కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి29(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని జమాతే ఇస్లామీ హింద్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ రాయపురాలోని బ్రైనీ స్టార్స్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఇశ్రత్ బాను, జిల్లా అధ్యక్షుడు సయ్యదా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, రంజాన్ నెల ఆత్మశుద్ధి, నియమ నిష్టలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈద్ పండుగ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచే పవిత్ర సందర్భంగా నిలుస్తుందని తెలిపారు. ఈద్ మిలాప్ వంటి కార్యక్రమాలు సమాజంలో సౌహార్ద వాతావరణాన్ని పెంపొందిస్తూ, భిన్న మతాల మధ్య ఐక్యతను బలపరుస్తాయని పేర్కొన్నారు.మన సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలంటే పరస్పర గౌరవం, సహనం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ సమాజ ఐక్యతకు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ మహత్తర సంప్రదాయం అని, ఇలాంటి కార్యక్రమాలు ఆ విలువలను మరింత బలపరుస్తాయని అన్నారు.పండుగలు మనుషుల మధ్య దూరాలను తొలగించి హృదయాలను దగ్గర చేసే శక్తి కలిగివున్నాయని, ఈద్ మిలాప్ ఆ భావనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో శాంతి, ఐక్యత కోసం అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\